SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

జ్ఞానసరామకవి.

అనుపానరత్నాకరము అను వైద్యశాస్త్రము

Madras, 1896.

Record no. 10

Jñānasarāmakavi.

Anupānaratnākaramu anu vaidyaśāstramu

Madras, 1896.

Record no. 10

Bibliographic Record Target

జ్ఞానసరామకవి.

అనుపానరత్నాకరము అను వైద్యశాస్త్రము / జ్ఞానసరామకవివర్యునిచే సుశ్రుతాది వివిధాయుర్వేద గ్రంధప్రమాణోక్తముగ రచియింపఁబడి, పిడుగు రామసుబ్బయ్యగారిచే నూతనముగ వ్రాయబడిన తెనుగు తాత్పర్యసహితముగ ; సింగరాజు కామాశాస్త్రులవారిచే లేఖక ప్రమాదాదిదోషరహితంబుగ పరిష్కరించబడి. - Madras : పిడుగు రామసుబ్బయ్య అండ్ సన్, 1896.

5, (1), 122 p. ; 21 cm.

Record no. 10

Jñānasarāmakavi.

Anupānaratnākaramu anu vaidyaśāstramu / Jñānasarāmakavivaryunicē Suśrutādi vividhāyurvēda grandhapramāṇōktamuga raciyimpam̐baḍi, Piḍugu Rāmasubbayyagāricē nūtanamuga vrāyabaḍina Tenugu tātparyasahitamuga ; Siṅgarāju Kāmāśāstrulavāricē lēkhaka pramādādidōṣarahitambuga pariṣkariñcabaḍi. - Madras : Pidugu Rāmasubbayya aṃḍ san, 1896.

5, (1), 122 p. ; 21 cm.

Record no. 10

శ్రీరస్తు.

శ్రీ మద్ధన్వంతరయే నమః.

శ్రీమద్దాధీచవంశభూషణుండును శ్రీబలదేవసూనుండును
సకలాయుర్వేదసంప్రదాయసార్వభౌముండునునగు
జ్ఞారసరామకవివర్యునిచే సుశ్రుతాది వివిధాయుర్వేద
గ్రంథప్రమాణోక్తముగ రచియింపఁబడిన

అనుపానరత్నాకరము.

అను

(వైద్యశాస్త్రము)

ఇది

పిడుగు - సుబ్బరామయ్యగారిచే
నూతనముగ వ్రాయబడిన తెనుగుతాత్పర్యసహితముగ
వైయాకరణపండితశిరోమణియగు
సింగరాజు - కామాశాస్త్రులవారిచే
లేఖకప్రమాదాదిదోషరహితంబుగ పరిష్కరింపఁబడి

పిడుగు * సుబ్బరామయ్య అండ్ సన్

గార్లచే స్వకీయ

హిందూరత్నాకరముద్రాక్షర

శాలయందు

మొదటితూరి ముద్రింపించి ప్రచురింపఁబడియె.

MADRAS.

1896



ధన్వంతరి.

శ్రీరస్తు.

అనుపానరత్నాకరము.

విషయసూచిక.

విషయసూచిక ముగిసెను.

శ్రీ ర స్తు.

—*—

ప్రకృతము విక్రయమునకు దొరికెడు ఆంధ్రతాత్పర్యసహిత

గ్రంథముల జాబితా.

అనుపానరత్నాకరము (నూతనగ్రంథము.) వైద్యము ...	౦	౧౨	౦
గుణపాఠము (ద్రవ్యగుణములదెలుపునది) వైద్యము...	౨	౮	౦
చికిత్సారత్నము (స్త్రీరోగబాలరోగములుగలది.) వైద్యము	౧	౦	౦
చింతామణి ఆంధ్రతాత్పర్యసహితము వైద్యము ...	౮	౦	౦
ధన్వంతరినిఘంటువు (వైద్యము)	౨	౮	౦
నాడీనక్షత్రమాల (వైద్యము)	౦	౪	౦
కాలజ్ఞానము (వైద్యము)	౦	౪	౦
వైద్యనైఘంటిక పదపారిజాతము	౪	౮	౦
వైద్యామృతము (వైద్యము)	౧	౦	౦
కామినీసుగుణమంజరి (స్త్రీనీతిశాస్త్రము)	౦	౨	౦
జాతకాలంకారము (జ్యోతిషము)	౦	౬	౦
బల్లిపతనము - బల్లిపలుకు (డిటో) నూతనగ్రంథము ...	౦	౧	౦
ఆంధ్రపదపారిజాతము - శుద్ధాంధ్రనిఘంటువు ...	౨	౮	౦
కృష్ణజన్మఖండము (పురాణము) ౧౦ ఫారములుగలసంచిక			
ఒకే ౧ - ౮ - ౦ చొప్పున సంచికలు ౩కి ...	౧	౮	౦

ఇందుదహరింపబడియుండు పుస్తకములను కోరువారు యీ క్రిందకనుపరచి యున్న అడ్రస్సు ప్రకారము నాపేర వ్రాసి తెప్పించుకొనవలయును.

ఇట్లు

☞ పిడుగు - వేంకటరావు.

హిందూరత్నాకరముద్రాక్షరశాల

మద్రాసు.

శ్రీ ర స్తు.

శ్రీమద్ధన్వంతరయేనమః

ఆంధ్ర తాత్పర్య సహిత

అనుపానరత్నాకరము.

ప్రథమస్తరంగము

శ్లో॥ ప్రణమ్యశ్రీగణేశ్వరంహరంవిష్ణుందివాకరం
శివాంరత్నాకరంకుర్వేఽనుపానస్యయథామతి॥

తా॥ విఘ్నేశ్వరుడు - శివుడు - విష్ణువు - సూర్యుడు - పార్వతీదేవి - వీరలను నమస్కరించి నాబుద్ధికి గోచరమైనంతవరకు "అనుపానరత్నాకరము" అను గ్రంథమును రచించుచున్నాడను.

అనుపానపరిభాష.

శ్లో॥ ఆమ్లేనకేచిద్విహితామనుష్యామాధుర్యయోగేప్రణయోభవంతి।
తథామ్లయోగేమధురేణతృప్తాస్తేషాంయథేష్టంప్రవదంతిపథ్యం॥

తా॥ కొందరుపులుసుయందు ప్రీతిగలవారును కొందరుతీపుయందు ప్రీతిగల వారుగను మఱికొందరు తీపుగను పుల్లగనునుండు వాటియందు ఆసక్తిగలవారుగను నుందురు. అట్టివారికి హితముగనుండుపథ్యములను వైద్యవేత్తలు చెప్పుచున్నారు. అవి యెట్లనిన.

శ్లో॥ శీతోష్ణతోయాసవమద్యయూషఫలామ్లధాన్యామ్లపయోరసానాం। యస్యానుపానంతుహితంభవేద్యత్తస్మైప్రదేయంత్విహ మాత్రయాతత్॥ ౨॥

తా॥ శీతోదకము ఉష్ణోదకము చెరుకుకల్లు కల్లు కట్టు అనగా (పెసలు మొదలగువానిని ఉడకపెట్టిననీరు) పండ్లపులుసు ధాన్యములతొక్కపులుసు పాలు ఫలరసము

రసములు వీటియందు ఏవరెవరికి ఏయేఅనుపానము హితముగనుండునో అట్టివారికి ఆయా అనుపానమును ఆయాప్రమాణప్రకారముగ ఔషధ సహితముగ ఇయ్యవలయును.

శ్లో॥ వ్యాధించకాలంచవిభావ్యధీరైర్ద్రవ్యాణియోజ్యానిచతానితాని।
సర్వానుపానేషువరంవదంతిమేధ్యంయదంభశ్శుచిభాజనస్థం॥

తా॥ విద్వాంసులగువారు వైద్యశ్రేష్ఠులు వ్యాధినిన్నీ కాలమునున్ను అనుసరించి ఆయా అనుపానములను చేర్చవలయును. మఱియు శుద్ధపాత్రలయందుం(మట్టిపాత్ర)చబడిన శుద్ధోదకము సమస్త అనుపానములయందును శ్రేష్ఠమైనదిగనుండును.

శ్లో॥ లోకస్యజన్మప్రభృతిప్రశస్తాస్తోయాత్మకాస్సర్వరసాశ్చదృష్టాః।సంక్షేపఏషోఽభిహితోఽనుపానేష్వతఃపరంవిస్తరతోఽభిధాస్యే॥ ౪॥

తా॥ సమస్తరసములునువుదకాంతర్భూతముగనుండుటవలన జనులకుజన్మప్రభృతి మరణపర్యంతము వుదకము ప్రశస్తమైన అనుపానమని యెఱుంగవలయు. ఇట్టివుదకము సమస్త అనుపానములయందు సంక్షేపముగ జెప్పబడినది. ఇకను విశేషముగ అనుపానములను జెప్పబోవుచున్నాను.

శ్లో॥ ఉష్ణోదకానుపానంతుస్నేహానామథశస్యతే। ఋతేభల్లాతకస్నేహాత్స్నేహాత్తౌవరకాత్తథా॥ ౫॥

తా॥ జీడిగింజలు వగరుపదార్థములు వీటియొక్క తైలములకుతప్ప యితరములయిన తైలములకు ఉష్ణోదకము అనుపానమగుచున్నది.

శ్లో॥ అనుపానంవదంత్యేకేతైలేయూషామ్లకాంజికే। శీతోదకంమాక్షికస్యపిష్టాన్నస్యచసర్వశః॥ ౬॥

తా॥ కొందఱు తైలమునకు పులికట్టు పులికడుగు ఇవి అనుపానములని చెప్పుచున్నారు. మఱియు తేనె పేలపిండి మొదలయిన పిండిపదార్థములు వీటికి సర్వసమ్మతముగ శీతోదకము అనుపానమగుచున్నది.

శ్లో॥ దధిపయసిమద్యార్తేవిషజుష్టేతథైవచ। కేచిత్పిష్టమయస్యాహురనుపానంసుఖోదకం॥ ౭॥

తా॥ మద్యము విషము వీటివలనగలిగిన వికారమునకు పెరుగు పాలు యివి అనుపానములగుచున్నవి పైజెప్పబడిన పేలపిండి మొదలయినవాటివలన గలిగిన వికారములకు సుఖోష్ణోదకము అనుపానమని కొందరువచించెదరు.

శ్లో॥ పయోమాంసరసోవాపిశాలిముద్గాదిభోజినాం। యుద్ధాధ్వాతపసంతాపవిషమద్యరుజాసుచ॥ ౮॥

తా॥ సంబాబియ్యము పులగము వీటిని భుజించుట యుద్ధముచేయుట దారినడుచుట ఎండవేడిమిచేకొట్టబడుట నిప్పుసెగచే గాసినొందుట విషపానము మద్యపానము వీటివలన గలిగినరోగములకు పాలుగాని మాంసరసముగాని అనుపానమగుచున్నది.

శ్లో॥ మాషాదేరనుపానంతుధాన్యామ్లందధిమస్తువా। మద్యంమద్యోచితానాంతుసర్వమాంసేషుపూజితం॥ ౯॥

తా॥ మినుములుమొదలయినవాటికి ధాన్యపులుసుగాని పెరుగుగాని పెరుగుమీదితేటగాని అనుపానమగుచున్నది. మఱియు మద్యపానాభ్యాసముగలవారికి సర్వమాంసములయందును మద్యానుపానమే శ్రేష్ఠమగుచున్నది.

శ్లో॥ అమద్యపానాముదకంఫలామ్లంవాప్రశస్యతే। క్షీరంఘర్మాధ్వభాష్యస్త్రీక్లాంతానామమృతోపమం॥ ౧౦॥

తా॥ మద్యపానాభ్యాసములేనివారికి (సర్వమాంసములయందును) ఉదకముగాని పులుసుగల పండ్లరసముగాని ప్రశస్తమైన అనుపానముగనుండును. ఎండమొదలగునవానివలన గలిగినతాపము మిగులమాట్లాడుట స్త్రీసంభోగమువలన గలిగిన శ్రమ వీటికి క్షీరము అమృతతుల్యానుపానముగనుండు.

శ్లో॥ సురాకృశానాంస్థూలానామనుపానంమధూదకం। నిరామయానాంచిత్రంతుభుక్తమధ్యేప్రకీర్తితం॥ ౧౧॥

తా॥ చిక్కినవారికి మద్యము అనుపానము. బలిసినవారికి ఉదకసహితమగు తేనె అనుపానము రోగరహితులకు భోజనమధ్యమునందు నానావిధపదార్థములు అనుపానములని చెప్పబడుచున్నవి.

శ్లో॥ స్నిగ్ధోష్ణంమారుతేపథ్యంకఫేరూక్షోష్ణమిష్యతే। అనుపానంహితంచాపిపిత్తేమధురశీతలం॥ ౧౨॥

తా॥ వాతరోగమునకు కొంచము ఉష్ణముగనుండు పదార్థమున్ను కఫరోగమునకు మిక్కిలి ఉష్ణపదార్థమున్ను పిత్తరోగమునకు తీపుగను చల్లగనుండుపదార్థమున్ను హితమైన అనుపానముగనుండు.

శ్లో॥ హితంశోణితపిత్తిభ్యఃక్షీరమిక్షురసస్తథా । అర్కాశేలుశిరీ
షాణామాసవాస్తువిషార్తిషు॥ ౧౩॥

తా॥ రక్తపిత్తరోగముగల వారలకు పాలుగాని చెరుకురసముగాని అనుపానముగనుండు. విషజనితరోగముగలవారలకు జిల్లేడు విరిగి దిరిశన వీటియొక్క మద్యములు అనుపానములుగనుండు.

శ్లో॥ అతఃపరంతువర్గాణామనుపానంపృథక్పృథక్ । ప్రవక్ష్యామాను
పూర్వేణసర్వేషామేవమేక్రమణు॥ ౧౪॥

తా॥ ఇకమీదట వర్గములనన్నిటికి అనుపానములను వేర్వేరుగచెప్పబోవుచున్నాను.

శ్లో॥ భవంతిచాత్రసర్వేషాంమాహేంద్రంతోయముత్తమం । సా
త్మ్యంయస్యతుయత్తోయంతత్తస్మైహితముచ్యతే॥ ౧౫॥

తా॥ మాహేంద్రోదకముసమస్త అనుపానములయందును ఉత్తమమైనది. ఎవనికి ఏయుదకము వికారమును కలుగజేయకుండునో ఆయుదకము వానికిహితముగనుండునని జెప్పబడును.

శ్లో॥ ఉష్ణంవాతేకఫేతోయంపిత్తేరక్తేచశీతలం । దోషవద్గురువా
భుక్తమతిమాత్రమతాపివా । యథోక్తేనానుపానేనసుఖమ
న్నంప్రజీర్యతే॥ ౧౬॥

తా॥ వాతరోగము కఫరోగము వీటియందు ఉష్ణోదకమును. పిత్తరోగము రక్తజనితరోగము వీటియందు శీతోదకమును అనుపానములుగనుండు. భుజింపబడిన పదార్థము వాతపిత్తశ్లేష్మములలో నేదియైన కలుగజేయునదిగనుండినను గురుత్వమును గలుగజేయునదిగనుండినను అధికమైనను పైజెప్పబడిన ఉచితానుపానములచేత జీర్ణింపబడును.

శ్లో॥ రోచనంబృంహణంవృష్యందోషసంఘాతభేదనం। తర్పణంమా
ర్దవకరంశ్రమక్లమహరంసుఖం ॥ దీపనందోషశమనంపిపాసా
చ్ఛేదనంపరం। బల్యంవర్ణకరంసమ్యగనుపానంసదోచ్యతే॥ ౧౭॥

తా॥ ఏయేపదార్థమునకు ఏయేఅనుపానము ఉచితముగజెప్పబడియున్నదో ఆయాఅనుపానము రుచికరముగను వృద్ధికరముగను వీర్యవృద్ధికరముగను సమస్తదోషములను పోగొట్టునదిగను తృప్తికరముగను మృదుత్వమును కలుగజేయునదిగను శ్రమము గ్లాని వీటినిపోగొట్టునదిగను బలకరముగను కాంతినికలుగజేయునదిగనునుండు.

శ్లో॥ తదాదౌకర్శయేత్పీతంస్థాపయేన్మధ్యసేవితం । పశ్చాత్పీతం
బృంహయతితస్మాద్వీక్ష్యప్రయోజయేత్ ॥ స్థిరతాంగతమక్లి
న్నమన్నమద్రవపాయినాం । భవత్యాబాధజననమనుపాన
మతఃపిబేత్॥ ౧౮॥

తా॥ అట్టి అనుపానము భోజనాదియందు సేవింపబడెనేని శరీరమునకు దౌర్బల్యము మధ్యమునందు సేవింపబడెనేని భుజింపబడిన పదార్థమును శరీరమునందు నిలిపికయు భుజింపబడినపిదప సేవింపబడెనేని శరీరపుష్టి వీటినిగలుగంజేయుగాన చక్కగ ఆలోచించి అనుపానములను పైజెప్పబడిన ప్రకారముగసేవింపవలయు ద్రవపదార్థమును సేవించనివారికి భుజింపబడిన అన్నము మృదుత్వమును జెందక స్థిరత్వమును పొందినదై శరీరమునకు బాధనుగలుగజేయుగాన అనుపానమును తప్పకసేవింపవలయు.

శ్లో॥ నపిబేచ్ఛ్వాసకాసార్తోరోగేచాప్యూర్ధ్వజత్రుగే। క్షతోరస్కః
ప్రసేకీచయస్యచోపహతస్స్వరః॥ ౧౯॥

తా॥ శ్వాస కాసరోగములుగలవాడును ఊర్ధ్వజత్రురోగముగలవాడును రొమ్మునొప్పిగలవాడును ప్రసేకరోగముగలవాడును హీనస్వరముగలవాడును ఇట్టి రోగములు ప్రకోపించియున్నపుడు ఉదకమును పానముజేయకూడదు.

శ్లో॥ పీత్వాఽధ్వభాష్యాధ్యయనగేయస్వప్నాన్నశీలయేత్ । ప్రదూ
ష్యామాశయంతద్ధితస్యకంఠోరసిస్థితం ॥ స్యందాగ్నిసాదచ్ఛ
ర్ద్యాదీనామయాన్జనయేద్బహూన్॥ ౨౦॥

తా॥ అనుపానమును సేవించినతోడనే దారినడచుట మిగుల సంభాషించుట అధ్యయనముచేయుట గానముచేయుట నిద్రించుట వీటిని వర్జింపవలయు. అటుల వర్జింపనియెడల పానముజేయఁబడిన అనుపానము ఆమాశయమును చేరిచి కంఠము రొమ్ము వీటియందునిలచి ఓకరించి కఫముపడుట అగ్నిమాంద్యము వమనము ఇవి మొదలైన అనేకరోగములను గలుగఁజేయు.

శ్లో॥ గురులాఘవచింతేయంస్వభావంనాతివర్తతే। తథాసంస్కార
మాత్రాంతకాలాంశ్చాప్యుత్తరోత్తరం॥ ౧౧॥

తా॥ మనుష్యునియొక్క స్వభావము సంస్కారము ప్రమాణము రోగాంతకాలము వీట్లయొక్క న్యూనాధికభావముల ననుసరించి అధికముగగాని లఘువుగగాని అనుపానమును సేవించవలయు.

శ్లో॥ మందకర్మానలారోగ్యాఃసుకుమారాస్సుఖోచితాః । జన్తవో
యేతుతేషాంహిచింతేయంపరికీర్తితా॥ ౧౨॥

తా॥ మందముగ పనిజేయువారు మందాగ్నిగలవారు మిగుల ఆరోగ్యము నపేక్షించువారు సుకుమారులుగనుండు వారెవరో అట్టివారికి పైచెప్పబడిన అనుపానములు విధింపబడియున్నవి.

శ్లో॥ బలినఃకరభక్షాశ్చయేచదీప్తాగ్నయోనరాః । కర్మనిత్యాశ్చ
యేతేషాంనావస్యంపరికీర్తయేత్॥ ౧౩॥

తా॥ యెట్టివారు బలవంతులుగను కఠినభక్షణముచేయువారుగను అగ్నిదీపముగలవారుగను యెల్లప్పుడు పనిచేయువారుగను నుందురో అట్టివారికి పైజెప్పబడిన అనుపానములు అవస్యకముగావు.

❋ కొన్నిరోగములకు – క్షీరానుపానము. ❋

శ్లో॥ క్షీరోచితస్యప్రక్షీణశ్లేష్మణోదాహతృడ్వతః । క్షీరంపిత్తానిలా
ర్తస్యపథ్యమప్యతిసారిణః॥ ౧౪॥

తా॥ క్షీణశ్లేష్మము తాపము దప్పి పిత్తము వాతము వీటిచేపీడ అతిసారము ఇవిగలవానికి పాలు అనుపానముగనుండు.

శ్లో॥ తద్వపుర్లంఘనోత్తప్తంప్లుష్టంవనమివాగ్నినా । దివ్యాంబుజీవ
యేత్తస్యజ్వరంచాశునియచ్ఛతి॥ ౧౫॥

తా॥ కార్చిచ్చుచేదహింపబడిన వనము వర్షోదకముచే మరలచిగిరించుచందంబున లంఘనముచేత గాశిజెందినవాడు యెండచేత తపింపబడినవాడు క్షీరానుపానముచే జీవించు అట్టివానికి జ్వరము శీఘ్రముగనశించు.

శ్లో॥ సంస్కృతంశీతముష్ణంవాతస్మాద్ధారోష్ణమేవవా । విభజ్యకాలే
యుంజీతజ్వరిణంహన్త్యతోన్యథా॥ ౧౬॥

తా॥ కాఁగిచల్లారియు లేక కొంచము ఉష్ణముగను లేక ధారోష్ణముగనుండు పాలును కాలమును నెఱిగి జ్వరపీడితుడు సేవింపవలయు కాచబడనదియును ధారోష్ణముగనుండనిదియును నైన పాలనుజ్వరపీడితుడు సేవించెనేని మృత్యువశుడగును.

శ్లో॥ పయస్సశుంఠీఖర్జూరమృద్వీకాశర్కరాఘృతం। శృతశీతంమధు
యుతంతృద్దాహజ్వరనాశనం ॥ తద్వద్ద్రాక్షాబలాయష్టీసారి
వాకణచందనైః । చతుర్గుణేనాంభసావాపిప్పల్యావాశ్రితం
పిబేత్॥ ౧౭॥

తా॥ పాలయందు శొంఠి ఖర్జూరపుకాయ ద్రాక్ష వీటిలో నేదియైననువైచి కాచి అందుశర్కరగాని నెయ్యిగాని తేనెగానివైచి చల్లార్చి అనుపానముగసేవించిన యెడల దప్పి తాపము వీటిని నివర్తింపజేయు. మఱియు ద్రాక్ష చిట్టాముదపువేరు యష్టిమధుకము సుగంధపాలవేళ్లు పిప్పలి చందనము వీటినివైచి కాచబడిన పాలుసేవింపబడినను లేక పాలకు నాలుగింతలు వుదకముపోసి పిప్పలివైచి నీరంతయు యిగురునటులకాచి సుఖోష్ణముగ పానముచేసినను జ్వరమునునశింపజేయు.

శ్లో॥ కాసాచ్ఛ్వాసాచ్ఛిరశ్శూలాత్పార్శ్వశూలాచ్చిరజ్వరాత్। ము
చ్యతేజ్వరితఃపీత్వాపఞ్చమూలీశ్రితంపయః॥ ౧౮॥

తా॥ జ్వరముగలవాడు పంచమూలములను పాలలోవైచి కాచి అనుపానముగసేవించినయెడల చిరకాలజ్వరము నశించుటయేగాక కాస శ్వాస తలనొప్పి పార్శ్వశూల యివిగూడనశించు.

శ్లో॥ శ్రితమేరండమూలేనబాలబిల్వేనవాజ్వరాత్ । ధారోష్ణంవా
పయఃపీత్వావిబద్ధానిలవర్చసః॥ ౧౯॥

తా॥ పాలయందు ఆముదపువేరునుగాని లేక బిల్వపత్రములనుగాని వైచి కాచి అనుపానముగ సేవించినను లేక పాలను ధారోష్ణముగ సేవించినను జ్వరము మలబద్ధము యివినశించు.

శ్లో॥ సరక్తపిత్తాతిసృతేస్సతృట్శూలప్రవాహికాత్ । సిద్ధంశుంఠీ
బలావ్యాఘ్రీగోకణ్టకగుడైఃపయః॥ ౩౦॥

తా॥ పాలయందు శొంఠి చిట్టాముదపువేళు వాకుడు పల్లేరు బెల్లము వీటిని వైచికాచి అనుపానముగ సేవించిన రక్తపిత్తము అతిసారము దప్పితోకూడిన శూల భేదులు యివినివర్తించు.

శ్లో॥ శోఫమూత్రశకృద్వాతవిబంధజ్వరకాసజిత్। వృశ్చీకబిల్వవర్షా
భూసాధితంజ్వరశోఫనుత్ ॥ శింశుపాసారసిద్ధంవాక్షీరమా
శుజ్వరాపహం॥ ౩౧॥

తా॥ తెల్లగలిజేరు బిల్వము గలిజేరు వీట్లను పాలయందువైచి కాచి అనుపానముగ సేవించినను లేక ఇరుగుడురసమునువైచి కాచి తాగినను శోఫ మూత్రరోగము భేదులు వాతము మలమూత్రములనుబంధించు రోగము జ్వరకాస జ్వర శోఫ కేవలజ్వరము యివినివర్తించు.

శ్లో॥ సౌభాగ్యపుష్టిబలశుక్రవివర్ధనానికింసన్తినోభువిబహూనిరసా
యనాని । కందర్పవర్ధినీపరంతుసితాజ్యయుక్తాదుగ్ధాదృతేన
మమకోపిమతఃప్రయోగః॥ ౩౨॥

తా॥ శరీరకాంతి శరీరపుష్టి బలము వీర్యవృద్ధి కామవృద్ధి వీటినిగలుగఁ జేయుటకు అనేకరసాయనములుండినప్పటికిన్ని పాలనుకాచి అందుతెల్లశర్కర నెయ్యి వీటినివైచి సేవించిన పైజెప్పబడిన గుణములను గలుగజేయుటకు యితర రసాయనములు యీప్రయోగముతో సమానములుగావు.

యోగరాజగుగ్గుల్వనుపానములు.

శ్లో॥ రాస్నాదిక్వాథసంయుక్తోవివిధంహంతిమారుతం । కాంకో
ల్యాదిశ్రితాత్పిత్తంకఫమారగ్వధాదినా॥ దార్వీశ్రితేనమేహాం
శ్చగోమూత్రేణైవపాండుతాం । మేదోవృద్ధించమధునా
కుష్ఠంనింబశ్రితేనవా। ఛిన్నాక్వాథేనవాతాస్రంశోథంశూలం
కణాశ్రితా॥ పాటలాక్వాథసహితోవిషమూషకజంజయేత్।
త్రిఫలాక్వాథసహితోనేత్రార్తింహంతిదారుణాం ॥ పునర్న
వాదేఃక్వాథేనహన్యాత్సర్వోదరాణ్యపి॥ ౩౩॥

తా॥ యోగరాజగుగ్గులు అనేఔషధమును రాస్నాదికషాయముతో సేవించిన నానావిధములయిన వాతములునశించు. కాకోల్యాదికషాయముతో సేవించిన పిత్తరోగమునశించు. ఆరగ్వధాది (రేల) కషాయముతో సేవించిన కఫరోగమునివర్తించు. ఝానిపసపు కషాయముతో సేవించిన మేహరోగములునివర్తించు. గోమూత్రముతో సేవించిన పాండురోగమునశించు. తేనెతో సేవించిన మేదోవృద్ధి(అధికబలుపు) నశించు. వేపకషాయముతో సేవించిన కుష్ఠురోగముతొలుగు. తిప్పతీగ కషాయముతో సేవించిన వాతరక్తరోగమునివర్తించు. పిప్పలికషాయముతో సేవించిన శోఫ శూల యివినివర్తించు. నక్కపుచెట్టువేరు కషాయముతో సేవించిన యెలుక విషమునశించు. త్రిఫలకషాయముతో సేవించిన దారుణమైన నేత్రరోగమునివర్తించు. పునర్నవాది (గలిజేరు) కషాయముతో సేవించిన సమస్త వుదరరోగములునశించు.

❋ నారాయణచూర్ణానుపానములు. ❋

శ్లో॥ దద్యాద్యుక్తానుపానేనతథాధ్మానేసురాదిభిః । గుల్మేబదర
నీరేణవిట్సంగేదధిమస్తునా ॥ ఉష్ణాంబుభిశ్చాజీర్ణేచవృక్షామ్లైః
పరికర్తృషు । ఉష్ట్రీదుగ్ధేనోదరేషుతథాతక్రేణవాగవాం ।
ప్రసన్నయావాతరోగే దాడిమాంభోభిరర్శసి। ద్వివిధేచవిషే
దద్యాత్ఘృతేనవిషనాశనం॥ చూర్ణంనారాయణంనామసర్వ
రోగగణాపహం॥ ౩౪॥

తా॥ నారాయణచూర్ణమును ఆయారోగములకు తగిన అనుపానములతో నివ్వవలయు. ఎట్లన్నను. మద్యము మొదలయినవాటితో నారాయణచూర్ణమును సేవించిన కడుపుబ్బరమునివర్తించు. రేగుకషాయముతో సేవించిన గుల్మరోగము తొలగు. పెరుగుతేటతో సేవించిన మలబద్ధమునశించు. ఉష్ణోదకముతో సేవించిన అజీర్ణరోగమునివర్తించు. వృక్షామ్లములతో సేవించిన గుదరోగమునశించు. ఒంటె పాలతో సేవించిన ఉదరరోగములునివర్తించు. కల్లుతో సేవించిన వాతరోగము

నశించు. దాడిమరసముతో సేవించిన అర్శోరోగము(మూలవ్యాధి)నశించు. తేనెతో సేవించిన ద్వివిధవిషములునశించు. ఇట్టిగుణములుగల నారాయణచూర్ణమును సేవించిన అనేకరోగములను పోగొట్టునని తాత్పర్యము.

✻నిర్గుండ్యానుపానములు.✻

శ్లో॥ ప్రస్థనిర్గుండిచూర్ణస్యగోమూత్రేణసమంపిబేత్ । దశరాత్ర
ప్రయోగేనకుష్ఠనాశోద్భవేద్ధ్రువం॥ ౩౫॥

తా॥ పదహారుపలముల వావిలిచూర్ణమును గోమూత్రములో వైచి దానిని -౧౦- భాగములుచేసి -౧౦- దినములుసేవించిన కుష్ఠరోగము నివర్తించు.

శ్లో॥ నిర్గుండీచూర్ణమాదాయఘృతేనసహభక్షయేత్। కృశస్తుదుర్బ
లోవాపిబలవీర్యయుతోభవేత్॥ ౩౬॥

తా॥ చిక్కిపోయినవాడుగాని దుర్బలుడుగాని నిర్గుండీచూర్ణమును నేతితో సేవించిన బలము వీర్యవృద్ధి వీట్లతో కూడుకొన్నవాడగును.

శ్లో॥ నిర్గుండీచూర్ణమాదాయపిబేదుష్ణేనవారిణా । సప్తరాత్రప్ర
యోగేనరోగముక్తోభవేన్నరః॥ ౩౭॥

తా॥ ఉష్ణోదకముతో ౭ దినములు నిర్గుండీచూర్ణమును సేవించిన సర్వరోగములునివర్తించు.

శ్లో॥ నిర్గుండీమూలముద్ధృత్యగృహేచధారయేద్బుధః । నశ్యంతి
సర్వవిఘ్నానిగృహేనాగాశ్చసర్వశః॥ ౩౮॥

తా॥ ఎవనియింట్లో వావిలి వేరువుంచబడియున్నదో వానిగృహమునందు విఘ్నములు లేకుండుటయేగాక సర్పములు సగాతొలగిపోవును.

✻భృంగరాజానుపానములు.✻

శ్లో॥ భృంగరాజపత్రరసంకృష్ణజీరసమంపిబేత్ । తైలేనసహసం
దద్యాద్వలీపలితవర్జితః॥ ౩౯॥

తా॥ గుంటగలగరాకురసమును నల్లజీలకర్రతోగాని లేక మంచినూనెతోగాని చేర్చి అనుపానముగ సేవించిన వార్ధకమువలనగలిగిన శరీరశైథిల్యము వెంట్రుకలు నరిసిపోవుట ఇవితొలగి యవ్వనమునుజెందు.

శ్లో॥ భృంగరాజరసంచైవగుడూచీరససంయుతం । మాసమాత్ర
ప్రయోగేనసర్వవ్యాధిర్వినశ్యతి॥ ౪౦॥

తా॥ గుంటగలగరాకురసమును తిప్పతీగెరసములో చేర్చి మాసమాత్రము సేవించిన సర్వరోగములు నివర్తించు.

✻సకలరోగములకుహరీతక్యాదిపానములు.✻

శ్లో॥ సితాయుక్తాచశరదీహేమంతేనాగరేణచ । శిశిరేపిప్పలీయు
క్తావసంతేమధునాసహ । గ్రీష్మేచగుడసంయుక్తావర్షాసుల
వణేనచ । అనేనైవవిధానేనభక్షయేద్యోహరీతకీం । తస్య
వృద్ధిర్బలంవీర్యంమారోగ్యంస్థిరయవ్వనం । అగ్నిర్దహతికా
ష్ఠానితనురోగాన్హరీతకీ । కదాచిత్కుప్యతేమాతానోద
రస్థాహరీతకీ । మాతేవసర్వదాజ్ఞేయాహితధాత్రీహరీతకీ॥

తా॥ కరకచూర్ణమును శరదృతువునందు తెల్లశక్కరతోను హేమంతఋతువునందు శొంఠిచూర్ణముతోను శిశిరఋతువునందు పిప్పలిచూర్ణముతోను వసంతఋతువునందు తేనెతోను గ్రీష్మఋతువునందు బెల్లముతోను వర్షఋతువునందు లవణముతోను ఈప్రకారముగ యెవడుసేవించుచున్నాడో అట్టిమనుజునికి వృద్ధి బలము వీర్యము పుష్టి ఆరోగ్యము స్థిరయావనము యివిగలుగుటయేగాక అగ్నికఱ్ఱెలనుదహింపజేయుచుండంబున సమస్తరోగములను సగానివర్తింపజేయు. తల్లి పుత్రుని కాపాడురీతి పూర్వోక్తప్రకారముగ సేవింపబడిన కరకచూర్ణము తన్ను సేవించినవానిని కాపాడును.

అన్యచ్చ.

శ్లో॥ గ్రీష్మేతుల్యగుడాంసుసైంధవయుతాం మేఘావనద్ధాంబరే।
తుల్యాంశర్కరయాశరద్యమలయాశుంఠ్యాతుషారాగమే ।
పిప్పల్యాశిశిరేవసంతసమయే క్షౌద్రేణసంయోజితాం। రాజన్
ప్రాప్యహరీతకీమివరుజోనశ్యంతి తేశత్రవః॥ ౪౧॥

తా॥ గ్రీష్మఋతువునందు కరకచూర్ణమును బెల్లముతో సమముగ చేర్చి సేవించినను వర్షఋతువునందు సైంధవలవణముతో సమముగ చేర్చి సేవించినను శరదృతువునందు శక్కరతో సమముగ చేర్చి సేవించినను హేమంతఋతువునందు శొంఠి

చూర్ణముతో సమముగాచేర్చి సేవించినను శిశిరఋతువునందు పిప్పలిచూర్ణముతో సమముగచేర్చి సేవించినను వసంతఋతువునందు తేనెతోచేర్చి సేవించినను జరత్వము పొందిన రాజెదట శత్రువులు నశించుచందంబున సమస్తరోగములునశించు.

గుడూచ్యానుపానములు.

శ్లో॥ ఘృతేనవాతంసగుడావిబంధంపిత్తంసితాభ్యామధునాకఫంచ। వాతాస్రముగ్రంరుబుతైలమిశ్రాశుంఠ్యామవాతంశమయేద్గుడూచీ॥ ౪౩॥

తా॥ తిప్పసత్తును నేతితోసేవించిన వాతరోగమునివర్తించు. బెల్లముతో సేవించిన మలమూత్ర కట్టురోగమునశించు. తెల్లచక్కెరతోసేవించిన పిత్తరోగము నివర్తించు. తేనెతోసేవించిన కఫరోగమునశించు. ఆముదముతోసేవించిన వాతరక్తరోగము నివర్తించు శొంఠిచూర్ణముతోసేవించిన ఆమవాతరోగమునశించు.

శ్లో॥ అమృతాస్వరసోహన్తిక్షౌద్రయుక్తోహికామలాం। శార్ఙ్గధరేణచోక్తత్వాచ్ఛ్లోకోయంరచితోమయా॥ సమధుచ్ఛిన్నాస్వరసోనానామేహనివారణం। వదంతిభిషజస్సర్వేశరదిందునిభాననే॥ ౪౪॥

తా॥ తిప్పతీగరసమును తేనెతోసేవించిన కామిలారోగము సమస్తప్రమేహరోగములు యివినివర్తించు.

శ్లో॥ జీర్ణజ్వరంకఫకృతంకణయాసమేతశ్ఛిన్నోద్భవోహ్యథకషాయకఏషహంతి॥ ౪౫॥

తా॥ తిప్పతీగకషాయమునందు పిప్పలిచూర్ణమునువైచి సేవించిన కఫజన్యజీర్ణజ్వరమునివర్తించు.

శ్లో॥ అమృతాక్వాథకల్కాభ్యాంసక్షీరంవిపచేద్ఘృతం। వాతరక్తంజయత్యాశుకుష్ఠంజయతిదుస్తరం॥ ౪౬॥

తా॥ తిప్పతీగకషాయము తిప్పతీగకల్కము పాలు వీట్లను నేతిలోవైచి పక్వముగవండి ఘృతముచే దానినిసేవించిన వాతరక్తము కుష్ఠము యివినివర్తించు.

శ్లో॥ గుడూచీస్వరసఃకర్షంక్షౌద్రంస్యాన్మాషకోన్మితం। సైంధవంక్షౌద్రతుల్యంస్యాత్సర్వమేకత్రమర్దయేత్॥ అంజయేన్నయనంతేనపిల్లార్మతిమిరంజయేత్। కాచకండూలింగనాశంశుక్లాకృష్ణాగతాన్గదాన్॥ ౪౭॥

తా॥ కర్షమాత్రము తిప్పతీగరసము మాషప్రమాణము తేనె మాషప్రమాణము సైంధవలవణము వీటినన్నిటిని నేకముగజేసి మర్దించి నేత్రమునకు అంజనము జేసికొనిన పిల్లార్మయనే నేత్రరోగము తిమిరరోగము కాచరోగము కండ్లయందు దురద లింగనాశనము (అనగా గురుతు తెలియకపోవుట) నల్లతెల్లగుడ్లయందలి రోగము వీటినినివర్తింపంజేయు.

❋నేత్రరోగమునకుపునర్నవానుపానము.❋

శ్లో॥ దుగ్ధేనకండూంక్షౌద్రేణనేత్రస్రావంచసర్పిషా। పుష్పంతైలేనతిమిరంకాంజికేననిశాంధతా॥ పునర్నవాజయత్యాశుభాస్కరస్తిమిరంయథా॥ ౪౮॥

తా॥ గలిజేరురసమును పాలతోరంగరించి నేత్రములకు అంజనమిడిన కండ్లదురద తేనెతోరంగరించి అంజనమిడిన నేత్రస్రావము నేతితోరంగరించి అంజనమిడిన కండ్లయందలి పూలు మంచినూనెతోరంగరించి అంజనమిడిన తిమిరరోగము కడుగు నీటితోరంగరించి అంజనమిడిన రేచీకటి వీటిని సూర్యుడు అంధకారమును తొలగించుచందంబున యీయంజనముతొలగించు.

❋త్రిఫలానుపానములు.❋

శ్లో॥ ఏకాహరీతకీయోజ్యాద్వౌచయోజ్యౌవిభీతకౌ। చత్వార్యామలకాన్యేవత్రిఫలైషాప్రకీర్తితా॥ త్రిఫలాశోథమేహఘ్నీనాశయేద్విషమజ్వరాన్। దీపనీశ్లేష్మపిత్తఘ్నీకుష్ఠహంత్రీరసాయనీ।సర్పిర్మధుభ్యాంసంయుక్తాసైవనేత్రామయాన్జయేత్॥

తా॥ కరక్కాయ ౧ భాగము తానికాయ ౨ భాగములు ఉశిరికవలుపు ౪ భాగములు వీటినన్నిటిని నేకముగజేర్చి చూర్ణముచేసినట్టి చూర్ణము త్రిఫలయనబడును. ఈత్రిఫలచూర్ణమునుసేవించిన శోఫ మేహము విషమజ్వరములు శ్లేష్మము పిత్తము కుష్ఠరోగము వీటినినివర్తింపంజేయుటయేగాక అగ్నిదీపనమును సగాగలు

గంజేయు. మఱియు యీచూర్ణమును నెయ్యి తేనె పీట్లతో రంగరించి నేత్రముల కంజనమిడిన నేత్రరోగములనన్నిటిని నివర్తింపజేయు.

శ్లో॥ ఫలత్రికోద్భవంక్వాథంగోమూత్రేణైవపాయయేత్ । వాత
శ్లేష్మకృతంహంతిశోథవృషణసంభవం॥ ౫౦॥

తా॥ త్రిఫలకషాయమును గోమూత్రములోవండి సేవించిన వాతశ్లేష్మజనిత రోగము బీజములవాచుట వీటిని నశింపజేయు.

శ్లో॥ క్షౌద్రేణత్రిఫలాక్వాథఃపీతోమేదహరస్స్మృతః । శీతీభూతం
తథోష్ణాంబుమేదోహృత్క్షౌద్రసంయుతః॥ ౫౧॥

తా॥ త్రిఫలకషాయమునందు తేనెవైచి చేర్చిగాని లేక చల్లారిన వేడినీళ్లు తేనె యీరెంటిని చేర్చిగాని పుచ్చుకొనిన మేదోరోగము నివర్తించు.

శ్లో॥ త్రిఫలారగ్వధక్వాథశ్శర్కరాక్షౌద్రసంయుతః । రక్తపిత్త
హరోదాహపిత్తశూలనివారణః॥ ౫౨॥

తా॥ త్రిఫలములు రేలవిత్తులు వీటినికషాయముకాచి అందుశర్కర తేనె వీటినివైచి సేవించిన రక్తపిత్తము తాపము పిత్తము శూల వీటిని నివర్తింపజేయు.

శ్లో॥ త్రిఫలాయారసక్షౌద్రయుక్తోజయతికామిలాం । శార్ఙ్గధరేణ
చోక్తత్వాచ్ఛ్లోకోయంరచితోమయా ॥ మృతాయస్త్రిఫలా
యష్టీచూర్ణంమధుఘృతాన్వితం । దినాంతేలేఢినిత్యంసరతౌ
చటకవద్భవేత్॥ ౫౩॥

తా॥ త్రిఫలకషాయమునందు తేనెవైచి పుచ్చుకొనిన కామిలారోగము నివర్తించును. మఱియు అయోభస్మము త్రిఫలచూర్ణము యష్టిమధుకచూర్ణము వీటిని నేకముగ జేర్చి అందునెయ్యిగాని తేనెగానివైచి రంగరించి ప్రతిదినము రాత్రులయందు సేవించిన మగపిచ్చుకవలె స్త్రీసంభోగమునందు పటుత్వముగలవాడగును.

గద్య॥ ఇతిశ్రీమదాంధ్రభాషానువాదభూషితే
అనుపానరత్నాకరే.
అన్నౌషధ్యనుపానవివేకకథనంనామ ప్రథమస్తరంగః.

శ్రీరస్తు.

శ్రీమద్ధన్వంతరయేనమః-

ఆంధ్రతాత్పర్యసహిత

అనుపానరత్నాకరము.

ద్వితీయస్తరంగము

మృత్యుంజయాదిరసములకు అనుపానములు.

శ్లో॥ మృత్యుర్విర్జితోయస్మాత్తేనమృత్యుంజయోరసః । మధునా
లేహనంప్రోక్తంసర్వజ్వరనివృత్తయే ॥ దధ్యోదకానుపానేన
వాతజ్వరనిబర్హణః । ఆర్ద్రకస్వరసైఃపానందారుణేసన్నిపా
తతే ॥ జమ్బీరద్రవయోగేనహ్యజీర్ణజ్వరనాశనః ॥ అజాజీ
గుడసంయుక్తోవిషమజ్వరనాశనః॥ ౫౪॥

తా॥ ఈరసము మృత్యువునుజయించునది కాబట్టిమృత్యుంజయరసమనంబడు దీనిని తేనెతో సేవించిన జ్వరము, పెరుగుమీదితేటతో సేవించిన వాతజ్వరము, అల్లపురసముతో సేవించిన దారుణమగు సన్నిపాతము, నిమ్మపండ్లరసముతో సేవించిన అజీర్ణజ్వరము, బెల్లముతో గూడిన జీలకర్రకషాయముతో సేవించిన విషజ్వరము వీటిని నివర్తింపంజేయు.

వసంతకుసుమాకరరసానుపానములు.

శ్లో॥ శిలాజితుమధూషణైః ప్రయోగదోషుసర్వేష్వపిప్రమేహారుజిరా
త్రిభిస్సమధుశర్కరాభిస్సహ । సితామలయుజద్రవైర్మహతి
రక్తపిత్తేథవాసితామధుసమన్వితైర్వృషభపల్లవానాంద్రవైః।
త్రిజాతగజచందనైరపిచతుష్టిపుష్టిప్రదోమనోభవకరఃపరోవ
మిషుశంఖపుష్పీరసైః । అభీరురసశర్కరామధుభిరమ్లపిత్తా
మయేపరేషుతుయథోచితననుగదేషుసంయోజయేత్॥ ౫౫॥

తా॥ వసంతకుసుమాకరరసమును, తేనెలోచాది అందు శిలాజతుభస్మము, త్ర్యూషణములు వీటినిచేర్చి సేవించిన సమస్తమగుహ్యములు, మానిపసపుచూర్ణము శర్కర, వీటిని తేనెలోవైచి యీఅనుపానముతో సేవించిన ప్రమేహములు, చందనకషాయములో తెల్లచక్కెరవైచి దానితోసేవించినను లేక వృషభకమనుచెట్టు చిగుళ్లరసమునందు తెల్లచక్కెర తేనెవైచి దానితోసేవించినను పిగుల ప్రకోపముగనుండు రక్తపిత్తము వీటిననివర్తింపంజేయు. త్రిజాతకము, గజపిప్పలి,చందనము వీటినిచేర్చి కషాయముకాచి దానితోసేవించిన సంతోషము శరీరపుష్టి, కామవృద్ధి, వీటినిగలుగంజేయు. శంఖపుష్పిరసముతోసేవించిన వమనము,పిల్లపీచరరసమునందు శర్కర తేనె వీటినిచేర్చి దానితోసేవించిన అమ్లపిత్తము యివినశించు మఱియు యితరరోగములయందు తగుమైన అనుపానములతోసేవించిన ఆయా రోగములు నివర్తించు.

❋లోకనాథరసానుపానములు.❋

శ్లో॥ అరుచౌనిస్తుషంధాన్యంఘృతభృష్టంసశర్కరం । దద్యాత్త
థాజ్వరేధాన్యంగుడూచీక్వాథమాహరేత్ ॥ ఉశీరవాసక
క్వాథందద్యాత్సమధుశర్కరం । రక్తపిత్తేకఫేశ్వాసేకాసే
చస్వరసంక్షయే ॥ అగ్నిభృష్టజయాచూర్ణంమధునానిశిదీయ
తే । నిద్రానాశేఽతిసారేచగ్రహణ్యాంమందపావకే ॥ సౌ
వర్చలాభయాకృష్ణాచూర్ణముష్ణజలైఃపిబేత్ । శూలేజీర్ణే
తథాకృష్ణామధుయుక్తాజ్వరేహితా । ప్లీహోదరేవాత
రక్తేచ్ఛర్ద్యాంచైవగుడాంకురే ॥ నాసికాదిషురక్తేషురసందా
డిమపుష్పజం । దూర్వాయాస్స్వరసంనస్యందద్యాచ్ఛర్కర
యాయుతం ॥ కోలమజ్జాకణాబర్హిపత్రభస్మసశర్కరం ॥
మధునాలేహయేచ్ఛర్దిహిక్కాకోపస్యశాంతయే । విధిరేష
ప్రయోజ్యస్తుసర్వస్మిన్నోప్యేటలీరసే। మృగాంకేహేమగర్భేచ
మౌక్తికాఖ్యేరసేతథా। ఇత్యయంలోకనాథాఖ్యోరసస్సర్వ
రుజోజయేత్ ॥ ౨౬॥

తా॥ లోకనాథరసమును, ధనియాలను చక్కగదంచి పొట్టుతీసి దానిని వేయించి చూర్ణముచేసి అందులోశర్కరకలిపి యీ అనుపానముతోసేవించిన, అరుచిరోగము నివర్తించు. ధనియాలు తిప్పతీగ వీటిని కషాయముకాచి దానితోసేవించిన జ్వరము మానును.వట్టివేళ్లు అడ్డసరము వీటినికషాయముబెట్టి అందుశర్కర తేనెవైచి యీఅనుపానముతోసేవించిన రక్తపిత్తము కఫము శ్వాసము, కాసము స్వరహీనము, యివినశించు. పసుపును వేయించి చూర్ణముచేసి తేనెకలిపి యీ అనుపానముతో రాత్రులయందుసేవించిన నిద్రానాశము అతిసారము గ్రహణీ మందవాతము యివినశించు. సౌవర్చలవణము కరక్కాయ పిప్పళ్లు వీటినిచూర్ణముచేసి వేడినీళ్లయందువైచి యీఅనుపానముతో సేవించిన శూల అజీర్ణము యివి నివర్తించు. పిప్పలిచూర్ణమునందు తేనెకలిపి దీనితోసేవించిన జ్వరమునివర్తించు. దాడిమపుష్పరసముతోసేవించిన ప్లీహము ఉదరరోగము వాతరక్తము, వాంతి మొలక మూలము ముక్కునుంచి రక్తముకారుట యివినివర్తించు. మఱియు గరికవేళ్లరసమునందు శర్కరవైచి యీ అనుపానముతోచేర్చి నస్యముచేసిన నాసికా రక్తస్రావరోగము నివర్తించు. రేగుగిజరు పిప్పలిచూర్ణము నెమలిఱెక్కభస్మము శర్కర వీటిని నేకముగజేసి తేనెవైచి రంగిలించి యీ అనుపానముతోసేవించిన ప్రకోపించిన వమనము ఎక్కిళ్లు యివిశమించు. మఱియు పోటలీరసము మృగాంకరసము హేమగర్భరసము మౌక్తికరసము యీరసములు పైజెప్పంబడిన అనుపానములతోసేవించిన ఆయా అనుపానములయందు జెప్పంబడిన రోగములునివర్తించు. యీప్రకారముగ లోకనాథరసము సమస్తరోగములను నివర్తింపంజేయుననితా.

❋ స్వర్ణమాలినీవసంతరసానుపానములు. ❋

శ్లో॥ జీర్ణజ్వరేధాతుగతేఽతిసారేరక్తాన్వితేరక్తజదృష్టిరోగే। ఘో
రేవ్యాధేపిత్తకృతేథరోగేబలప్రవాదోద్గయుతంచపథ్యం ॥ వస
న్తోమాలినీపూర్వస్సర్వరోగహరశ్శిశోః । గర్భిణ్యాజేయమే
తంచజయుస్త్రీపుష్పకైస్స్యతం । సర్వజ్వరహరంశ్రేష్ఠంగర్భపా
లనముత్తమం ॥ ౨౭॥

తా॥ స్వర్ణమాలినీవసంతరసమును పాలు అనుపానముతో సేవించిన ధాతుగతమైన జీర్ణజ్వరము రక్తాతిసారము రక్తజనిత నేత్రరోగము మిగుల పిత్తరోగము ఇవినివర్తించుటయేగాక బలమును సగాగలుగంజేయు. మఱియు యీవసంతమాలినీరసము శిశువులకు పైజెప్పంబడిన అనుపానముతో సేవింపజేసిన సర్వరోగహరముగనుండు. గర్భిణీస్త్రీలకు సోంపుండ పుష్పరసముతో సేవింపజేసిన సర్వజ్వరములను పోగొట్టుటయేగాక గర్భమును స్థిరముగజేయు.

✻ బృహన్మాలినీవసంతరసానుపానములు. ✻

శ్లో॥ వల్లప్రమాణంమధుపిప్పలీభ్యాంజీర్ణజ్వరేధాతుగతేప్రదేయః।
ఛిన్నోద్భవాసత్వసితాయుతశ్చ సర్వప్రమేహేషుచయోజనీ
యః ॥ కృచ్ఛ్రాశ్మరీంనిహంత్యాశుమాతులుంగార్ద్రకర్ద్రవైః।
రసోవసంతనామాయంమాలినీసదపూర్వకః॥ ౨౮॥

తా॥ పిప్పలీచూర్ణమునందు తేనెచేర్చి అందు బృహన్మాలినీవసంతరసమును వల్లప్రమాణముచేర్చి సేవించిన జీర్ణజ్వరము ధాతుగతజ్వరము ఇవినివర్తింతు. తిప్పసత్తులో శర్కరచేర్చి దానితో వల్లప్రమాణము సేవించిన సర్వప్రమేహములు నివర్తించు. మాదీఫలరసము అల్లపురసము వీటితో వల్లమాత్రము సేవించిన మూత్రకృఛ్రరోగము నివర్తించు.

✻ పాశుపతరసానుపానములు. ✻

శ్లో॥ తాలమూలీరసేనైవహృద్యదరామయనాశనః। మోచారసే
నాతిసారంగ్రహణీతక్రసైంధవైః ॥ సౌవర్చలవణాశుంఠీయు
తశ్శూలంవినాశయేత్ । అర్శాంసిహంతితక్రేణపిప్పల్యారా
జయక్ష్మకం॥వాతరోగంనిహంత్యాశుశుంఠీసౌవర్చలాన్వితః।
శర్కరాధాన్యయోగేనశ్లేష్మరోగంచతత్క్షణాత్। అతఃపరత
రోనాస్తిధన్వంతరిమతోరసః॥ ౨౯॥

తా॥ పాశుపతరసమును నేలతాడిరసముతో సేవించిన ఉదరవ్యాధి అరటిరసముతో సేవించిన అతిసారము, మజ్జిగలో సైంధవలవణము వైచి దానితో సేవించిన గ్రహణి, సౌవర్చలవణము శొంఠి పిప్పలి వీటిచూర్ణముల నేకముగజేసి దానితో సేవించిన శూలము, మజ్జిగతో సేవించిన అర్శస్సు, పిప్పలిచూర్ణముతో సేవించిన క్షయరోగ

ము శొంఠి సౌవర్చలవణము వీటిచూర్ణముల నేకముగజేర్చి దానితో సేవించిన వాతరోగము, వేయించిన ధనియాలచూర్ణములో శర్కరజేర్చి దానితో సేవించిన శ్లేష్మరోగము యివినివర్తించు. ఇది ధన్వంతరిచే జెప్పంబడిన మిగులశ్రేష్ఠమైన రసమని తెలియవలయు.

✻ పర్పటీరసానుపానములు. ✻

శ్లో॥ సహింగుజీరకవ్యోషైశ్చూర్ణయేద్గ్రహణీంరసః। దశమూలాం
భసావాతజ్వరంత్రికటునాకఫం॥ జ్వరంమధుకసారేణపంచ
కోలేనసర్వజం। యక్ష్మాణంమధుపిప్పల్యాగోమూత్రేణగుదాం
కురాన్।శూలేచైరండతైలేనపాండుంశోథంసగుగ్గులుః।కుష్ఠాని
భంగభల్లాతవాకుచీపంచనింబకైః। ధుత్తూరబీజసంయోగా
న్మహోన్మాదవినాశినీ॥ అపస్మారంనిహంత్యాశువ్యోషనింబ
దలైస్సహ। స్తనంధయశిశూనాంతునిత్యరాంపర్పటీహితా।
పథ్యాయాశ్చూర్ణసంయుక్తావ్యాధీంశ్చాన్యాంత్సుదుస్తరాన్॥

తా॥ పర్పటీరసమును, ఇంగువ, జీలకర్ర, శొంఠి, పిప్పలి, మిరియాలు వీటినినేకముగచూర్ణించి దానితో సేవించిన గ్రహణి, దశమూలకషాయముతో సేవించిన వాతజ్వరము, త్రికటుకముతో సేవించిన కఫము, అతిమధురపుకషాయముతో సేవించిన జ్వరము, పంచకోలకషాయముతో సేవించిన సమస్తజ్వరములు, పిప్పలిచూర్ణములో తేనెవైచి దానితో సేవించిన క్షయరోగము, గోమూత్రముతో సేవించిన గుదాంకురము, ఆముదములో సేవించిన శూలరోగము, గుగ్గిలముతో సేవించిన పాండురోగము శోథ, జనపవిత్తులు, జీడిగింజలు, కారుగత్సవేలు, పంచనింబకములు వీటినికషాయముపెట్టి దానితో సేవించిన కుష్ఠరోగములు, ఉమ్మెత్తవిత్తులచూర్ణముతో సేవించిన మహోన్మాదము, శొంఠి పిప్పలి మిరియాలు వేపాకు వీటినికషాయముపెట్టి దానితో సేవించిన అపస్మారరోగములు, కరకచూర్ణముతో సేవించిన సర్వరోగములు వీటినినివర్తింపజేయు. మఱియు స్తన్యపానముచేయు శిశువులకు పర్పటీరసము మిగులహితకరముగనుండు.

✻ జయాజయన్త్యనుపానములు. ✻

శ్లో॥ జయస్సినాంజయాబాధతేకైరపిత్రజ్వరాపహా। మృద్గామలక
యూషేణపథ్యంజేయంఘృతంపినా॥ జయస్సినాంజయాబాధ

సత్ఖౌద్రమరిచాన్వితా । సన్నిపాతజ్వరంహంతిరసశ్చానంద భైరవః । జయన్తీవాజయావాథవిషమజ్వరనుత్ ఘృతైః । సర్వజ్వరంమధువ్యోషైర్గవాంమూత్రేణశీతకం । చందనస్యకషాయేణరక్తపిత్తజ్వరాపహా । జయంతీవాజయావాథమాక్షికేణచకాసజిత్ । జయంతీవాజయావాథతండులోదకపానతః । అశ్మరీంహంతినోచిత్రంమూత్రకృచ్ఛ్రంతుదారుణం । జయంతీంవాజయాంవాథగోమూత్రేణయుతాంపిబేత్ ॥ హంత్యాశుకాకణంకుష్ఠంసులేపేనచతద్ఘృతం । ద్వినిషరాంకేతకీమూలంపిష్ట్వాతోయేనపాయయేత్ । జయంతీవాజయావాథమేహంహన్తిసురాహ్వయం ॥ జయన్తీవాజయావాథమధునామేహజిద్భవేత్ । లోధ్రముస్తాఽభయాతుల్యంకట్ఫలంచజలైస్సహ । క్వాథయిత్వాపిబేచ్చానుమధునాసర్వమేహజిత్ । జయంతీవాజయావాథగుడైఃకోష్ణజలైఃపిబేత్ ॥ త్రిదోషోత్థంహరేద్గుల్మంరసశ్చానందభైరవః । జయంతీవాజయాహంతిశుంత్యాసర్వంభగందరం। జయంతీవాజయావాథతక్రేణగ్రహణీప్రణుత్। జయంతీవాజయావాథరసశ్చానందభైరవః। రక్తపిత్తంత్రిదోషోత్థంశీతతోయేనపాయయేత్ । జయంతీవాజయావాథభృంగద్రావైర్నిశాంధ్యనుత్ । జయంతీవాజయావాథసృష్టాస్తన్యేనచాంజయేత్ । స్రావణంసర్వదోషోత్థంమాంసవృద్ధించనాశయేత్॥ ౬౧॥

తా॥ జయంతీ జయావటుకములలో దేనినైనను, పాలతోసేవించి నేతిని వర్జించి పెసరకట్టు, నెల్లికట్టు వీటినిపథ్యమిడిన పిత్తజ్వరమునివర్తించు. మఱియు మిరియాలచూర్ణములో తేనెవైచి ఆనందభైరవరసమునుచేర్చి దానితోసేవించిన సన్నిపాతజ్వరమునశించు. నేతితోసేవించిన విషమజ్వరము, త్రికటుకచూర్ణము లో తేనెవైచి దానితోసేవించిన సమస్తజ్వరములు, గోమూత్రముతోసేవించిన శీతజ్వరము, చందనకషాయముతోసేవించిన రక్తపిత్తజ్వరము, తేనెతోసేవించిన కాసము,కడుగునీళ్లతోసేవించిన మూత్రరోగము,దారుణమైన మూత్రకృచ్ఛ్రము, యివి

నివర్తించు. మఱియు కాకణకుష్ఠరోగముగలవాడు యీజయంతీ జయావటుకము లలో దేనినైనను గోమూత్రముతోసేవించి పైవటుకములను ఘృతమునందువైచి కాచి దానిని శరీరమునకు లేపనముజేసుకొనిన ఆకాకణ కుష్ఠరోగమునివర్తించు. రెండు వరహాలయెత్తు మొగిలిగడ్డనునూరి నీళ్లలోకలిపి కషాయముకాచి దానితోసేవించిన సురామేహమునివర్తించు. తేనెతోసేవించిన మేహరోగము నశించు. మఱియు దీనిని తేనెతోసేవించి, లొద్దుగ, తుంగముస్తెలు, కరక్కాయ, కట్ఫలము, వీటిని సమ భాగముల నీళ్లయందునిచి కషాయముకాచి అందుతేనెవైచి పుచ్చుకొనిన సర్వమేహములు నివర్తియగు. సుఖోష్ణముగనుండు నీళ్లయందు బెల్లమువైచి కలిపి, ఆనంద భైరవిమాత్రనుచాది అందులోకలిపి దానితోసేవించిన త్రిదోషజనిత గుల్మరోగము నుబోగొట్టు. మఱియు పైవటుకమును శొంఠితోసేవించిన సమస్తములైన భగందర రోగములను నశింపంజేయు. మజ్జిగతోసేవించిన గ్రహణీరోగమునివర్తించు. చల్లని నీళ్లయందు ఆనందభైరవినికలిపి దానితోసేవించిన త్రిదోషజనిత రక్తపిత్తరోగము ను నశింపంజేయు. గుంటగలగరరసముతో పైవటుకమునుచాది కండ్లకు అంజన మిడిన రేజీకటినివర్తించు. పైవటుకమును చనుబాలతోచాది కండ్లకు అంజనమి డిన త్రిదోషజనిత స్రావణము కండ్లయందు మాంసవృద్ధి వీటిని నశింపంజేయు. [స్రావణమనగా కండ్లయందునీరుగారుట.]

గద్య॥ ఇతి శ్రీ ఆంధ్రభాషానువాదభూషితే
అనుపానరత్నాకరే మృత్యుంజయాది
రసానుపాన వివేకకథనన్నామ
ద్వితీయస్తరంగః.

శ్రీరస్తు.

శ్రీమద్ధన్వంతరయేనమః-

ఆంధ్ర తాత్పర్య సహిత

అనుపానరత్నాకరము.

తృతీయస్తరంగము.

సువర్ణాదిసప్తధాతువులకు అనుపానములు.

❋సువర్ణభస్మానుపానములు.❋

శ్లో॥ మత్స్యపిత్తస్యయోగేనస్వర్ణంతత్కాలదాహజిత్ । భృంగ
యోగాచ్చతద్వృష్యందుగ్ధయోగాద్బలప్రదం॥ పునర్నవాయు
తంనేత్ర్యంఘృతయోగేరసాయనం । స్మృత్యాదికృద్వచాయో
గాత్కాంతికృత్కుంకుమేనచ । రాజయక్ష్మా చపయసానిర్వి
షాచవిషంహరేత్ । శుంఠీలవంగమరిచైస్త్రిదోషోన్మాదహా
రకం । మధ్వామలకచూర్ణంతుసువర్ణంచేతితత్త్రయం । ప్రా
శ్యాదిష్టగృహీతోపిముచ్యతేప్రాణసంకటాత్ । శంఖపుష్ప్యా
వయోర్థంచవిదార్యాచప్రజార్థకః॥ ౨॥

తా॥ స్వర్ణభస్మమును చాపకొవ్వుతో సేవించిన తత్కాలతాపమునివర్తిం
చు. గుంటగలగరరసముతో సేవించిన వీర్యవృద్ధి, పాలతో సేవించిన బలము, గలి
జేరురసముతో సేవించిన నేత్రములకుహితము, నేతితో సేవించిన వయస్థాపనము,
వసతో సేవించిన చిత్తస్ఫురణము, కుంకుమపువ్వుతో సేవించిన శరీరకాంతి వీటిని
గలుగంజేయు. పాలతో సేవించిన క్షయరోగము, నిర్విషాయముగ్రంథ్యముతో సేవిం
చిన విషరోగము, శొంఠి, లవంగములు, మిరియాలు వీటికషాయముతో సేవించిన
త్రిదోషజనిత ఉన్మాదరోగము, ఉసిరికచూర్ణములో తేనెకలిపి దానితో సేవించిన
ప్రాణహారకములగు ప్రబలవ్యాధులు వీటినినివర్తింపజేయు. శంఖపుష్పీరసముతో సే
వించిన వయోవృద్ధి, నేలగుమ్ముడుగడ్డరసముతో సేవించిన పుత్రోత్పత్తి వీటిని
గలుగంజేయు.

❋ గ్రంథాంతరే. ❋

శ్లో॥ వాజీకరంభృంగరసేనతూర్ణందుగ్ధేనశక్తింప్రదదాతినిత్యం।పున
ర్నవాయుక్తమనామయఘ్నం జరాహంచాజ్యయుతంనరా
ణాం । బుద్ధివంతువచాయుక్తందాహఘ్నంకటుకాయుతం ।
కాంతిదంకుంకుమేనేదంకాంతిజిన్నవనీరజే ॥ సద్యోదుగ్ధయు
తంహంతియక్ష్మాణమతిదారుణం । లవంగశుంఠీమరిచైరున్మా
దంచత్రిదోషకం । మధ్వామలకసంయుక్తంగ్రహణీంప్రబలాం
హరేత్ । మధునావరఖంహైమంవిషదోషనివారణం । శంఖ
పుష్పీరసైరాయుఃప్రదంచందనచర్చితే । విదారీకందసంయు
క్తంపుత్రదంపుత్రవత్సలే॥ ౩॥

తా॥ సువర్ణభస్మమును గుంటగలిజేరాకురసముతో పుచ్చుకొనిన వాజీకరణ
ము (అనగా స్త్రీసంభోగమునందు మిగులపటుత్వము,) పాలతో సేవించిన పటుత్వ
ము యివిగలుగు. గలిజేరాకురసముతో సేవించిన నేత్రరోగము, నెయ్యితో సేవిం
చిన ముదిమి ఇవినశించు వసతో సేవించిన బుద్ధివృద్ధియగును. కటుకరోహిణితో సే
వించిన తాపమునుతొలుగంజేయు. కుంకుమపువ్వుతో సేవించిన శరీరమునకుకాంతిని
గలుగంజేయు. ఆవుపాలు నురుగుతో సేవించిన మిగులదారుణమగుక్షయరోగము,
లవంగములు శొంఠి మిరియాలు వీనిచూర్ణములను నేకముగజేసి దానితో సేవించిన
ఉన్మాదము, త్రిదోషములు ఇవినశించు. ఉసిరికెచూర్ణము తేనెలో కలిపి దీనితో
సేవించిన దారుణమగు గ్రహణిరోగముతొలగు. తేనెతో సేవించిన విషోపద్రవములు
నివర్తియగు. శంఖపుష్పీరసముతో సేవించిన ఆయుర్వృద్ధి, నేలగుమ్ముడుగడ్డ చూ
ర్ణముతో సేవించిన పుత్రోత్పత్తి యివి గలుగు.

❋ రౌప్యభస్మానుపానములు. ❋

శ్లో॥ భస్మీభూతంరజతమమలంతత్సమంవ్యోమభానుః । సర్వైస్తు
ల్యంత్రికటురసవరంసారమాజ్యేనయుక్తం । లీఢంప్రాతఃక్షు
పయతినృణాంయక్ష్మపాండూదరార్శ । శ్వాసాన్ కాసాన్న
యనతిమిరంపిత్తరోగానశేషాన్॥ ౪॥

తా॥ శుద్ధిజేసిన రజతభస్మము, అభ్రికభస్మము, తామ్రభస్మము వీటిని సమముగ చేర్చి, యీమూటితో సమముగ త్రికటుకరసముగాని లేక చూర్ణముగాని చేర్చి ప్రాతఃకాలమునందు నేతితో సేవించిన క్షయరోగము, పాండువు, మహోదరము, అర్శస్సు, శ్వాస, కాస, తిమిరరోగము పిత్తరోగము వీటిని నశింపజేయు.

❋ గ్రంధాంతరే. ❋

శ్లో॥ దాహేశర్కరయాయుక్తంవాతేపిత్తేవరాయుతం। త్రిసుగంధ
యుతంమేహేగుల్మేక్షారసమన్వితం ॥ కాసేకఫేటరూషస్వర
సేత్రికటుకాన్వితే । భార్గీవిశ్వయుతంశ్వాసేక్షయజిత్సశిలా
జతు । క్షీణేమాంసరసేదేయందుగ్ధేవాలలనోత్తమే । యకృ
త్ప్లీహహరంకాంతేవరాపిప్పలిసంయుతం । పునర్నవాయు
తంశోఫేపాండౌమండూరసంయుతం । వలీపలితహంకాంతి
క్షుత్కరంఘృతసంయుతం॥ ౬౫॥

తా॥ తాపమునందు రజతభస్మమును పంచదారతోను, వాతము, పిత్తము వీనియందు త్రిఫలాచూర్ణముతోను, మేహమునందు త్రిసుగంధచూర్ణముతోను, గుల్మమునందు సర్జక్షారముతోను, కాసము కఫము వీటియందు త్రికటుకచూర్ణము, అడ్డసరపురసము వీటితోను, శ్వాసమునందు గంటుభారంగి శొంఠి వీటితోడను, క్షయమునందు శిలాజతుతోడను, క్షీణతయందు మాంసరసముతోడను లేక ఆవుపాలతోను, యకృత్తు, ప్లీహము వీటియందు త్రిఫలములు పిప్పళ్లు వీటిచూర్ణముతోను, శోఫయందుగలిజేరు రసముతోను, పాండురోగమునందు, మండూరముతోను, పుచ్చుకొనిన పైనుదహరించిన వ్యాధులన్నియు నశించు. ఓలలనోత్తమా ! యీరజితభస్మమును నేతితో పుచ్చుకొనిన, వళులు పలితము వీటిని బోగొట్టుటయేగాక, ఆకలి కాంతి వీటిని సగా గలుగంజేయు.

❋ తామ్రభస్మానుపానములు. ❋

శ్లో॥ దుగ్ధంఖండంచానుపానంప్రదద్యాత్సాజ్యంభోజ్యంత్యాజ్యమమ్లేన
యుక్తం । వీర్యంపుష్టిందీపనందేహదార్ఢ్యందివ్యాదృష్టిర్జాయతే
కామరూపం ॥ పూర్వేషాంమతమాలోక్యవైద్యైశ్చాధునికైర్బు
ధైః । స్వబుధ్యాదాపయేత్తామ్రంరోగనాశనవస్తుభిః॥ ౬౬॥

తా॥ తామ్రభస్మమును, పాలతోగాని లేక నేతిలోకలకండచూర్ణముతో చేర్చి దానితోగాని సేవింపజేసి పులుసునువర్జించి పథ్యంబిడిన వీర్యవృద్ధి, శరీరపుష్టి అగ్నిదీపనము, శరీరదార్ఢ్యము, నిర్మలదృష్టి, కామరూపము, యిపిగలుగు. మఱియు వైద్యశేత్తలు ప్రాచీనవైద్యమతములను పర్యాలోచించి స్వబుద్ధిచేత విచారించి ఆయారోగములకుతగిన అనుపానములతో ఈతామ్రభస్మమును సేవింపజేసిన ఆయారోగములు (అనగా సర్వరోగములు) నివర్తించు.

❋ గ్రంధాంతరే. ❋

శ్లో॥ పిప్పలీమధుసంయుక్తంసర్వరోగేషుయోజయేత్। స్వబుధ్యాపి
ప్రయుంజీతరోగనాశనవస్తుభిః॥ ౬౭॥

తా॥ తామ్రభస్మమును, పిప్పలిచూర్ణములో తేనెవైచి దానితో సేవించిన సర్వరోగములుహరించు. మఱియు బుద్ధిమంతుడగు వైద్యుడు ఆయారోగాను గుణ్యముగ బుద్ధిచేయోచించి రోగహరద్రవ్యములను అనుపానముగా గ్రహించి దానితో తామ్రభస్మము నిప్పించవలయు.

❋ వంగభస్మానుపానములు. ❋

శ్లో॥ జాతీఫలేనేతికరోతిపుష్టింవక్రేసుగంధింస్ఫటికేనచోక్తం । ప్రా
చీనవైద్యైర్మృతరంగకోఽథ శ్లోకోమయాఽయంరచితోఽత్ర
నూనం ॥ తులసీపత్రసంయుక్తఃప్రమేహంనాశయేద్ధ్రువం।ఘృ
తేనపాండురోగంచటంకక్షైర్గుల్మనాశనం ॥ నిశయారక్తపిత్తం
చమధునాబలబుద్ధికృత్ । ఖండేనసహపిత్తఘ్నంనాగవల్ల్యా
చబంధనం ॥ పిప్పల్యాచాగ్నిమంద్యత్వంనిశయాచోర్ధ్వశ్వాస
హృత్ ॥ చంపకస్వరసేనైవదుర్గంధింనాశయేద్ధ్రువం। నింబ
కస్వరసేనాద్యందేహేదహనశాంతయే । కస్తూరీసంయుక్త
వంగభక్షణాద్వీర్యరోధకృత్ । ఖదిరక్వాథయోగేనచర్మపత్రీ
మలైస్సహ। పూగీఫలేనసార్ధంవాఽజీర్ణంనాశయతేక్షణాత్॥
నవనీతసమాయుక్తమస్త్రీజీర్ణంనవంభవేత్ । దుగ్ధసార్ధంభవే
త్తుష్టిర్జయయా స్తంభనంభవేత్ । లశునైర్వాతజాంపిండాం
నాశయేన్నాత్రసంశయః ।సముద్రఫలసంయోగాన్నిర్గుండ్యాస

హాభక్షణాత ||కుష్ఠంనాశయతేక్షిప్రంసింహానాదేమృగాయివ|
ఆఘూతజటికాయోగాత్షండత్వంనాశయేద్ధ్రువం | దేవపుష్ప
స్యసంయోగాత్సముద్రఫలయోగతః| నాగపత్రరసైర్లేపాల్లింగ
వృద్ధిఃప్రజాయతే|గోరోచనలవంగేనతిలకాన్మోహనంభవేత్|
ఏరండజటికాయోగేఘుర్ష యిత్వాచవంగకం | లేపయేచ్చలలా
టేవైతదాశీర్షగదంజయేత్ | శౌబ్జేఽపామార్గమూలేనప్లీ
హాటంకణసంయుతం | రసేనతైలయుక్తస్యమపస్మారసిషూ
దనం | పుత్రాప్త్యైరాసభీక్షీరైస్తక్రాఢ్యంవాతగుల్మనుత్|య
వానికాయుతంవాతేవాజిగంధాయుతంతువా | జలోదరేత్వ
జాక్షీరసంయుతంగుణకృద్భవేత్ | జాతీఫలాశ్వగంధాభ్యాం
కటిపీడానివారణం|| ౬౮||

తా॥ వంగభస్మమును, జాజికాయతో సేవించిన పుష్టి, పచ్చకర్పూరముతో సేవించిన ముఖమునందు సువాసన యివిగలుగునని ప్రాచీనవైద్యులు చెప్పియున్నందున యిచ్చటవ్రాయడమైనది. మఱియు తులసీరసముతో సేవించిన ప్రమేహము, నేతితో సేవించిన పాండువు, వెలిగారముతో సేవించిన గుల్మరోగము, మానిపసపుచూర్ణముతో సేవించిన రక్తపిత్తము, యివినివర్తించు. తేనెతో సేవించిన మిగుల బలమును గలుగంజేయు. కలకండతో సేవించిన పిత్తరోగము, తమలపాకుతో సేవించిన మలబద్ధము, పిప్పలీచూర్ణముతో సేవించిన అగ్నిమాంద్యము, పసపుతో సేవించిన ఊర్ధ్వశ్వాస, సంపెంగరసముతో సేవించిన శరీరదౌర్గంధ్యము, వేపాకురసముతో సేవించిన శరీరతాపము వీటిని నశింపజేయు. వంగభస్మమును కస్తూరితో సేవించిన వీర్యస్తంభనమును గలుగంజేయు. చంద్రకషాయముతో పులుగుమలముచేర్చి వంగభస్మమునకు అనుపానముగ సేవించిన చర్మరోగము నివర్తించు ; మఱియు పోకచూర్ణమును చంద్రకషాయముతో చేర్చి సేవించిన అజీర్ణరోగము నశించు. వెన్నతో సేవించిన అస్థిగతరోగములు బైలువెడలు. పాలతో సేవించిన సంతోషము, కరకచూర్ణముతో సేవించిన వీర్యస్తంభనము, వీటినిగలుగంజేయు. ఉల్లిపాయలరసముతో సేవించిన వాతరోగము, సముద్రఫలము, వాపిలిరసము వీటితో సేవించిన "సింహనాదమునువిని యితరమృగములు బరుగిడుచందంబున" కుష్ఠరోగము శీఘ్రముగనశించు. కోరిందవేళ్ల

కషాయముతో సేవించిన షండత్వమునివర్తించు. శ్వేతంఖణపువ్వు, సముద్రఫలము, తమలపాకురసము వీటినిచేర్చి సేవించి లింగమునకు లేపనము జేసిన పుంస్త్వవృద్ధి గలుగు. గోరోచనము, లవంగము, తిలకచూర్ణము వీటినికలిపి దానితో సేవించిన మోహనముగలుగు, చిట్టాముదపువేరురసములో వంగభస్మమునుకలిపి చక్కగమర్దించి లలాటమునకు లేపనముజేసిన శిరోరోగము నివర్తించు. ఉత్తరేణివేఱుపట్టి చూర్ణముతో సేవించిన కుబ్జత్వము, వెలిగారముతో సేవించిన ప్లీహరోగము, వెల్లుల్లిరసముతో నస్యముజేసిన అపస్మారరోగము యివినివర్తించు. గాడిదపాలతో సేవించిన పుత్రోత్పత్తిగలుగు. మజ్జిగతో సేవించిన వాతగుల్మమునివర్తించు. ఓమకషాయముతోగాని లేక పెన్నేరుగడ్డచూర్ణముతోగాని సేవించిన వాతరోగమునశించు. మేకపాలతో సేవించిన జలోదరమునివర్తించు. జాజికాయ, పెన్నేరుగడ్డ వీటిచూర్ణముతో సేవించిన కటిపీడ(అనగా మొలనొప్పి)తొలగు.

❋ జసదభస్మానుపానములు. ❋

శ్లో॥శ్రుణుసఖేజసదస్యవదామ్యహంసుఖకరంహ్యనుపానమరంవరం|
వివిధతంత్రమతంసువిచార్యవైనిధనగస్యగదాపహరంన్నృణాం |
జసదభస్మజయేత్రిసుగంధినానసుసఖేత్రిమలోద్భవమామయం |
హరతిశాలిహిమేనతథాజ్వరంసహమృదుచ్ఛదయాలఘుమామయు
జం | శిఖరదీప్యయుతంశమయేజ్జ్వరంజసదభస్మసఖేశ్రుణుశీత
జం | రుధిరజంత్వతిసారగదంవమింకణసిదాయుతమాశునిహం
తివై | మథరసేనధనంజయమందతాంనయనరోగమధోషసిచాం
జితం | సృణికయాశ్వవమాశుసఖేథవాహరతిగోహవిషాప్రత
నేనవై | సుభసితంహ్యశితంజసదంయదాలఘునిహంతిచమేహ
గదంతదా | అహిలతాదలయుక్తమిదంసదాసహసఖేసుహాక్షీ
హవిషాథవా | శిఖరదీప్యకసైశ్చసశర్కరైర్హరతిశూలగదంహి
భయానకం | సహకవోష్ణయువానికయాసఖేజయతిచాశువిబం
ధగదంధ్రువం|| ౬౯||

తా॥ ఓస్నేహితుడా ! నేను అనేకవైద్యశాస్త్రములను పరిశోధించి, మనుష్యులలోపల మరణసందేహముగలవారికి రోగనివర్తకముగనుండు సత్తుభస్మమునకు శ్రేష్ఠముగనుండు అనుపానములను సంగ్రహముగ చెప్పుచున్నాను వినుము. సత్తు

భస్మమును *త్రిజాతకముతో సేవించిన త్రిదోషజనితరోగములు నివర్తించు. బియ్యపు కడుగునీళ్లతోగాని లేక ఖర్జూరపుకాయల కషాయముతోగాని సేవించిన పిత్తజ్వరము నివర్తించు. లవంగము, ఓమము వీటికషాయము బెట్టి దానితో సేవించిన శీతజ్వరము నివర్తించు. జీలకఱ్ఱ చక్కెర వీటితో సేవించిన రక్తాతిసారము, వాంతి యివిశీఘ్రముగ తొలగు. ఉసిరికాయరసముతో సేవించిన అగ్నిమాంద్యము, జొల్లుయందుగాని పాత ఆవునేతియందుగాని యీసత్తుభస్మమును రంగరించి ప్రాతఃకాలమునందు నేత్రములకంజనబడిన నేత్రరోగము యివిహరించు. తమలపాకురసముతోగాని, ఎనపనేతితోగాని సేవించిన ప్రమేహము శీఘ్రముగనివర్తించు. లవంగము, ఓమము, జీలకఱ్ఱ వీటినన్నిటిని కషాయము బెట్టి తెల్లచక్కెరచేర్చి దానితో సేవించిన భయంకరమగు శూలరోగము హరించు. సుఖోష్ణముగనుండు కొఱిందకషాయముతో సేవించిన మలబద్ధరోగము నివర్తించు.

* నాగానుపానములు. *

శ్లో॥ మృతంనాగంవాయుంహరతిసహమాయుక్పసితయాశిరోరో
గందాహంహ్యారుచిమథనేత్రామయమరం । ప్రలాపంసంతా
పంవివిధగదతాపంజయతివైసఖేదేయంవైద్యైర్నునుగదగణేజ
స్యేస్వమతినా॥ ౭౦॥

తా॥ నాగభస్మమును శర్కరతో సేవించిన వాతము, పిత్తము, శిరోరోగము తాపము, అరుచి, నేత్రరోగము, ప్రలాపము, సంతాపము, అనేకరోగజనిత పీడ యివినివర్తించుగాన వైద్యులు తమస్వబుద్ధిచే ఆలోచించి సమస్తరోగములయందును తగుమైన అనుపానములతో నివ్వవలయు.

* లోహానుపానములు. *

శ్లో॥లోహంమృతంసర్వగదేషుదేయంసదానువైద్యైశ్చపలేనసాకం।
భార్గీమధువ్యోషయుతంజయేద్వైకృత్స్నం తథాధాతువికార
మాశు॥ పునర్నవాక్వాథయుతశ్చపాండుమేహంనిశాత్రైద్రయు
తంజయేద్వై। కణామధుభ్యామథవానరాణాంశైలేయయుక్తం
ననుమూత్రకృచ్ఛ్రం॥ నూనంకఫంగంధరసేంద్రమాక్షికైస్సార్ధం

*త్రిజాతకమనగా:—ఏలకులు, లవంగపుచెక్క ఆకుపత్రి వీటికూటము.

చతుర్జాతిసితాన్వితంజయేత్। వైరక్తపిత్తంమృతలోహమాశుతం
హన్యాత్పునర్యాభ్యపయసాతథాబలం ॥ ద్రాక్షాకణాసింహీక
మాక్షికైఃకృతాశ్వాసంజయేద్వైగుటికాముఖేధృతా । పారా
వతస్యాథమృతస్యసేవనాన్మర్త్యోభవేచ్చామయహీనవిగ్రహః॥

తా॥ లోహభస్మమును శుద్ధిజేసిన పారదభస్మముతో గూడ సేవించిన సమస్తరోగములు నివర్తించు, మఱియు గంటుభారంగి, తేనె, త్రికటుకములు వీటితో సేవించిన ధాతుజన్యవికారములు శీఘ్రముగ నివర్తించు. గలిజేరుకషాయముతో సేవించిన పాండువు, మానిపసపు తేనె వీటితోగాని పిప్పలి, తేనె వీటితోగాని సేవించిన ప్రమేహము, శిలాజతుభస్మముతో సేవించిన మూత్రకృచ్ఛ్రము వీటిని నివర్తింపజేయు. శుద్ధగంధకభస్మము, శుద్ధపారదభస్మము, తేనె వీటితో సేవించిన కఫము, *చాతుర్జాతకములు తెల్లచక్కెర వీటితో సేవించిన రక్తపిత్తము వీటిని నశింపజేయు తెల్లగలిజేరు వేళ్లచూర్ణమును పాలలో వైచి దానితో సేవించిన బలమును గలుగజేయు. ద్రాక్ష పిప్పలి, అడ్డసరము వీటిచూర్ణములు తేనె వీటితో చేర్చి గుటికలుచేసి నోటియందుంచుకొని దానిరసమును మ్రింగుచుండిన శ్వాస నివర్తియగును మఱియు సీలోహభస్మమును రోగరహితుడు తాంబూలముతో సేవించిన రోగరహితశరీరముగలవాడగు.

* స్వర్ణమాక్షికానుపానములు. *

శ్లో॥ మధుపిప్పలిసంయుక్తంక్షయశ్వాసభ్రమాదికాన్। హన్తిరోగ
చయంవిష్ణుర్యథాచక్రధరోసురాన్॥ ౭౧॥

తా॥స్వర్ణమాక్షికభస్మమును తేనె, పిప్పలిచూర్ణము వీటితో సేవించిన చక్రధారియగు మహావిష్ణువు రాక్షసులను నశింపజేయుచందంబున క్షయ, కాస, భ్రమ వీటిని నివర్తింపజేయు.

* రౌప్యమాక్షికానుపానములు. *

శ్లో॥ లీఢోవ్యోమవరాన్వితోవిమలకోయుక్తోఘృతైస్సేవితోహన్యా
ద్దుర్భగకృజ్జ్వరాన్శ్వయథుకంపాండుప్రమేహారుచిం। మూ

* చాతుర్జాతకములనగా : లవంగములు, ఆకుపత్రి, ఏలకులు నాగకేసరములు వీటికూటము.

లాత్రింగ్రహణీశ్చశూలమతులం యక్ష్మామయంకామలాంస
ర్వాన్పిత్తమరుద్గదానికుమపకైరోగ్యాగ్నిరశేషామయాన్ ॥ విష
వ్యోషవరాజ్యేనవిమలస్నేహితోయది । భగంధరాదికారోగా
నృణాంగచ్ఛంతిదుస్తరాః॥ ౭౩॥

తా॥ రౌప్యమాక్షికమును, అభ్రకభస్మము, త్రిఫలాచూర్ణము వీటిని నేతిలో వైచి దానితో సేవించిన కురూపమునుగలుగఁజేయు జ్వరములు, శోఫ, పాండువు, ప్రమేహము, అరుచి, మూలవ్యాధి, గ్రహణి, మిగుల శూల, క్షయరోగము కామిల సమస్త పైత్యరోగములు, వాతరోగము, వీటినినివర్తింపఁజేయు. మఱియు సర్వరోగనాశనమునకు పై అనుపానములకంటె యితరానుపానముల సహాయము దీనికి అనావశ్యకము. అతివస, త్రికటుకములు, త్రిఫలములు వీటిని చూర్ణించి నేతిలో కలిపి దానితో సేవించిన దుస్తరములైన భగంధరాదిరోగములు నివర్తించు.

❊ తుత్థానుపానములు. ❊

శ్లో॥ ఘృతేనకండూవిషకుష్ఠరోగాన్ తాంబూలయోగేనకఫంతథో
గ్రం। కృమింకృమిఘ్నేనచతుత్థభస్మ క్షౌద్రాంజితంనేత్రగతం
జయేద్వై॥ ౭౪॥

తా॥ తుత్థభస్మమును నేతితో సేవించిన దురద, విషము, కుష్ఠరోగము, తాంబూలముతో సేవించిన ఉగ్రమైన కఫము, వాయువిడంగములతో సేవించిన కృమిరోగము, తేనెతో కలిపి అంజనమిడిన నేత్రరోగము యివి హరించు.

❊ శిలాజితుభస్మానుపానములు. ❊

శ్లో॥ ఏలాపిప్పలిసంయుక్తంమాసమాత్రంతుభక్షయేత్। మూత్రకృ
చ్ఛ్రంమూత్రరోధంహంతిమేహంతథాక్షయం । సర్వానుపా
నైస్సర్వత్రరోగేషువినియోజితే । జయత్యభ్యాసతోనూనంస్తాన్
స్తాన్రోగాన్నసంశయః॥ ౭౫॥

తా॥ శిలాజితుభస్మమును ఏలకులు, పిప్పలి వీటిచూర్ణములో మాసమాత్రము సేవించిన మూత్రకృచ్ఛ్రము, మూత్రనిరోధము, ప్రమేహము, క్షయను యివి నివర్తించు. మఱియు నీభస్మమును ఆయారోగములకు తగుమైన అనుపానములతో దీర్ఘకాలము సేవించిన ఆయారోగములు నిస్సంశయముగ తొలగు.

❊ పారదభస్మానుపానములు. ❊

శ్లో॥ పిప్పలీమరిచైశ్శుంఠీభారంగీమధునాసహ । కాసశ్వాసప్రశ
మనఃశూలస్యచవినాశనః । హరిద్రాశర్కరాసార్ధంరుధిరస్య
వికారనుత్ । త్ర్యూషణంత్రిఫలావాసాకామలాపాండురోగ
జిత్ । శిలాజతుతథైలాచశితోపలసమన్వితః । మూత్రకృచ్ఛ్రే
ప్రశస్తోయంసత్యంనాగార్జునోదితం । లవంగకుసుమంపత్రం
హింగులంచాకలంకరా । పిప్పలీవిజయాచైవసమాన్యేతాని
కారయేత్। కర్పూరమహిఫేనానినాగాద్భాగార్ధకంక్షిపేత్।
సర్వమేకత్రసంమర్ద్యధాతువృద్ధౌప్రదాపయేత్ । సౌవర్చలం
లవంగంచభూనింబంచహరీతకీ । అస్యానుపానయోగేనసర్వ
జ్వరవినాశనః॥తథారేచకరఃప్రోక్తఃసౌవర్చలఫలత్రికం।లవంగ
కుసుమంచైవదరదేనచసంయుతం ॥ తాంబూలేనసమంభక్ష్యం
ధాతువృద్ధింకరంపరం। విదారీచూర్ణయోగేనధాతువృద్ధికరో
మతః ॥ విజయాదీప్యసంయుక్తోవమనస్యవికారనుత్। సౌవర్చ
లంహరిద్రాచవిజయాదీప్యకంతథా । అనేనోదరపీడాంచస
ద్యోత్పన్నాంవినాశయేత్ । చతుర్వల్లీపలాశస్యబీజంచద్విగు
ణంగుడః । అస్యానుపానయోగేనకృమిదోషవినాశనః। అహి
ఫేనలవంగంచదరదంవిజయాతథా । అస్యానుపానతస్సద్య
స్సర్వాతీసారనాశనః। సౌవర్చలేనదీప్యేనఅగ్నిమాంద్యహరః
పరః । క్షుద్బోధజనకశ్చైవసిద్ధనాగేశ్వరోదితం । గుడూచీ
సత్వయోగేనసర్వపుష్టికరస్స్మృతః॥ ౭౬॥

తా॥ రసభస్మమును పిప్పలి, మిరియాలు, శొంఠి, గంటుభారంగి వీటిచూర్ణములో తేనెకలిపి దానితో సేవించిన కాస, శ్వాస, శూలరోగము, ప్రమానిపసపు చూర్ణములో శర్కరకలిపి దానితో సేవించిన రక్తవికారము, త్ర్యూషణము, త్రిఫలములు, అడ్డసరము వీటికషాయముతో సేవించిన కామిల, పాండువు శిలాజతుభస్మము ఏలకలచూర్ణము, ఖండశర్కర వీటితో సేవించిన మూత్రకృచ్ఛ్రము యివినివర్తించు. లవంగములు, తాళిసపత్రి, ఇంగువ, అక్కలకర్ర, పిప్పలి, కరక్కాయ వీటిచూర్ణమును సమముగ జేర్చి, నాగేశ్వరభస్మము (౧) భాగము కర్పూరము, నల్లమందు

... వీటినన్నియు ఖల్వమునందునిచి మర్దించి దానితో సేవించిన ధాతు ... గలుగు. సౌవర్చలవణము, లవంగములు, నేలవేము, కరక్కాయ, వీటిచూర్ణ ముతో సేవించిన సర్వజ్వరములునివర్తించు. సౌవర్చలవణము, త్రిఫలములు వీటి కషాయముతో సేవించిన విరేచనముగలుగు. లవంగము రసభస్మము వీటిని తమల పాకుయందునిచి సేవించినను నేలగుమ్ముడువేరు చూర్ణముతో సేవించినను వీర్యవృ ద్ధిని గలుగంజేయు. కరక్కాయ, ఓమము వీటిచూర్ణముతో సేవించిన వమనము సౌవర్చలవణము, మానిపసపు, కరక్కాయ, ఓమము వీటిచూర్ణముతో సేవించిన తత్కాల ఉదరపీడ, చతుర్వల్లీ, మోదుగవిత్తులు వీటిచూర్ణమునకు రెండింతలు బెల్లముచేర్చి దానితో సేవించిన క్రిమిరోగము, నల్లమందు, లవంగము, కరక్కాయ వీటికషాయముతో సేవించిన సమస్త అతిసారరోగములు, సౌవర్చలవణము, ఓమ ము వీటితో సేవించిన అగ్నిమాంద్యము యివినివర్తించు. తెప్పసత్తుతో సేవించిన ఆ కలిని గలుగంజేయుటయేగాక శరీరపుష్టిని సగాగలుగంజేయు.

శ్లో॥ పిత్తేశర్కరయామలేనసహసావాతేచకృష్ణాసమం। దద్యాచ్ఛ్లే
ష్మణిశృంగబేరసహితంజంబీరనీరంజ్వరే ॥ రక్తోద్గేమధునాప్ర
వాహరుధిరేస్యాన్మేఘనాదోదకే। దద్యాచ్చాథకృతాతిసార
వికృతౌరోగారిసంజ్ఞోరసః॥ ౭౭॥

తా॥ రసభస్మమును శర్కర, ఉసిరికెచూర్ణము వీటితో సేవించిన పిత్తరో గము, పిప్పలిచూర్ణముతో సేవించిన వాతరోగము, అల్లపురసముతో సేవించిన శ్లేష్మ రోగము, నిమ్మపండ్లరసముతో సేవించిన జ్వరము, తేనెతో సేవించిన రక్తజనితరో గము, చిఱ్ఱికూర రసముతో సేవించిన రక్తస్రావము (రక్తభేది) అతిసారము యివి నివర్తించు గాన యీరసభస్మము రోగారి యనబడును.

❋ రససిందూరానుపానములు. ❋

శ్లో॥ వాతేసక్షౌద్రపిప్పల్యపిచకఫరుజిత్ర్యూషణంసాగ్నిచూర్ణం।పిత్తే
తైలాసితేందూవ్రణవతిచవరాగుగ్గులుశ్చారుబద్ధే। చాతుర్జా
తేనపుష్టౌహరనయనఫలాశాల్మలీపుష్పవృత్తం। ...కింవాకాం
తాలలాటాభరణరసపతేస్స్యాదనూపానమేతత్॥ ౭౮॥

తా॥ రససిందూరమును తేనెతోగూడిన పిప్పలీచూర్ణముతో సేవించిన వాత రోగము, త్ర్యూషణములు చిత్రమూలపుచూర్ణము వీటిని నేకముగ ... దానితో సేవిం చిన కఫరోగము, శిలాజతుభస్మములో పచ్చకర్పూరముచేర్చి దానితో సేవించిన పిత్త రోగము, త్రిఫలములతో సేవించిన వ్రణరోగము, గుగ్గిలచూర్ణముతో సేవించిన మల బద్ధము యివిహరించు. చాతుర్జాతకముతోగాని త్రిఫలములతోగాని బూరుగ పుష్ప రసముతోగాని సేవించిన శరీరపుష్టిగలుగు. ఇట్టిరససిందూరమహిమకు పైజెప్పం బడిన అనుపానములు కళాంశముగూడ సమముగాదు; అనగా రససిందూరము మిగులశ్రేష్ఠమైనదని తాత్పర్యము.

❋ గ్రంధాతరే. ❋

శ్లో॥ పిప్పలీమధుసంయుక్తంవాతమేహనివారణం। సితోపలావరా
యుక్తంపిత్తమేహంవరాంగనే॥ భార్గీత్ర్యూషణమాక్షికః
కసనశ్వాసశూలనుత్। సితారాత్రిసమాయుక్తంరక్తదోషం
వినాశయేత్॥ కామలాపాండుమందాగ్నీన్వరాత్ర్యూషణయు
గ్జయేత్। యథావిష్ణుశ్రియాయుక్తోహృదిస్తోభక్తపాతకాన్॥
హృద్రోగంబద్ధకోష్ఠంచవహ్నిమాంద్యాదికాన్గదాన్। జయే
చ్చిత్రకపాంచాలీశివాసౌవర్చలాన్వితం॥ శిలాజతుసితైలాభిః
మూత్రకృచ్ఛ్రాన్తినుద్భవేత్। సౌవర్చలవరాయుక్తంరేచయే
న్నవయౌవనే॥ జాతీపత్రీలవంగాభూభంగాపిప్పలికుంకుమైః
కర్పూరేణచసంయుక్తంధాతువృద్ధికరంపరమ్॥ లవంగరుచ్య
కశివాయుక్తంసర్వజ్వరాపహమ్। ప్రియేభంగాజమోదా
భ్యాంభర్గీరోగప్రణాశనమ్॥ లవంగకుంకుమయుతేనాగవల్లీ
దళోద్భవే। వీటకేవాపికూశ్మాండచూర్ణేస్యాద్ధాతువర్ధనమ్॥
గుడపర్వటసంయుక్తంక్రిమీన్కోష్ఠగతాన్జయేత్। లవంగ
భంగాఫూగైశ్చసర్వాతీసారనుత్ప్రియే॥ దీప్యసౌవర్చలోపే
తంవహ్నిమాంద్యాపహంపరమ్। పౌష్టికేష్వమృతాసత్వసం
యుతంపుష్టికాత్మకమ్॥ వాతంమాక్షికపాంచాలీచూర్ణయుక్తం
వినిర్జయేత్। సితోపలాయుతంపిత్తంజయేదంబుజలోచనే॥ శి

కట్వగ్నియుతంహన్యాత్కఫరోగంసుదారుణం। అన్యాన్రోగాంజయేద్యుక్త్యాయథాయోగ్యానుపానకైః॥ పథ్యంపారదవత్సర్వంసేవయేద్వైవహారిన్స్మరన్। నవకంజవిశాలాక్షిప్రియేపీనపయోధరే॥ ౭౯॥

తా॥ రససింధూరమును పిప్పలిచూర్ణములో తేనెవైచి దానితో సేవించిన వాతమేహము, తెల్లచక్కెర త్రిఫలాచూర్ణము వీటితో సేవించిన పిత్తమేహము,గంటుభారంగి - త్రికటుకచూర్ణము - తేనె వీటితో సేవించిన కాస,శ్వాస,శూల,పసుపుచూర్ణము శర్కర వీటితో సేవించిన రక్తదోషము త్రిఫలములు త్రికటుకములు వీటిచూర్ణములను నేకముగజేసి దానితో సేవించిన కామిల, పాండువు, అగ్నిమాంద్యము, చిత్రమూలము పిప్పలి కరక సౌవర్చలవణము వీటిని నేకముగజేర్చి చూర్ణించి దానితో సేవించిన హృద్రోగము, బద్ధకోష్ఠము, అగ్నిమాంద్యము, శిలాజిత్తు శర్కర ఏలకులు వీటిచూర్ణముతో సేవించిన మూత్రకృచ్ఛ్రము వీటిని హరింపంజేయు. సౌవర్చలవణము త్రిఫలాచూర్ణము వీటితో సేవించిన విరేచనము, జాపత్రి లవంగములు, అభిని, గెంజాయి, పిప్పళ్లు, కుంకుమపువ్వు, పచ్చకర్పూరము, వీటితో సేవించిన, విశేషముగ ధాతువృద్ధి వీటిని గలుగంజేయు. లవంగములు,సౌవర్చలవణము కరక్కాయ వీటిచూర్ణముతో సేవించిన వాతాది సర్వజ్వరములు, గెంజాయి అజామోదము వీటితో సేవించిన ఛర్దిరోగము యువినివర్తించు. లవంగము కుంకుమపువ్వు వీటిని పైరససింధూరముతో చేర్చి తమలపాకుయందునిచి సేవించినను లేక కూష్మాండచూర్ణముతో సేవించినను విశేషముగ వీర్యవృద్ధిని గలుగంజేయు. పర్పాటకచూర్ణమును బెల్లములో కలిపి దానితో సేవించిన క్రిమిరోగము,లవంగములు గెంజాయి, అభిని వీటితో సేవించిన సర్వాతిసారములు, అజామోదము సౌవర్చలవణము వీటితో సేవించిన అగ్నిమాంద్యము, యువినివర్తించు. తిప్పసత్తుతో సేవించిన శరీరపుష్టినిగలుగంజేయు. పిప్పలిచూర్ణములో తేనెకలిపి దానితో సేవించిన వాతరోగము, కలకండతో సేవించిన పిత్తరోగము, త్రికటుకములు చిత్రమూలము వీటి చూర్ణములనుకలిపి దానితో సేవించిన దారుణమగు కఫరోగము యువినశించు ఈ రససింధూరమును యుక్తానుపానములతో సేవించిన “శ్రీమహాలక్ష్మీసమేత విష్ణుభక్తజనులయొక్క పాపములను నశింపజేయుచందంబున” సమస్తరోగములను బోకడచు. వికసించిన తామరపుష్పములవంటికండ్లను, గొప్పకుచములునుగల ఓ ప్రియనాయకీ!

రసభస్మమును సేవించునప్పుడు అందుకు ఏప్రకారము పథ్యాదిక్రమంబుల నుదహరింపంబడియున్నవో అదేప్రకారముగ రససింధూర సేవనయందును కూడనాచరింపవలయు.

❊ రసకర్పూరానుపానములు. ❊

శ్లో॥ వల్లంవల్లార్ధమానేనజీర్ణగుడసమందేయం। యథోచితానుపానేనసర్వకర్మసుయోజయేత్॥ దుగ్ధోదనంతుపథ్యందేయంచాస్మింశ్చతాంబూలం। హరతిసమస్తాన్రోగాన్కర్పూరాఖ్యోరసోనృణాం॥ ౮౦॥

తా॥ శుద్ధిచేయబడిన రసకర్పూరము, వల్లప్రమాణముగాని లేక అందులోసగముగాని పాతబెల్లముతో సేవింపవలయు. మఱియు తగుమైన అనుపానములతో సేవించి పాలన్నముభుజించి తాంబూలము విడముజేసిన సమస్తరోగములు నివర్తించు.

❊ గంధకానుపానములు. ❊

శ్లో॥ ఇత్థంవిశుద్ధస్త్రిఫలాజ్యభృంగమధ్వాస్వితశ్శాణమితోవలీఢః। గృధ్రాక్షితుల్యంకురుతేక్షియుగ్మంకరోతిరోగోజ్ఝితదీర్ఘమాయుః। శుద్ధంగంధంనిష్కమాత్రంసదుగ్ధంసేవ్యంమాసంశౌర్యవీర్యప్రవృద్ధ్యై।షణ్మాసాత్స్యాత్సర్వరోగప్రణాశోదివ్యాందృష్టిందీర్ఘమాయుస్స్వరూపం। మోచాఫలేనత్వగ్దోషంచిత్రకేణమహాబలం।ఆథరూషకపాయేణక్షయకాసాన్జయేద్భృశం। మందానలత్వంజయతిత్రిఫలాక్వాథసంయుతః। ఊర్ధ్వగాన్సకలాన్రోగాన్హంతిశీఘ్రంసుగంధకః॥ ౮౧॥

తా॥ శుద్ధగంధకభస్మమును త్రిఫలాచూర్ణము నెయ్యి గుంటగలగరరసము తేనె వీటిని నేకముగజేర్చి దానితో శాణప్రమాణము సేవించిన నేత్రములకు స్వచ్ఛతయు దృష్టి యువిగలుగుటయేగాక శరీరారోగ్యము, దీర్ఘాయుస్సు వీటినిసగాగలుగంజేయు. శుద్ధిజేసిన గంధకభస్మమును నిష్కప్రమాణము పాలతో నొకమాసము సేవించిన శౌర్యము బలము యువిగలుగు. ఆఱుమాసములు సేవించిన సమస్తరోగములు పోవుటయేగాక దివ్యదృష్టి దీర్ఘాయుస్సు సౌందర్యము యువిసగాగలుగు. అరటి

పండుతో సేవించిన త్వగ్దోషము, చిత్రమూలముతో సేవించిన మహాబలము అడ్డసరపు కషాయముతో సేవించిన క్షయ, కాస, త్రిఫలాకషాయముతో సేవించిన అగ్నిమాంద్యము, శరీరమునకు ఊర్ధ్వభాగమునందు గలుగు సమస్తరోగములు యివి శీఘ్రముగ నివర్తించు.

✻ హింగులానుపానములు. ✻

శ్లో॥ వామావశ్యకర స్తథామయహరస్సంమారితో హింగులః । కం
దర్పంత్రిసుగంధినాశుతను తేవహ్నింబలంసన్మతిం । తాంబూ
లేనసఖేసిహంతికసనంశ్వాసంసమస్తాన్ జ్వరాన్ । దేయో
న్యేషువిచార్యసద్గుణయుతైరోగేషువైద్యైర్ధియా॥ ౹౨॥

తా॥ హింగుళ (ఇంగిలీకము) భస్మము ఏలకలు, లవంగములు, ఆకుపత్రి వీటిని నేకముగజేసిన చూర్ణముతో సేవించిన సమస్తరోగములను నివర్తింపజేయుటయేగాక స్త్రీవశ్యకరత్వము, కామవృద్ధి, అగ్నిపుష్టి, బలము, సద్బుద్ధి వీటినిసగా గ్రలుగంజేయు. తమలపాకుతో సేవించిన కాస, శ్వాస, సమస్తజ్వరములు, యివి నివర్తించు. మఱియు, యితరవ్యాధులయందును చక్కగ యోచించి యుక్తానుపానములతో సేవింపజేసిన ఆవ్యాధులు నివర్తించు.

✻ అభ్రకానుపానములు. ✻

శ్లో॥ శుద్ధాభ్రంనసువల్లకద్వయమితంకృష్ణామధుభ్యాంయుతం । మే
హంశ్వాసవిషంచకుష్ఠమతులంవాతంచపిత్తంకఫం ॥ కాసక్షీణ
క్షతక్షయంగ్రహణికాంపాండుంభ్రమంకామిలాం । గుల్మా
ద్యంచతథానుపానవిధినామృత్యుంచజేజీయతే॥ ౹౩॥

తా॥ రెండువల్లములప్రమాణము అభ్రకభస్మమును తేనెలో చేర్చబడిన పిప్పలీచూర్ణముతో సేవించిన మేహరోగము, శ్వాస, విషము, కుష్ఠము, వాతము, పిత్తము, కఫము, కాస, క్షీణత్వము, గాయము, క్షయము, సంగ్రహణి, పాండువు, భ్రమ, కామిల, గుల్మము, యివి మొదలగు రోగములనుహరింపంజేయు. మఱియు దీనిని తగుమైన అనుపానములతో సేవించిన అపమృత్యుజయము సగాగలుగు.

✻ అన్యచ్చ. ✻

శ్లో॥ అభ్రకంచనిశాత్యక్తేపిప్పలీమధునాసహ । వింశతించప్రమేహా
ణాంనాశయేన్నాత్రసంశయః । అభ్రకంహేమసంయుక్తం

క్షయరోగవినాశనం । రౌప్యహేమాభ్రకంచైవధాతువృద్ధి
కరంపరం ॥ గోక్షీరశర్కరాయుక్తంపిత్తరోగవినాశనం।
శైలజంపిప్పలీచూర్ణమాక్షికైస్సర్వమేహహృత్ । అభయాగు
డసంయుక్తంవాతరక్తంనియచ్ఛతి। స్వర్ణయుక్తంక్షయంహం
తిధాతువృద్ధింకరోతిచ । రక్తపిత్తంనిహంత్యాశుచైలాశర్క
రయాసహ॥ ౹౪॥

తా॥ అభ్రకభస్మమును పిప్పలిచూర్ణములో తేనెవైచి దానితో ప్రాతఃకాలమునందు సేవించిన వింశతిప్రమేహములు, ఉమెత్తవిత్తులచూర్ణముతో సేవించిన క్షయరోగము యివి నివర్తించు. రౌప్యస్వర్ణభస్మములతో సేవించిన ధాతువృద్ధినిగలుగంజేయు. ఆవుపాలలో శర్కరవైచి దానితో సేవించిన పిత్తరోగము, శిలాజితుభస్మము, పిప్పలీచూర్ణము, తేనె వీటితో సేవించిన సర్వమేహములు, కరకచూర్ణము బెల్లము వీటితో సేవించిన వాతరక్తము యుపహరించు. స్వర్ణభస్మముతో సేవించిన క్షయరోగము తొలగుటయేగాక ధాతువృద్ధి సగాగలుగు. ఏలకచూర్ణము శర్కర వీటితో సేవించిన రక్తపిత్తము నివర్తించు.

✻ అన్యచ్చ. ✻

శ్లో॥ సితామృతాసత్వయుతంమేహంనాశయతేధ్రువం । వరామధు
ఘృతైస్సాకంవీర్యకృన్నేత్రరోగహృత్ ॥ ఏలాగోక్షురభూధా
త్రీశర్కరాసహితంతథా । గోదుగ్ధేనయుతంహంతిమూత్ర
కృఛ్రంప్రమేహకం । త్రిసుగంధవరావ్యోషశర్కరానాగకే
సరం।మాక్షికేణనిహంత్యాశుపాండురోగంక్షయంజ్వరం॥౹౫॥

తా॥ అభ్రకభస్మమును తిప్పసత్తు చక్కెరవీటితో చేర్చి సేవించిన మేహరోగము నివర్తించు. త్రిఫలములు, తేనె నెయ్యి వీటితో చేర్చి సేవించిన నేత్రరోగమును పోగొట్టుటయేగాక వీర్యవృద్ధి కరముగనుండు. ఏలకులచూర్ణము, పల్లేరురసము, నేలఉసిరిక, శర్కర, పాలు, వీటిని నేకముగజేర్చి దానితో సేవించిన మూత్రకృచ్ఛ్రము, ప్రమేహము వీటినినశింపంజేయు. త్రిజాతకములు, త్రిఫలములు, త్రికటుకములు నాగకేసరములు వీటిచూర్ణములో శర్కర, తేనెకలిపి దానితో సేవించిన పాండువు, క్షయరోగము, జ్వరము యివి నివర్తించు.

* అన్యచ్చ. *

శ్లో॥ వల్లంవ్యోషసమన్వితంఘృతయుతంవల్లోన్మితంసేవితం। దివ్యాభ్రంక్షయపాండుసంగ్రహణికాశూలంచకుష్ఠామయం। సర్వంశ్వాసగదంప్రమేహమరుచింకాసామయందుర్ధరం।మందాగ్నింజఠరవ్యథాంపరిహరేచ్ఛోషామయాన్నిశ్చితం॥ ౮౬॥

తా॥ వాయువిడంగములు, త్రికటుకములు, నెయ్యి, వీటితో వల్లప్రమాణము అభ్రకభస్మమును చేర్చి సేవించిన క్షయము, పాండురోగము, సంగ్రహణి, శూల, కుష్ఠువు, సమస్తశ్వాసలు, ప్రమేహము, అరుచి, కాస, మిగులకాస, అగ్నిమాంద్యము, కడుపునొప్పి, శోష వీటినినిశ్చయముగ నివర్తింపంజేయు.

* హరితాళానుపానములు. *

శ్లో॥ అనుపానాన్యనేకానియథాయోగంప్రయోజయేత్ । గుడూచ్యాదికషాయేణగదానేతాన్వ్యపోహతి ॥ సోపద్రవంవాతరక్తంకుష్ఠాన్యష్టాదశాపివా । సర్వరక్తవికారేషు దేయమామ్రహరిద్రయా । సుహాలాహలజీరాభ్యామపస్మారహరంపరం। సముద్రఫలయోగేనజలోదరవినాశనః ॥ దేవదాలీరసైర్యుక్తంభగంధరహరంపరం। ఫిరంగదోషజంరోగంజాతంహంతిసునుస్తరం॥మంజిష్ఠాదికషాయేణకుష్ఠమష్టాదశంహరేత్ । త్రిఫలాశర్కరాయుక్తపాండురోగంజయిత్యసౌ। శుంఠీచూర్ణయుతంహన్యాదామవాతంసుదుర్జయం । స్వావర్ణభస్మయోగేనరక్తపిత్తవికారనుత్ ॥తండులీయరసైస్సాకంజ్వరమష్టవిధంజయేత్। ఏవంసర్వేషురోగేషుస్వబుధ్యాకల్పయేద్భిషక్॥ ౮౭॥

తా॥ హరితాళభస్మమును ఆయారోగములకు తగుమైన అనుపానములతో సేవించవలయును. గుడూచ్యాదికషాయముతో సేవించిన వాతరక్తము, అష్టాదశకుష్ఠువులు యివినివర్తించు. మామిడిపట్టచూర్ణము, పసుపుచూర్ణము. వీటితో సేవించిన సర్వరక్తదోషములు నివర్తించు. అతివస, జీలకర్ర వీటిచూర్ణముతో సేవించిన అపస్మారము, సముద్రఫలముతో సేవించిన జలోదరము, దేవదాళిరసముతో సేవించిన భగందరరోగము, ఫిరంగరోగము యివినశించు. మంజిష్ఠాదికషాయతో సేవించిన అష్టాదశకుష్ఠువులు, త్రిఫలచూర్ణము శర్కర వీటితో సేవించిన పాండు

రోగము, శొంఠిచూర్ణముతో సేవించిన ఆమవాతరోగము, స్వర్ణభస్మముతో సేవించిన రక్తపిత్తము, చిర్రికూరరసముతో సేవించిన అష్టవిధజ్వరములు యివిహరించు. ఈప్రకారముగ బుద్ధిమంతుడగు వైద్యుడు అనుపానములను ఆలోచించి ప్రయోగింపవలయు.

* మనశ్శిలానుపానములు. *

శ్లో॥ మనశ్శిలాసుమాక్షికేణశుక్రమాశుపిచ్చిటంనిహన్తివాసరాంధిమామయంసఖేనసంశయః। కణామరీచచూర్ణసంయుతాశిలాంబునాంజితాత్రిదోషజంజ్వరంవ్యథాశ్చభూతసంనివేశజాం ॥ దధ్యంబునాహన్తితథార్బుదం శిలాశ్వాసంచభాంగ్జీకటుభద్రసంయుతా । వాసారసవ్యోషయుతాజయేచ్ఛిలాకాసంబలాసంకనకేనవైవిషం॥ ౮౮॥

తా॥ శుద్ధిజేయబడిన మనశ్శిలను తేనెలోచాది నేత్రమునకంజనమిడిన కంటిపూలు, పిచ్చిటమను నేత్రరోగము, తిమిరరోగము యివి నిస్సందేహముగనివర్తించు. మనశ్శిలను నీళ్లయందుచాది అందు పిప్పలి మిరియాలు వీటిచూర్ణమును చేర్చి అంజనమిడిన త్రిదోషజనిత జ్వరము (సన్నిపాతము) భూతబాధ యివినివర్తించు. మనశ్శిలను పెరుగుమీది తేటతో సేవించిన అర్బుదరోగము, భారంగి అల్లము వీటికషాయముతో సేవించిన శ్వాస, అడ్డసరపురసము త్రికటుకములు వీటితో సేవించిన కాస,బలాసరోగము, ఉమ్మెత్తవిత్తుల చూర్ణముతో సేవించిన విషము వీటిని హరింపంజేయు.

* గ్రంథాంతరే. *

శ్లో॥ పిప్పలీనింబఫలాభ్యాంశిలావిమర్ద్యాసుకేరివాల్లరసైః । గుటికాజ్వరామయఘ్నీత్రిదోషభూతజ్వరంనిహంత్యేవ ॥ శిలాయాద్విగుణంశంఖమర్ధంమారీచకంరజః । సైంధవంస్యాచ్చతుర్థాంశకిచూర్ణంనేత్రగదాపహం ॥ శుక్రంతిమిరకంహంతిమాక్షికేనచపిచ్చటం।అర్బుదందధితోయేనకంజాక్షిప్రమదోత్తమే॥ కణామరిచసంయుక్తాశిలాపిష్టాంబునాంజితా। భూతావేశహరానేత్రేసన్నిపాతజ్వరాపహా ॥ భార్గీవిశ్వాన్వితంశ్వాసంవిషం

స్వర్ణసమన్వితం। వాసకస్వరసవ్యోషైః కఫంకాసంజయేచ్ఛిలా॥
శ్రీశైలార్జునకాసీసగృహధూమాబ్దసర్జకైః। సరోధరోచనైర్లే
పఃసర్షపస్నేహసంయుతః॥ కిలాసంకిటిభందద్రుంకుష్ఠంపా
మాంభగందరం। ఇంద్రలుప్తమథార్శాంసిహన్యాదేవన్నృణా
మియమ్॥ ౭౯॥

తా॥ పిప్పళ్లు నిమ్మపండ్లరసము వీనిచేశుద్ధిజేయబడిన మనశ్శిలను సు కేరివాల రసములోమర్దించి సెనగగింజంతగుటికలుచేసి దానినిసేవించిన జ్వరములు, సన్నిపాతజ్వరములు, భూతజ్వరము, శుద్ధమనశ్శిల (౧) భాగము, శంఖభస్మము (౨) భాగములు, మనశ్శిల కర్ధభాగము మిరియాలచూర్ణము, మిరియాల చూర్ణమున కర్థభాగము సైంధవలవణము, వీటినన్నిటిని మెత్తగచూర్ణించి నేకముగజేర్చి దానిని తేనెలోకలిపి కండ్లకంజనమిడిన శుక్రరోగము, తిమిరరోగము, పిచ్చటము అను నేత్రరోగములు, మఱియు పెరుగుమీంది తేటలో పైచూర్ణమునుకలిపి అంజనమిడిన అర్బుదరోగము, పిప్పళ్లు మిరియాలు శుద్ధిజేసిన మనశ్శిల వీటిని సమముగజేర్చి దానిని వుదకములోనూరి కండ్లకంజనమిడిన భూతపీడ, సన్నిపాతజ్వరము, గంటుభారంగి శొంఠి వీటిచూర్ణముల నేకముగజేర్చి దానితో సేవించిన శ్వాసరోగము, స్వర్ణభస్మముతో సేవించిన విషపీడ, అడ్డసరపురసములో త్రికటుకచూర్ణముచేర్చి దానితో సేవించిన కఫము, కాసరోగము, వీటినినశింపంజేయు. మఱియు మణిశిలా ఫలకులు, మద్దిచెక్క, కాసీసము, కరుధూపము, తుంగముస్తెలు, వేగిసపట్ట, లొద్దుగచెక్క, గోరోచనము వీటినన్నిటిని చూర్ణించి ఆవనూనెలోకలిపి లేపనజేసిన కిలాసరోగము, కిటిభము, దద్రుకుష్ఠము, దురద, భగందరము, ఇంద్రలుప్తము, అర్శస్సు వీటినినివారింపంజేయు.

❊ సౌవీరానుపానములు. ❊

శ్లో॥ నీలాంజనంశుంఠ్యాభయాగుడైఃకఫంపిత్తంనిహంత్యాజ్యసితా
యుతంధ్రువం। వాయుంకణావిశ్వమరీచమాక్షికైర్దేయంధి
యాన్యేషుగదేషుపండితైః॥ ౮౦॥

తా॥ సౌవీరమును, శొంఠి, కరక్కాయ, బెల్లము వీటితోసేవించిన కఫము, నెయ్యి, శర్కర వీటితోసేవించిన పిత్తము, పిప్పలి శొంఠి మిరియాలు తేనె వీటితోసేవించిన వాతము వీటినినశింపంజేయు. మఱియు పండితుడు యితరరోగముల యందు తగుపైన అనుపానములతో దీనినిసేవింపజేసిన ఆయారోగములునివర్తించు.

❊ ఖర్పరానుపానములు. ❊

శ్లో॥ తద్భస్మమృతకాంతేనసమేనసహయోజయేత్। అష్టగుంజామి
తంచూర్ణంత్రిఫలాక్వాథసంయుతం। కాంతపాత్రస్థితంరా
త్రౌతిలజప్రతివాపకం। నిషేవితంనిహన్త్యాశుమధుమేహమపి
ధ్రువం। పిత్తక్షయంచపాండుంచశ్వయథుంగుల్మమేవచ। రక్త
గుల్మంచనారీణాంప్రదరంసోమరోగకం। యోనిరోగానుశే
షాంశ్చవిషమాంశ్చజ్వరానపి। రజయక్ష్మాణంచశ్వాసంచహిధ్మి
న్యాంచవిశేషతః॥ ౮౧॥

తా॥ ఖర్పరభస్మము, కాంతభస్మము వీటిని సమముగచేర్చి (౪) గురిగింజలప్రమాణము త్రిఫలాకషాయమునందువైచి దానిని లోహపాత్రయందొకరాత్రియునిచి మరుదినము ప్రాతఃకాలమునందు సేవించిన మధుమేహము, పిత్తక్షయరోగము పాండురోగము, శోఫ, గుల్మరోగము, స్త్రీలకుజనించెడు రక్తగుల్మము, ప్రదరరోగము, సోమరోగము, సమస్తయోనిరోగములు, విషమజ్వరములు రజయక్ష్మ శ్వాస, ఎక్కిళ్లు వీటినిబోకడచు.

❊ వజ్రభస్మానుపానములు. ❊

శ్లో॥ కుష్ఠేఖాదిరత్వక్క్వథాపవనజాసృక్శృంగబేరంమధుదేయంకా
సబలాసశ్వాసవికృతౌవాసోషణాత్వకటూణా॥ పిత్తేదాహసి
తాసమంజ్వరగణేచ్ఛిన్నాజలేతిక్తకేవజ్రంమారితమక్తభస్మ
గదహృద్యోజ్యంభిషక్ యుక్తిభిః॥ ౮౨॥

తా॥ వజ్రభస్మమును చంద్రపట్టకషాయముతోసేవించిన కుష్ఠరోగము, చర్మరోగము, అల్లపురసములో తేనెవైచి దానితోసేవించిన వాతరక్తము, త్రికటుకములు, లవంగములు, ఓమము, అడ్డసరము వీటికషాయముతోసేవించిన కాస, శ్వాస బలాస, శర్కరతోసేవించిన పిత్తము, తాపము, తిప్పతీగ, నేలవేము వీటికషాయముతోసేవించిన సమస్తజ్వరములు యివినివర్తించు. మఱియు బుద్ధిమంతుడగు వైద్యుడు తనబుద్ధిచాతుర్యముచేత యోచించి తగుపాటి అనుపానములతో నిప్పించిన సర్వరోగములు నివర్తించు.

❊ వైక్రాంతానుపానములు. ❊

శ్లో॥ భస్మత్వం సముపాగతో వికృతకో హేమాన్నపృతేనాన్వితః। పా
దాంశేన కలాజ్యవల్లసహితో గుంజోన్మితస్సేవితః। యక్ష్మాణం
జ్వరణంచ పాండుగుదజం శ్వాసంచ। కాసామయం దృష్టాం వైగ్ర
హణీం మురక్షతముఖాన్ రోగాన్ జయేద్దేహకృత్॥ ౯౩॥

తా॥ వైక్రాంతభస్మము (౧) గురిగింజ ప్రమాణము, కాలుగురిగింజయెత్తు స్వర్ణభస్మము వీటిని (౩) గురిగింజలయెత్తు పాతనేతిలో కలిపి సేవించిన క్షయరోగము, జ్వరము, పాండురోగము, గుదరోగము, శ్వాస, కాస, క్రూరమగు సంగ్రహణి ఉరక్షతము వీటిని నివర్తింపంజేయుటయేగాక శరీరపుష్టిని సగాగలుగంజేయు.

❊ నీలవైక్రాంతభస్మానుపానములు. ❊

శ్లో॥ సూతభస్మార్ధసంయుక్తం నీలవైక్రాంతభస్మకం । మృతాభ్రి
కంతదుభయోస్తులితం పరిమర్దితం॥ క్షౌద్రాజ్యసంయుతం ప్రా
తర్గుంజామాత్రం నిషేవితం। నిహంతి సకలాన్ రోగాన్ దుర్జయా
నన్యభేషజైః । త్రిసప్తదివసైన్నౄణాం గంగాంభ ఇవ పాతకం॥

తా॥ రసభస్మము (౧) భాగము, నీలవైక్రాంతభస్మము ౪ భాగము, యీరెంటికి సమము అభ్రకభస్మము వీటిని నేకముగజేర్చి చక్కగమర్దించి అందు తేనె నెయ్యి వీటినివైచి కలిపి ఒకగురిగింజయెత్తు (౨౧) దినములపర్యంతము, ప్రతిదినము ప్రాతఃకాలమునందు సేవించిన గంగోదకము పాపములనశింపంజేయు చందంబున అసాధ్యములగు సర్వరోగములను నివర్తింపంజేయు.

❊ ప్రవాళభస్మానుపానములు. ❊

శ్లో॥ ప్రవాళభస్మ మాక్షికేణ మాగధీయుతేన వై నిహంతి మారుతం కో
ష్ఠగం జ్వరం పురాతనం । జయేత్సుపక్వవారుణీఫలేన శుక్రసంక్ష
యం దదాతి పుష్టిమాశు శర్కరాజ్యసంయుతం నృణాం ॥ సితా
పయోయుతం నిహంతి పిత్తమాశు దారుణం సఖేసుశాలిజైర్హిమై
స్సమూత్రకృచ్ఛ్రిమామయం । చికిత్సకైర్విచార్య దేయమామ
యేషు వైధియాఖిలేష్వనేకతంత్రసమ్మతేన మత్ప్రకీర్తితం॥

తా॥ ప్రవాళ (పవడము) భస్మమును, పిప్పలిచూర్ణము, తేనె వీటినికలిపి దానితో సేవించిన కోష్ఠగతవాతము, పురాణజ్వరము, పాపర (వెర్రిపుచ్చ) పండురసముతో సేవించిన ధాతుక్షయము వీటిని నశింపంజేయు. శర్కర, నెయ్యి వీటితో సేవించిన శరీరపుష్టినిగలుగంజేయు. పాలు శర్కర వీటితో సేవించిన దారుణమగు పిత్తరోగము, చల్లని కడుగునీళ్లతో సేవించిన మూత్రరోగము వీటినిబోకడచు. మఱియు వైద్యుడు ఆయారోగములయందు అనుపానములను బుద్ధిచేత నూహించి సేవింపజేసిన యవి నివర్తించు.

రసోపరసాద్యౌషధములకన్నిటికిని కొన్నిరోగముల యందనుపానములు.

శ్లో॥ శూలే హింగుఘృతాన్వితం మధుయుతా కృష్ణా పురాణజ్వరే। వా
తే సాజ్యరసోనకః శ్వసనకే క్షౌద్రాన్వితం త్ర్యూషణం। శీతే వ్యాల
లతాదళం సమరిచం మేహే వరా సోపలా। దోషాణాం త్రితయేఽ
నుపానముచితం సక్షౌద్రమార్ద్రోద్భికం॥ ౯౬॥

తా॥ సమస్తరసోపరసములు మొదలైన ఔషధములకు సామాన్యముగ కొన్నిరోగములయందు అనుపానములను చెప్పుచున్నాను. రసోపరసాద్యౌషధములకు, శూలరోగమునందు నేతితో చేర్చబడిన యింగువ, పురాణజ్వరమునందు పిప్పలీచూర్ణముతో చేర్చబడిన తేనె వాతరోగమునందు నేతితో చేర్చబడిన ఉల్లి, కాసరోగమునందు తేనెతోగూడిన త్రికటుకచూర్ణము శీతరోగమునందు తమలపాకునందుంచబడిన మిరియాలు, మేహరోగమునందు త్రిఫలములతో చేర్చబడిన ఇరుగుడురసము త్రిదోషములందు తేనెతో చేర్చబడిన అల్లపురసము యివి అనుపానములని యెఱుంగవలయు.

శ్లో॥ ఘనపర్పటకం జ్వరే గ్రహణ్యాం మథితం హేమగరేవమీషులా
జాః । కుటజోఽతిసృతే వృషోఽస్రపిత్తే గుదకీలేష్వనలః క్రి
మౌ కృమిఘ్నః॥ ౯౭॥

తా॥ జ్వరమునందు తుంగముస్తెలు, పర్పాటకము, గ్రహణిరోగమునందు మజ్జిగ విషరోగమునందు ఉమ్మెత్తవిత్తులు, వాంతిరోగమునందు పేలాలు, అతిసారమునందు కొడిసెవిత్తులు, రక్తపిత్తమునందు అడ్డసరము, మూలవ్యాధియందు చిత్రమూలము, క్రిమిరోగమునందు వాయువిడంగములు యిటు రసోపరసాదులకు చెప్పంబడిన రోగములయందనుపానములని తెలియవలయు.

❋ విషానుపానములు. ❋

శ్లో॥ శిఖికరికరసోపేతంవిషమజ్వరజిద్విషం। విషయష్ట్యాహ్వాయం
రాస్నాసేవ్యముత్పలకందకం। తండులోదకపీతానిరక్తపిత్త
స్యభేషజం। రాస్నావిడంగత్రిఫలాదేవదారుకటుత్రయం।పద్మ
కంక్షౌద్రమమృతావిషంచశ్వాసకాసజిత్। సితారసవిషక్షీర
ప్రవాళమధుభిఃకృతా। వాంతింనిహంతిగుటికామనుజానాంన
సంశయః। మధుమద్యానిశాకేణుసైంధవైఃకుటత్వగ్యుతం।చ్య
వనప్రాశనోపేతంవిషంక్షపయతిక్షయం॥ ౧౦॥

తా॥ విషమును, శుద్ధమైలుతుత్థభస్మము పారదభస్మము వీటితోసేవించిన విషమజ్వరము, విషయష్టి సన్నరాస్నము, కలువగడ్డ, బియ్యపుకడుగునీళ్లు వీటితోసేవించిన రక్తపిత్తము, సన్నరాస్నము, వాయువిడంగములు, త్రిఫలములు, దేవదారు, త్రికటుకములు, తామరగడ్డ, తేనె, తిప్పసత్తు వీటితోసేవించిన శ్వాసకాసలు, శర్కర, శుద్ధపారదభస్మము అతివస, పాలు, పగడభస్మము, తేనె వీటిని నేకముగజేసి గుటికలుజేసి సేవించిన వాంతి రోగము, మ్రానిపసపు, పర్పాటకము సైంధవలవణము, దుందిలపుచెట్టుపట్ట, వీటిచూర్ణములను తేనె, మద్యము వీటితోచేర్చి దానితోసేవించిన క్షయరోగము నివర్తించు.

శ్లో॥ విజయాపిప్పలీమూలంపిప్పలీద్వయచిత్రకైః। పుష్కరాహ్వాసతీ
ద్రాక్షాయవానీక్షారదీప్యకైః॥ సితాయష్టిద్విబృహతీసైంధవైః
పాఠికైఃపచేత్। సవిషార్ధపలైఃప్రస్థంఘృతాత్కంజీర్ణభుక్పిబే
త్॥దుర్నామమేహగుల్మార్శఃతిమిరకృమిపాండుకాః। గలగ్ర
హగ్రహోన్మాదకుష్ఠానిచనియచ్ఛతి॥ ముస్తావత్సకపాఠా
గ్నివ్యోషప్రతివిషావిషం। ధాతకీమోచనిర్యాసంచూతాస్థి
గ్రహణీహరం। కృచ్ఛ్రఘ్నావిషపథ్యాగ్నిదంతిద్రాక్షావిషా
వృషాః॥ శిలాజితువిషంత్ర్యూషముదావర్తాశ్మరీహరం॥ ౧౧॥

తా॥ విషమును, కరక్కాయ, మోడి, పిప్పలి, గజపిప్పలి, చిత్రమూలము, పుష్కరమూలము కచోరములు, ద్రాక్ష, యవక్షారము, ఓమము, శర్కర, యష్టిమధుకము, ములక, వాకుడు, సైంధవలవణము, చంగల్వకోష్టు ౪ పలము వసనాభి వీటినిచేర్చివండి నీడనుయెండించి పిదపచూర్ణించి నేతిలోవైచి నాలుగుమాసములుంచి పిదప దానిని ప్రతినిత్యముసేవించిన, దుర్నామరోగము, మేహము, గుల్మము, అర్శస్సు, అతిసారము, క్రిమి, పాండువు, గళగ్రహము, ఉన్మాదము, కుష్ఠువు వీటిని నివర్తింపజేయు. తుంగముస్తెలు, కొడిశవిత్తులు, విషబొద్ది, చిత్రమూలము, త్రికటుకములు, అతివస, వసనాభి, ఆరె, బూరుగబంక, మామిడిపప్పు వీటికషాయముతోసేవించిన గ్రహణిరోగము, వసనాభి, కరక్కాయ, చిత్రమూలము, దంతివిత్తులు, ద్రాక్ష, అతివస, అడ్డరసము, వీటికషాయముతోసేవించిన మూత్రకృచ్ఛ్రము, శిలాజతుభస్మము, వసనాభి, త్రికటుకములు వీటికషాయముతోసేవించిన ఉదావర్తము, అర్శస్సు వీటినిహరింపజేయు.

శ్లో॥ గోమూత్రక్షారసింధూత్థవిషపాషాణభేదకం। వజ్రవద్దార
యత్యేతదేకతఃపీతమశ్మరీం। త్రిఫలాసర్జికాక్షారైర్విషంగుల్మ
ప్రభేదనం। పిప్పలీపిప్పలీమూలంవిషంశూలహరంపరం। విషం
ద్రవంతిమధుకద్రాక్షారాస్నాసటీకణాః॥ విషవేల్లమిశిక్షీరం
గుల్మప్లీహానిబర్హణం। ప్లీహోదరఘ్నంపయసాశతాహ్వాకృమి
జిద్విషం। వాయసీమూలక్వాథేనపీతంకుష్ఠహరంవిషం॥ వసు
సారాజవృక్షత్వక్త్రాయంతీవాకుచీబలాత్। ప్లీహఘ్నంవా
కుచాయాంచవిషంక్వాథేనకుష్ఠజిత్। అవల్గుజైలాకజయావిడ
క్షారద్వయంవిషం। లేపస్సైంధవఃపిష్టోవారిణాకుష్ఠనాశనః॥

తా॥ విషమును గోమూత్రము, యవక్షారము, సైంధవలవణము, క్రొమ్మనగ్రోవి వీటికషాయముతోసేవించిన వజ్రాయుధము పర్వతముభేదించుచందంబున అశ్మరీరోగమును త్రిఫలచూర్ణము, సర్జక్షారము వీటిలోసేవించిన గుల్మరోగమును, పిప్పలి, మోడి వీటికషాయముతోసేవించిన శూలరోగమును, ఎలికచెవియాకు, యష్టిమధుకము, ద్రాక్ష, సన్నరాస్న, కచోరములు, వసనాభి, వాయువిడంగములు, సదాప, వీటికషాయములో పాలుబోసి దానితోసేవించిన గుల్మ, ప్లీహరోగములనునశించు. పాలతోసేవించిన ప్లీహము, ఉదరరోగము, వీటిని నివర్తింపజేయు. సదాపవిత్తులకషాయముతోసేవించిన కృమిరోగము, కాచాకురసముతోసేవించిన కుష్ఠరోగము, రేలపట్ట, కలుగ్రానుగ, కారుగత్స, వీటిచూర్ణమును పాలలోవైచి దానితోసేవించిన ప్లీహరోగము, కారుగత్సకషాయముతోసేవించిన కుష్ఠరోగము.


క్రాలుపట్టు, ఏలకులు, కరక్కాయ, వాయువిడంగములు, సర్జక్షారము, యవక్షారము సైంధవలవణము వీటిని ఉదకముతో నూరి శరీరమునకు లేపనము జేసిన కుష్ఠరోగము వీటినిబోకడచు.

శ్లో॥ ఏరండతైలత్రిఫలాగోమూత్రంచిత్రకంవిషం । సర్పిషాసహితం
పీతంవాతార్తత్వమపోహతి ॥ స్వరసంబీజపూరస్యవచాబ్రా
హ్మీరసంఘృతం ॥ వంధ్యాపిబతిసవిషంసుపుత్రైఃపరివార్యతే ।
వీరాలాంగలికీదంతీవిషపాషాణభేదకైః । ప్రయోజ్యమూఢగ
ర్భాణాంప్రలేపోగర్భమోచనః । దేవదారువిషంసర్పిర్గోమూ
త్రంకంటకారికా । వచావాస్థలనంహన్తిబుద్ధేశ్చాపరివర్ధనం।
విషంసర్పిస్సితాక్షౌద్రంతిమిరాపహమంజనం । విషంచైకమజా
క్షీరకల్పితంఘృతధూపితం । విషంధాత్రీఫలరసైరసకృత్పరివాసి
తం। అంజనంశంఖసహితంప్రగాఢంతిమిరంజయేత్ ।విషమింద్రా
యుధంస్తన్యేఘృష్టంకాచభిదంజనం । బీజపూరరసైర్ఘృష్టం
విషంతద్వత్సితాన్వితం। విషంమాగధికాద్వేచనిషాకాచఘ్నమం
జనం ।శుక్లార్మంచవిషంకృష్ణాయుక్తంగోమూత్రభావితం।భ
ల్లాతకాగ్నిశమ్యాకవిషైర్వామూత్రపేషితైః। లేపోవిచర్చికాద
ద్రురసికాకిటిభాపహః॥ ఖర్జికాక్షారసింధూత్థశుక్తశుక్తవరంవి
షం। కర్ణయోఃపూరణంతీవ్రకర్ణశూలనిబర్హణం। ప్రపౌండరీక
మంజిష్ఠావిషతిందుసముద్భవైః । నిహంతిసాధితంతైలంగండూ
షేణముఖామయాన్। శాలాఖదిరకంకోలజాతీకర్పూరచందనైః।
ఓలాబ్దవాలైర్ద్విగుణవిషైస్సారాంబుపేషితైః।సమూత్రవటికా
క్లుప్తాఘృతైర్ఘ్నంతిముఖామయాన్। కటుతైలంవిషంనస్యంపలి
తారుంషికాపహం ॥ గుంజాటంకణశిగ్రుమూలరజనీసంపాక
భల్లాతక। స్నుహ్యర్కాగ్నికరంజసైంధవవచాకుష్ఠాభయాలాం
గలీ। వర్షాభూషడభూశిరీషపరణవ్యోషాశ్వమారోవిషం। గో
మూత్రంశమయేద్విలుప్తమపచీంగ్రంథ్యర్బుదేశ్లీపదాన్॥౧౦౧॥

తా॥ విషమును చిత్రామూలము గోమూత్రము నెయ్యి వీటిని నేకముగ జేర్చి అందు త్రిఫలములు చిత్రమూలము వీటిచూర్ణములనువైచి దానితో సేవించిన వాత రోగమునివర్తించు. బ్రాహ్మీరసము, నెయ్యి వీటియందు వసచూర్ణమునువైచి దానితో సేవించిన వంధ్యత్వమునివర్తించు. గజనిమ్మ తరిగొట్టు దంతి వసనాభి బ్రాహ్మనగ్రోవి వీటినన్నిటిని నేకముగ వుదకముతో నూరి గర్భమునకు లేపనము జేసిన మూఢగర్భవిమోచనమగలుగు. దేవదారు వసనాభి వస వీటిచూర్ణమును నెయ్యి, గోమూత్రము వీటినిచేర్చి దానియందువైచి దానితో సేవించిన నత్తిరోగము నివర్తించుటయేగాక బుద్ధి వృద్ధి సగాగలుగు. నెయ్యి తేనె శర్కర వీటితో చేర్చి అంజనమిడినగాని లేక నెయ్యి మేకపాలు వీటితో అంజనమిడినగాని తిమిర రోగము నివర్తించు. శంఖభస్మము, విషము వీటిని ఉసిరికరసముతో అనేకమార్లు భావనచేసి నేత్రముల కంజనమిడిన గాఢమైన తిమిరరోగమునశించు. వజ్రభస్మము చనుబాలు, నెయ్యి వీటిని నేకముగకలిపి అంజనమిడిన గాని లేక మాదీఫలరసము, శర్కర, విషము, వీటిని నేకముగజేర్చి రంగరించి అంజనమిడిన గాని కాచమనే నేత్రరోగము నివర్తించు. పిప్పలి, గజపిప్పలి, వీటిచూర్ణమును తెల్లతామరపువ్వు రసముతోకలిపి అందువిషమునుచేర్చి నేత్రముల కంజనమిడిన కాచరోగము నివర్తించు. పిప్పలీ, విషము వీటిని గోమూత్రములో భావనచేసి అంజనమిడిన శుక్లార్మమనే నేత్రరోగము నివర్తించు. జీడి, చిత్రమూలము, రేల, విషము వీటిని గోమూత్రముతో నూరి శరీరమునకు లేపనముజేసికొనిన గజ్జి, దద్రువ రసికా, కిటిభ అనుకుష్ఠరోగములు యివి నివర్తించు. సర్జక్షారము, సైంధవలవణము, త్రిఫలములు, విషము, వీటిని పులికల్లులో వైచి చెవులయందుపోసిన కర్ణశూల నివర్తియగు. ప్రపౌండరీకమనే గ్రంథ్యము, మంజిష్ఠ, విషము, తుమికి, వీటినినూనెయందువైచి తైలపక్వముగకాచి దానిని పుక్కిలించిన ముఖరోగము నివర్తించు. ఏపి, చంద్ర, తక్కోలాలు, జాజికాయ, పచ్చకర్పూరము, శ్రీగంధము, బోళము, అబ్దవాలము యివి ప్రత్యేకముగ (౧) భాగము. (౨) భాగములు విషము. వీటిని సంబరేణురసము, గోమూత్రము వీటితోనూరి వటుకములుచేసి నేతితోసేవించిన ముఖరోగములన్నియు నివర్తించు. కటుకరోహిణి, విషము వీటిని మంచినూనెలో వైచి కాచి నస్యము

జేసిన పలికా, ఆరుంషికా అను నీరోగము ఖనశించు. గురుగింజ, వెలిగారము, మునగవేరు కోరిందపట్ట రేలపట్ట జీడి ఆకుజెముడు జిల్లేడు చిత్రమూలము వ్యాఘ్రినఖమనే గ్రంథద్రవ్యము సైంధవలవణము వస చంగల్వకోష్టు కరక్కాయ నీరు పిప్పలి గలిజేరు ఉత్తరేణి దిరిశనము త్రికటుకములు గన్నేరు విషము వీటిచూర్ణము నుగోమూత్రముతో నూరి లేపముజేసిన అపచిరోగము గ్రంధిరోగము అర్బుదరోగము శ్లీపదరోగము యివి శాంతించును.

గద్య॥ ఇతి శ్రీమదాంధ్రభాషానువాదభూషితే అనుపానరత్నాకరే
సప్తధాతూపధాతు పారదాది రసోపరసానాం
విషస్య చానుపాన వివేకకథనన్నామ
తృతీయ స్తరంగః.



శ్రీరస్తు.

శ్రీమద్ధన్వంతరయేనమః-

ఆంధ్ర తాత్పర్య సహిత

అనుపానరత్నాకరము

చతుర్థస్తరంగము.

❋ సప్తధాతు శోధన. ❋

శ్లో॥ స్వర్ణ తారారతామ్రాణాంపత్రాణ్యగ్నౌప్రతాపయేత్ । నిషి
క్తేత్తప్తతప్తాని తైలేతక్రేచకాంజికే । గోమూత్రేచకులుత్థా
నాంకషాయేచత్రిధాత్రిధా । ఏవంస్వర్ణాదిలోహానాంవిశుద్ధి
స్సంప్రజాయతే॥ ౧౦౨॥

తా॥ బంగారు వెండి ఇత్తడి రాగి వీటిని పలచనగ రేకులుజేసి అనేక మార్లు నిప్పుయందుకాచి నూనె మజ్జిగ కాంజికము గోమూత్రము ఉలవకషాయము వీటిలో ప్రతి దానియందును మూడేసిమార్లుముంచిన నవిశుద్ధియగు. ఇదే ప్రకారము స్వర్ణాది సప్తధాతువులను శుద్ధిజేయవలయు.

❋ ఉపధాతు(అనగా)సువర్ణమాక్షికశోధన. ❋

శ్లో॥ మాక్షికస్యత్రయోభాగాభాగైకంసైంధవస్యచ । మాతులుంగ
ద్రవైర్వాథజమ్బీరస్యద్రవైఃపచేత్ । చాలయేల్లోహజేపాత్రే
యావత్పాత్రంసులోహితం॥ భవేత్తతస్తుసంశుద్ధింస్స్వర్ణమా
క్షికమృచ్ఛతి॥ ౧౦౩॥

తా॥ స్వర్ణ మాక్షికము (౩) భాగములు, సైంధవలవణము (౧) భాగము వీటినిచూర్ణించి యినపబాణలిలోవైచి అగ్నిపైనునిచి యందు మాదీఫలరసమును గాని లేక నిమ్మపండ్లరసమునుగాని బోసి బాణలియెఱ్ఱగ యగువరకు యినపగరిటెతో కలియబెట్టుచుండిన స్వర్ణమాక్షికము శుద్ధియగు.

❊ రౌప్యమాక్షిక శోధన. ❊

శ్లో॥ కర్కోటీమేషశృంగ్యుత్థైర్ద్రవైర్జంబీరజైర్దినం । భావయేదాతపేతీవ్రేవిమలాశుధ్యతిధ్రువం॥ ౧౦౪॥

తా॥ రౌప్యమాక్షికమును డావరడంగి తీగరసముతో నొకదినంబును, వద్దికూరరసముతో నొకదినంబును, నిమ్మపండ్లరసముతో నొకదినంబును, మర్దించి ప్రతిదినంబును తీక్ష్ణమగు నెండనెండించిన నది శుద్ధియగు.

❊ తుత్థశోధన. ❊

శ్లో॥ విష్టయామర్దయేత్తుత్థంమార్జారకకపోతయోః । దశాంశంటంకణందత్వాపచేన్మృదుపుటేత్తతః ॥ పుటందధ్నాపుటంక్షౌద్రైర్దేయంతుత్థవిశుద్ధయే॥ ౧౦౫॥

తా॥ పిల్లిపిష్ఠము పావురపిట్టమలము వీటిని మైలుతుత్థమునకు సమభాగంబుగను, వెలిగారము మైలుతుత్థమునకు సమభాగంబుగను గ్రహించి ఖల్వమున జక్కగ మర్దించి యెండనెండించి ప్రమిదలయందునిచి చీలయిచ్చి అడవి యేరుపిడకలతో లఘుపుటంబిడి, పిదప దానిని పెరుగుతో మర్దించి పైజెప్పినప్రకారము మరల లఘుపుటంబిడవలయు. ఇటులనే తేనెతోనారి పుటంబిడిన మైలుతుత్థము శుద్ధియగు.

❊ కాంస్యరీతి శోధన. ❊

శ్లో॥ శోధనంకాంస్యరీత్యోశ్చధాతుశ్శుద్ధిసమంభవేత్॥ ౧౦౬॥

తా॥ స్వర్ణాదిధాతువుల శోధనమువలెనే కంచు యిత్తడి వీటికికూడ శోధన జేయవలయు.

❊ సిందూర శోధన. ❊

శ్లో॥ దుగ్ధామ్లయోగతస్తస్యవిశుద్ధిర్గదితాబుధైః॥ ౧౦౭॥

తా॥ పాలు పులుసు వీటితో సిందూరమును శు[illegible]వలయు.

❊ శిలాజతు శోధన. ❊

శ్లో॥ హేమాద్యాస్సూర్యసంతాపాద్రవంతిగిరిధాతవః । తచ్చాంభోమృదుమృత్సాన్నభంతద్వవేచ్చశిలాజతు ॥ శిలాజతుసమానీయగ్రీష్మతప్తశిలాచ్యుతం । గోదుగ్ధైస్త్రిఫలాక్వాథైర్భృంగద్రావైశ్చమర్దయేత్ ॥ ఆతపేదినమేకైకంతచ్ఛుష్కంశుద్ధతాంవ్రజేత్॥ ౧౦౮॥

తా॥ గ్రీష్మఋతువునందు సూర్యసంతాపముచే పర్వతాదులయందలి హేమాదిధాతువులు తపించి యందుండి రసముద్రవించి ఘనీభవించుటయే శిలాజత్తు అనంబడు. అట్టిశిలాజత్తును ఆవుపాలు త్రిఫలకషాయము గుంటగలగరరసము, వీటిలో ప్రతిదానిచేతను నొక్కొక్కదినముచొప్పున ఖల్వమునమర్దించి నొకదినము ఎండనెండించిన నది శుద్ధియగు.

❊ రససంస్కారము. ❊

శ్లో॥ అష్టాదశైవసంస్కారాఊనవింశతికాఃక్వచిత్ । సంప్రోక్తారసరాజస్యవసుసంఖ్యాఃక్వచిన్మతాః॥ ౧౦౯॥

తా॥ రసమునకు ౧౮ సంస్కారములు గలవనియు ౧౯ సంస్కారములు గలవనియు ౮ సంస్కారములు గలవనియును జెప్పబడియున్నది.

❊ రసాష్టాదశసంస్కారవివరణము. ❊

శ్లో॥ స్వేదనంమర్దనంమూర్ఛోత్థాపనంపాతనంత్రిధా । బోధనంనియమంచైవదీపనంచానువాసనమ్। మారణంజారణంచైవసారణంప్రతిసారణమ్। క్రామణంవేధనంచైవదేహేయోగేచశస్యతే॥

తా॥ స్వేదనము మర్దనము మూర్ఛనము ఉత్థాపనము అధఃపాతనము తిర్యక్పాతనము ఊర్ధ్వపాతనము బోధనము నియమము దీపనము అనువాసనము మారణము జారణము సారణము ప్రతిసారణము క్రామణము వేధనము శరీరయోగము అనునవి రసాష్టాదశసంస్కారంబులనంబడు.

❊ స్వేదనవిధి. ❊

శ్లో॥ త్ర్యూషణంలవణంరాజీరజనీత్రిఫలార్ద్రకమ్। మహాబలానాగబలామేఘనాదఃపునర్నవా । మేషశృంగీచిత్రకంచనవసారంసమంసమమ్ । రసస్యాషోడశాంశేనసర్వంయుంజ్యాత్పృథక్పృథక్ ।ఏతత్సమస్తంవ్యస్తంవాపూర్వామ్లైశ్చైవపేషయేత్ । లింపేదనేన

కల్కేనవస్త్రేనాంగుళీమాత్రకమ్ । తన్మధ్యేనిక్షిపేత్సూతం
బధ్వాతత్రదినంపచేత్ । డోలాయంత్రేమ్లసంయుక్తేజాయతే
స్వేదితోరసః॥ ౧౧౧॥

తా॥ త్రికటుకములు ఉప్పు ఆవాలు పసపు త్రిఫలములు అల్లము పెద్దముత్తవపులగము నాగముత్తవపులగము చిట్టికూర తెల్లగలిజేరు వద్ది చిత్రమూలము నవాసాగరము అనువానిలో ప్రతిద్రవ్యమునుగాని అందు దొరికినవానినిగాని రసమునకు పదియారవభాగము గ్రహించి ప్రత్యేకముగగాని సముదాయముగగాని కలితోనూరిక్రొవస్త్రముపై అంగుళప్రమాణము లేపనముజేసి దానిమధ్యమున పాదరసమునుబోసి వస్త్రములో మూటగట్టి దానిని డోలాయంత్రమునదగిలించి కలితోనొకదినము వండుటయు స్వేదనమనంబడు.

* మర్దనవిధి. *

శ్లో॥ భిషగ్భిర్మర్దయేచ్చూర్ణైర్మిళిత్వాషోడశాంశతః । సూతస్యగా
లితేవస్త్రేవక్ష్యమాణద్రవాదిభిః । గృహధూమేష్టికాచూర్ణం
తథాదధిగుడాన్వితమ్ । లవణాసురిసంయుక్తంక్షిప్త్వాసూతం
విమర్దయేత్ । జీర్ణాభ్రకంతథాజీర్ణబీజసూతంతథైవచ । గృ
ష్ణాతినిర్మలోరోగాన్గ్రాసేగ్రాసేవిమర్దితః॥ ౧౧౨॥

తా॥ కరుధూపము ఇటికెరాయిపొడి పెరుగు బెల్లము ఉప్పు ఆవాలు జీర్ణాభ్రకము వీటిలో ప్రతిదానిచూర్ణమును రసమునకు పదియారవభాగము జేర్చిమర్దించి రసమును వస్త్రములోబోసిపిడిచిన నిర్మలమై శీఘ్రముగరోగముల హరింపంజేయు.

* మూర్ఛనవిధి. *

శ్లో॥ సహాకన్యామలంహంతిత్రిఫలావహ్నినాశినీ । చిత్రమూలం
విషంహంతితస్మాత్తంచప్రయత్నతః । మిశ్రితంమర్దయేత్సూ
తంసప్తవారేణమూర్ఛయేత్ । ఇత్థంసంమూర్ఛితస్సూతోదోష
శూన్యఃప్రజాయతే॥ ౧౧౩॥

తా॥ కలుబంద పాదరసమునందలి మలదోషమును, త్రిఫలములు వహ్నిదోషమును, చిత్రమూలము విషదోషమును హరింపంజేయు. కావున మిశ్రిత పాదరసమును కలుబంద త్రిఫలములు చిత్రమూలము అనువానిరసములతో ప్రతిదానిచే ఏడేసి మార్లుమర్దించిన రసముమూర్ఛంజెందు. ఇట్లుమూర్ఛంజెందినరసము దోషరహితంబ

* ఉత్థాపనవిధి.

శ్లో॥ జలైస్సోష్ణారనాళైర్వాక్షాళనాదుత్థితోభవేత్ । అథవాపాత
నాయంత్రేపాతనాదుత్థితోభవేత్ । ఉత్థితఃకాంజికక్వాథైః
క్షాళనీయమతఃపరమ్॥ ౧౧౪॥

తా॥ పాదరసమును ఉష్ణోదకముతోగాని ఉష్ణముగనుండు కలితోగాని కడిగి దీసికొనిన ఉత్థితంబగు; లేక ఊర్ధ్వపాతనాయంత్రమునందును ఉత్థితంబగు; ఉత్థాపనానంతరము రసమునుష్ణముగనుండు కలితో గడుగవలయు.

* ఊర్ధ్వపాతనవిధి. *

శ్లో॥ భాగాస్త్రయోరసస్యార్కచూర్ణమంశాంశనింబుకమ్ । తత
స్సంమర్దయేద్యావత్తావదాయాతిపిండతామ్ । తత్పిండంతల
భాండస్థంపూర్వభాండేజలంక్షిపేత్ । కృత్వాలంబాలకేయం
త్రేదత్వావార్ధ్రిపిహామోదకమ్ । సంరోప్యచాగ్నింమధ్యస్థంచ
తుర్యామంప్రబోధయేత్ । యుక్త్యోర్ధ్వభాండసంలగ్నంగృ
హ్ణీయాత్పారదంతతః । ఊర్ధ్వపాతనమిత్యుక్తంభిషగ్భిస్సూత
శోధనే । ససూతభాండవివరమన్యద్గలతిభాండకే । తథాసం
ధిర్ద్వయోఃకార్యాపాతనాయంత్రయంత్రకే । యంత్రప్రమా
ణంవదనాద్గురోర్జ్ఞేయంవిచక్షణైః॥ ౧౧౫॥

తా॥ పాదరసము మూడుభాగములు, జిల్లేడుపట్టచూర్ణము ఒకభాగము, ఇటుల వీనిని గ్రహించి అందొకింత నిమ్మపండ్లరసముబోసి యుంటగనగువరకు మర్దించి, దానిని నధస్థిత భాండమునందునిచి పైభాండమునందుదకముబోయుటచే డమరుకాయంత్రమని బఱంగెడు దానిని పొయిమీదనునిచి పైభాండమునందు శీతోదకముబోయుచు నాలుగుఝాములు మధ్యమాగ్నితోవండి పైకుండనంటియుండు రసమును యుక్తితోగ్రహింపవలయు రసశోధనవిషయమున జేయంబడు నీక్రియనే ఊర్ధ్వపాతనమనియెదరు. ఊర్ధ్వపాతనాధస్థితభాండముఖములో పైభాండముయొక్క ముఖమును జేర్చి బాగుగసంధి లేపనము జేయవలయు. యంత్రప్రమాణము గురుముఖమువలన దెలిసికొనవలయు.

❊ అధఃపాతనవిధి.

శ్లో॥ త్రిఫలాశిగ్రుశిఖిభిర్లవణాసురిసంయుతైః । నష్టపిష్టరసంకృత్వా
లేపయేదూర్ధ్వభాండకే । ఊర్ధ్వభాండోదరంలిప్త్వాచాధో
భాండేజలంక్షిపేత్ । సంధిలేపంద్వయోఃకృత్వాతద్యంత్రంభు
విపూరయేత్ । ఉపరిష్టాత్పుటేదత్తేజలేపతతిపాదరః । అధః
పాతనమిత్యుక్తంసిద్ధాద్యైస్సూతకర్మణి॥ ౧౧౬॥

తా॥ త్రిఫలములు మునగ చిత్రమూలము ఉప్పు ఆవాలు వీనితోడ రసముం జేర్చి రసముగలియువరకు ఖల్వమునమర్దించి డమరుకయంత్రముయొక్క పైపాత్రలోభాగమున దానినిబూసి క్రిందిపాత్రయందుదకముబోసి ఆరెండుపాత్రలజేర్చి సంధులకు బాగుగచీలమన్ను లేపనముజేసి యెండించి యాపాత్రనుభూమిలోపుడ్చి దానిపై పుటంబిడవలయు. ఇటులజేసిన రసము జలముండు క్రిందిపాత్రయందబడు. దీనిని సిద్ధాదులు రసకర్మయందు అధఃపాతనమని వచించెదరు.

❊ తిర్యక్పాతనము. ❊

శ్లో॥ ఘటేరసంవినిక్షిప్యసజలంఘటమన్యకమ్। తిర్యఙ్ముఖంద్వయోః
కృత్వాసమ్ముఖంరోధయేత్సుధీః । తథైవచుల్ల్యాంసంస్థాప్య
యత్నతస్తంతతోభిషక్ । రసస్యోజ్వాలయేద్వహ్నింయావ
త్సూతోజలంవిశేత్ । తిర్యక్పాతనమిత్యుక్తంసిద్ధైశ్చవార్జు
నాదిభిః । మిశ్రితౌనాగవంగౌచరసేవిక్రయహేతుతః ॥ తా
భ్యాంస్యాత్కృమిదోషస్తుతస్ముక్తిఃపాతనత్రయాత్ । ఏవంసు
సంస్కృతస్సూతఃపాతనావిధియత్నతః । సర్వదోషవినిర్ముక్తో
జాయతేనాత్రసంశయః॥ ౧౧౭॥

తా॥ యంత్రమునకుతగినటుల ఒకింతనిడుపుగనుండుకుండలగ్రహించి అందొకదానిలో పాదరసమును, మఱియొకదానిలో యుదకమునుబోసి, అడ్డముగనునిచి వాటినిజేర్చి సందులకు చీలమన్ను లేపనముజేసి, రసముబోసినకుండను పొయిమీదనడ్డముగ యుక్తితోనునిచి పాకముజేసిన రసము నీళ్లలోప్రవేశించు. దీనినే నాగార్జునుడు మొదలగు సిద్ధులు తిర్యక్పాతనమని వచించెదరు. ఇటులయుక్తిచే మూడుమార్లు తిర్యక్పాతనముజేయుటవలన రసమునందలి నాగ, వంగ, క్రిమిదోషములు నివర్తించు. ఈతిర్యక్పాతనవిధివలన రసమునందలి సర్వదోషములు నిస్సంశయముగ హరించు.

❊ బోధనము. ❊

శ్లో॥ ఏవంకదర్థితస్సూతఃషండత్వమధిగచ్ఛతి । తన్ముక్తయేస్యక్రియ
తేబోధనంకథ్యతేహితత్॥ ౧౧౮॥

తా॥ పైప్రకారముశోధింపబడిన పాదరసమునందు షండత్వదోషంబుండు. అది నివర్తించుటకై బోధనక్రియనువచించెద.

❊ బోధనము. ❊

శ్లో॥ కదర్థ్యనేనైవనపుంసకత్వమేవంభవేదస్యతసస్యపశ్చాత్। వీర్య
ప్రకర్షాయచభూర్జపత్రేస్వేద్యోజలేసైంధవచూర్ణగర్భే॥ ౧౧౯॥

తా॥ రసమునకు పైజెప్పంబడిన సంస్కారమువలన షండత్వదోషముగలుగు. తన్నివారణార్థంబును, రససామర్థ్యము వృద్ధిజెందుటకును, రసమును భూర్జపత్రము, ఉదకము, సైంధవలవణము, అనువానితో పాకముజేయవలయు.

❊ నియమనము. ❊

శ్లో॥ సర్పాక్షీచించకావంద్యాభృంగాబ్దకనకాంబుభిః । దినంసంస్వే
దిజస్సూతోనియమాత్థిస్థిరతాంవ్రజేత్॥ ౧౨౦॥

తా॥ పాదరసమును సర్పాక్షి, చింత, గొడ్డుకాకర, గుంటగలగర, తుంగముస్తెలు, ఉమ్మెత్త, అనువానిరసములతోగాని, లేక కషాయములతోగాని, ఒకదినమువండిన నియమనమనంబడు.

❊ సందీపనము. ❊

శ్లో॥ కాసీసంపంచలవణంతదూర్ధ్వంనింబుకంరసమ్। క్షిప్త్వాక్షిప్త్వా
థదాతవ్యంతాదృక్సైంధవఖేటకమ్ । గర్తేకృత్వాథరాగర్భే
దత్వాసైంధవసంయుతమ్ । ధూలిమష్టాంగుళిందత్వారాజికా
మరిచానిచ । ద్విశ్శిగ్రుబీజమేకత్రటంకణేనసమన్వితమ్। ఆలో
ఢ్యకాంజికేడోలాయంత్రేపాచ్యంతివైస్త్రిభిః । దీపనంజాయ
తేసమ్యక్సూతరాజస్యజారణే॥ ౧౨౧॥

తా॥ అన్నభేది - పంచలవణములు-వీటిని గ్రహించి దానిపైపలునూరు నిమ్మపండ్లరసముబోసి సైంధవలవణగడ్డనుపగలగొట్టి అందుసైంధవలవణముతోడ పాదరసమునుజేర్చి దానిపైపూర్వోక్తసైంధవలవణమును, నిమ్మపండ్లనంటించి దానిపైనెనిమిదంగుళముల ధూళినంటించి,మునగవిత్తులు; చేదుమునగవిత్తులు, వెలిగారము అనునీమూటినినూరి కుండకులేపనముజేసి అందుకలిబోసి దానిమధ్యమున డోలాయంత్రములో మూడుదినములువండిన రసము జారణసంస్కారమునందుదీపనమగు-

[రసమునకష్టాదశ సంస్కారములు జెప్పంబడియుండినను ‘‘స్వేదోమర్దితమూర్ఛనాస్థితిరతః పాతోపిఖేదాస్వతో । బోధస్సంయమనం ప్రదీపనఘృతిస్సప్తాష్టధాసంస్కృతిః ! అస్యాస్సర్వరసోపయోగికతయాత్వన్యానవిన్యస్యతే । గ్రంథేస్మిన్ ప్రకృతోపయోగ విరహాద్విస్తారభీత్యాథవా॥’’ అనుగ్రంథాంతరవచనప్రకారము స్వేదన, మర్దన, మూర్ఛన, ఉత్పాతన, పాతన, బోధన, సంయమన,ప్రదీపనములననెనిమిది సంస్కారములు సర్వోపయోగంబులగుటచే జెప్పంబడియె. తక్కినపదిసంస్కారములు ఔషధోపయోగంబులుగాకుండుటంజేసియు, గ్రంథవిస్తరభీతింజేసియు, జెప్పంబడవయ్యె.]

❋ రసశోధన.

శ్లో॥ అథవాహింగులాత్సూతంగ్రాహయేత్తన్నిగద్యతే । జంబీరనింబునీరేణమర్దితోహింగులోదినం । ఊర్ధ్వపాతనయంత్రేణగ్రాహ్యస్స్యాన్నిర్మలోరసః । కంచుకైర్నాగవంగాద్యైర్నిర్ముక్తోరసకర్మణి। వినాకర్మాష్టకేనైవసూతోఽయంసర్వకర్మకృత్॥

తా॥ రసమునకు పైజెప్పబడిన సంస్కారములు లేకపోయినను ఇంగిలీకములో తీయబడినరసము శుద్ధముగనుండు. గాన దానినిగ్రహించువిధమును వివరించెద. నిమ్మపండ్లరసము, వేపపట్టరసము వీటితో నొకదినము యింగిలీకమునుమర్దించి,ఊర్ధ్వపాతనమనే యంత్రమునందునిచి వండిన నాగవంగాదులతోగూడియుండురసము వాటిచే విడువబడి శుద్ధరసమునిలుచు. ఇట్టిరసము యెనిమిదిసంస్కారములు లేకపోయినను,సమస్త రసకర్మలయందుపయోగించు.

❋ అన్యచ్చ. ❋

శ్లో॥ నింబూరసైర్నింబపత్రరసైర్వ్యాయామమాత్రకం। పిష్ట్వాదరదమూర్ధ్వంచపాతయేత్సూతయుక్తివిత్ । తతశ్శుద్ధరసంతస్మాన్నీత్వాకార్యేషుయోజయేత్॥ ౧౨౩॥

తా॥ రసమును వేపపట్టరసముతోగాని వేపాకురసములోగాని యామమాత్రమునూరి ఊర్ధ్వపాతయంత్రమునందువండిన నదిశుద్ధమగు. దానిని సమస్త రసకర్మలయందుపయోగించవలయు.

❋ అన్యచ్చ. ❋

శ్లో॥కుమారికాచిత్రకరక్తసర్షపైఃకృతైః కషాయైర్బృహతీవిమిశ్రితైః । ఫలత్రికేణాపివిమర్దితోరసోదినత్రయంసప్తమలైర్విముచ్యతే॥ ౧౨౪॥

తా॥ రసమును,కలబంద చిత్రమూలము ఎఱ్ఱావాలు ములకవేరు త్రిఫలములు వీటికషాయముతో మూడుదినములు మర్దించిన,సమస్తమలములచే విడువంబడిశుద్ధమగు.

❋ ఉపరసశోధనములు. ❋

❋ గంధకశోధన. ❋

శ్లో॥ లోహపాత్రేవినిక్షిప్యఘృతమగ్నౌప్రతాపయేత్ । తప్తేఘృతే తత్సమానంక్షిపేద్గంధకజంరజః।విద్రుతంగంధకందృష్ట్వాతనువస్త్రేవినిక్షిపేత్ । యథావస్త్రాద్వినిస్సృత్యదుగ్ధమధ్యేఽఖిలంపతేత్ । ఏవంసగంధకశ్శుద్ధస్సర్వకర్మోచితోభవేత్॥ ౧౨౫॥

తా॥ లోహపాత్రయందు నెయ్యిబోసి కాచి అందు నేతికసమముగ గంధకచూర్ణమువైచి అది కరుగునటులకాచి సూక్ష్మవస్త్రమునందుపోసి పాలయందుపడునటుల వడియగట్టిన ఆగంధకము శుద్ధమగు. దీనిని సర్వకార్యములయందుపయోగించందగు.

❋ హింగుళశోధన. ❋

శ్లో॥ మేషీక్షీరేణదరదమమ్లవర్గైశ్చభావితం । సప్తవారాన్ప్రలేపేన శుద్ధిమాయాతినిశ్చితం॥ ౧౨౬॥

తా॥ ఇంగిలీకమును మేకపాలతో నేడుమార్లును నిమ్మపండ్లుమొదలగు పుల్లనిద్రవ్యములతో నేడుమార్లును కల్వమునమర్దించి యెండించిన నది నిశ్చయముగ శుద్ధియగు.

❋ అభ్రకశోధన. ❋

శ్లో॥ కృష్ణాభ్రకంధమేద్వహ్నౌతతఃక్షీరేవినిఃక్షిపేత్ । భిన్నపత్రంతుతత్కృత్వాతండులీయామ్లయోర్ద్రవైః । భావయేదష్టయామంతుదేవంశుద్ధ్యతిచాభ్రకమ్॥ ౧౨౭॥

తా॥ * కృష్ణాభ్రకమును కట్టెలలో వేసి యది యెఱ్ఱగ నగువఱకు కాల్చి త్రిఫలతో నూది పిదప దానిని ఆవుపాలలో వేసి రేకులు రేకులుగ వాలిచి చిఱ్ఱికూర రసమును, నిమ్మపండ్లరసమును నేకముగ చేసి యందా యభ్రకపు రేకులను వైచి యెనిమిది యామంబులునిచిన అభ్రకము శుద్ధియగు.

* హరితాళశోధన. *

శ్లో॥ తాళకంకణశఃకృత్వా తచ్చూర్ణంకాంజికేక్షిపేత్ । డోలాయంత్రేణయామైకంతతఃకూష్మాండజైర్ద్రవైః । తిలతైలేపచేద్యామంయామంచత్రిఫలాజలైః । ఏవంతంత్రేచతుర్యామంపాచ్యం శుద్ధ్యతితాళకం॥ ౧౨౮॥

తా॥ తాళకమును రేకులుగ వాలిచి చూర్ణము జేసి జమురిబట్టలో మూటగట్టి డోలాయంత్రమున కాంజికముచే నొకయామంబును బూడిదెగుమ్మడురసముచే నొకయామంబును నువ్వులనూనెచే నొకయామంబును త్రిఫలకషాయముచే నొక యామంబును వండిన నది శుద్ధియగు.

* మనశ్శిలశోధన. *

శ్లో॥ పచేత్త్ర్యహమజామూత్రైర్డోలాయంత్రేమనశ్శిలాం । భావయేత్సప్తధాపిత్తైరజాయాశ్శుద్ధిమృచ్ఛతి॥ ౧౨౯॥

తా॥ మణిశిలను డోలాయంత్రమునను నిచి మేకపంచితముచే మూడుదినంబులువండి పిదప నామణిశిలను మేకపిత్తముతో నేడుమార్లు భావనజేసిన నది శుద్ధియగు.

* అన్యచ్చ. *

శ్లో॥ అగస్తిపత్రతోయేనభావితంసప్తవారకం।శృంగబేరరసైర్వాపి విశుధ్యతిమనశ్శిలా॥ ౧౩౦॥

తా॥ అగసిఆకురసముతోగాని లేక అల్లపురసముతోగాని యేడుమార్లు భావనజేసిన మనశిల శుద్ధమగు.

---

* శుద్ధిజేసిన కృష్ణాభ్రకమును గ్రహించి దానికి నాలవభాగము వడ్లుకలిపి కంబళిలో మూటగట్టి యామూటను తొట్టియందునిచి చేతితో జక్కగ బిసికిన నందలి అభ్రకము బైలుపడలు. ఇటుల వెడలినపిదప ఆతొట్టియందలి అభ్రకపునీళ్లను నొకపాత్రలోబోసి యొకయామంబునిచి పైతేటనీటినివంచి అడుగుననుండెడి అభ్రకమును జేకొని యెండించిన నది ధాన్యాభ్రకమనంబడు.

* ఖర్పరశోధన. *

శ్లో॥ నరమూత్రేచగోమూత్రేసప్తాహంరసకంపచేత్ । డోలాయంత్రేణశుద్ధస్స్యాత్తతఃకార్యేషుయోజయేత్॥ ౧౩౧॥

తా॥ ఖర్పరను (కల్కఖరి) డోలాయంత్రంబుననునిచి యందు నరమూత్రముబోసి నేడుదినంబులును, ఆవుపంచితముబోసి యేడుదినంబులును, వండిన నది శుద్ధియగు. ఇటుల శుద్ధిజేసినతర్వాత దీనినౌషధములయందు జేర్చుకొనందగు.

* కంకుష్టాదిశోధన. *

శ్లో॥ కంకుష్ఠంగైరికంశంఖఃకాసీసంటంకణంతథా। నీలాంజనంశుక్తిభేదాఃక్షుల్లకాస్సవరాటకాః । జంబీరవారిణాస్విన్నాఃక్షాలితాఃకోష్ణవారిణా । శుద్ధిమాయాన్త్యమీయోజ్యాభిషగ్భిర్యోగసిద్ధయే॥ ౧౩౨॥

తా॥ ముదారశింగు గైరికము శంఖము కాసీసము వెలిగారము నీలాంజనము ముత్యపుచిప్ప మొదలగునవి చిన్నగవ్వలు వీటిని నిమ్మరసముయొక్క ఆవిరిలో నునిచి, పిదప ఉష్ణోదకముతో కడిగిన నవి శుద్ధియగు. గాన వీటిని వైద్యక్రియలయందుపయోగించందగు.

* సర్వోపరసశోధన. *

శ్లో॥ త్రిక్షారేలవణేదేయమమ్లవర్గేత్రిధాపచేత్ । తదాచోపరసాశ్శుద్ధాజాయన్తేదోషవర్జితాః॥ ౧౩౩॥

తా॥ త్రిక్షారములు లవణము ఆమ్లవర్గము వీటితోకూడ మూడుమార్లువండిన ఉపరసములు నిర్దోషములై శుద్ధమగు.

* రత్నశోధన *

* వజ్రశోధన. *

శ్లో॥ కులిత్థకోద్రవక్వాథైర్డోలాయంత్రేవిపాచయేత్ । వ్యాఘ్రీకందగతంవజ్రంత్రిదినంశుద్ధిమృచ్ఛతి॥ ౧౩౪॥

తా॥ వాకుడుగడ్డనునూరి యందువజ్రమునునిచి జమురిబట్టలో మూటగట్టి డోలాయంత్రముననునిచి అందు ఉలవకట్టుబోసి మూడుదినంబులును, ఆరిక ధాన్యకషాయముబోసి మూడుదినంబులునువండిన వజ్రము శుద్ధియగు.

❋ సర్వరత్నశోధన. ❋

శ్లో॥ స్వేదయేద్డోలికాయంత్రేజయంత్యాస్వరసేనచ। మణిముక్తా
ప్రవాళానాంయామైకంశోధనంభవేత్॥ ౧౩౫॥

తా॥ సూర్యకాంతము మొదలగు సమస్తమణులు ముత్తియము పగడము వీటిని డోలాయంత్రమునసునిచి తక్కలీరసముచే నొకయామమువండిన నవి శుద్ధియగు

❋ విషశోధన. ❋

శ్లో॥ కృత్వాచణకసంఖ్యానంగోమూత్రైర్భావయేత్త్ర్యహం। సమటం
కణసంపిష్టంమృతమిత్యుచ్చతేవిషం॥ ౧౩౬॥

తా॥ విషమును వెలిగారముతోనూరి సెనగగింజంతమాత్రలుచేసి గోమూత్రముచే డోలాయంత్రమునందు మూడుదినములువండిన విషము శుద్ధియగు.

❋ ఉపవిషశోధన. ❋

శ్లో॥ పంచగవ్యేషుశుద్ధానిదేయాన్యుపవిషాణిచ॥ ౧౩౭॥

తా॥ ఉపవిషములను, పంచగవ్యములో భావనజేసిన శుద్ధియగు.

❋ నేపాళశోధన. ❋

శ్లో॥ నిస్త్వచంచైవనేపాళంకుమారీరసజేనచ। గుడోదకేనగోక్షీ
రైర్గోఘృతేనపృథక్పృథక్। పాచితంశుద్ధిమాప్నోతివైద్యశా
స్త్రవినిశ్చితం॥ ౧౩౮॥

తా॥ నేపాళముల పైపొట్టునొలిచి యందలి యగరులందీసి, కలబందరసము పానకము ఆవుపాలు ఆవునెయ్యి అనువానితో ప్రత్యేక ప్రత్యేకముగనుడికించిన నేపాళము శుద్ధియగు.

గద్య॥ ఇతి శ్రీమదాంధ్రభాషానువాదభూషితే అనుపానరత్నాకరే
ధాతూపధాతు రసోపరస రత్నోపరత్న విషోప
విషాణాం శోధన వివేకకథనన్నామ
చతుర్థస్తరంగః.

శ్రీరస్తు.

శ్రీమద్ధన్వంతరయేనమః-
ఆంధ్రతాత్పర్యసహిత

అనుపానరత్నాకరము.

పంచమస్తరంగము.

❋ స్వర్ణమారణము. ❋

శ్లో॥ స్వర్ణస్యద్విగుణంసూతమమ్లేనసహమర్దయేత్। తద్గోలకంసమం
గంధంనిదధ్యాదధరోత్తరం॥ గోలకంచతతోరుద్ధ్వాశ్శరావే
దృఢసంపుటే। త్రింశద్వనోపలైర్దద్యాత్పుటాన్యేపంచతుర్దశ॥
నిరుత్థంజాయతేభస్మగంధోదేయఃపునఃపునః॥ ౧౩౯॥

తా॥ శుద్ధిజేసినబంగారును సన్నముగచూర్ణముగావించి దానికిరెండింతలు శుద్ధిజేసిన పాదరసమునుగలిపి నిమ్మపండ్లరసముచేమర్దించి ఉండజేసి ఎండనెండించి దానికిసమముగ శుద్ధిజేసిన గంధకచూర్ణమును నొకమూకుడులో సగము బోసి దానిపై ఆబంగారు వుంటనువుంచి దానిపై మరల గంధకపుపొడిబోసి మఱియొక మూకుడుమూసి చీలమన్ను లేపముజేసి పిదప నొకపల్లముత్రవ్వి అందు(౧౫) అడవియేరుపిడకలనుపేర్చి పుటంబిడి స్వాంగశీతలమున గ్రహింపవలయు. ఇటుల గంధకయుక్తముగ (౧౪) పుటములువేసిన బంగారు నిర్జీవితముగ భస్మమగు.

❋ రౌప్యమారణము. ❋

శ్లో॥ భాగైకంతాలకంమర్ద్యంయామమమ్లేనకేనచిత్। తేనభాగత్ర
యంతారపత్రాణిపరిలేపయేత్॥ ధృత్వామూషాపుటేరుద్ధ్వా
పుటేత్రింశద్వనోపలైః। సముద్ధృత్యపునస్తాలందత్వారుద్ధ్వా
పుటేపచేత్। ఏవంచతుర్దశపుటైస్తారంభస్మప్రజాయతే॥ ౧౪౦॥

తా॥ శుద్ధిజేసిన తాళకమును (౧) భాగముగ్రహించి నిమ్మపండ్లరసముచే నొకయామముమర్దించి తాళకమునకు మూడుభాగము లధికముగ శుద్ధిజేసిన వెండిరేకులనుగ్రహించి దానికిపైన మర్దించియునిచిన తాళకమును లేపముజేసి, మూకుళ్లయందునిచి యెండనెండించి చీలమన్ను లేపముజేసి పల్లముత్రవ్వి యందు (౧౫) అడవి యెరుపిడకలు పేర్చి దానిపై చీలయిచ్చియుంచిన సంపుటమునువునిచి దానిపైన మరల (౧౫) అడవియెరుపిడకలు పేర్చి పుటంబిడవలయు. ఇటుల (౧౪) పుటంబులిడిన రజతము నిర్జీవితముగ భస్మంబగు.

❋ తామ్రమారణము. ❋

శ్లో॥ సూక్ష్మాణితామ్రపత్రాణికృత్వాసంస్వేదయేద్బుధః। వాసర
త్రయమమ్లేనతతఃఖల్వేవినిక్షిపేత్॥ పాదాంశంసూతకందత్వా
యామమమ్లేనమర్దయేత్। తతఉద్ధృత్యపత్రాణిలేపయేద్విగుణే
నచ॥ గంధకేనామ్లఘృష్టేనతచ్చకుర్యాచ్చగోలకం। తతః
పిష్ట్వాచమీనాక్షీంచాంగేరీంవాపునర్నవాం॥ తతస్తేనబ
హిర్గోళంలేపయేదంగులోన్నితం। ధృత్వాతద్గోలకంభాండే
శరావేణచరోధయేత్॥ వాలుకాభిఃప్రపూర్యాథవిభూతిలవ
ణాంబుభిః। దత్వాభాండముఖేముద్రాంతతశ్చుల్ల్యాంవిపాచ
యేత్॥ క్రమవృద్ధాగ్నినాసమ్యగ్యావద్యామచతుష్టయం॥ స్వాం
గశీతంసముద్ధృత్యమర్దయేచ్చూరణద్రవైః॥ దినైకంగోలకంతు
ర్యాదర్ధగంధేనలేపయేత్। సఘృతేనతతోమూషాపుటేగజ
పుటేపచేత్। సాంగశీతంసముద్ధృత్యమృతంతామ్రంశుభంభ
వేత్। వాంతిభ్రాంతిక్లమంమూర్ఛాంనకరోతికదాచన॥ ౧౪౧॥

తా॥ శుద్ధిజేసిన తామ్రమును పలచనగ రేకులుజేసి సన్నగకత్తిరించి నిమ్మపండ్లరసంబున వైచి మందాగ్నిచే మూడుదినములుయుడికించి యుంచుండి యారేకులను బైటికిదీసి వానికి నాలవభాగము పాదరసము వైచి ఖల్వమున నిమ్మపండ్లరసముచే నొకయామము రాగిరేకులనుమర్దించి పిదప నారేకులను బైటికిదీసి దీనికి రెండింతల గంధకమును నిమ్మపండ్లరసముచేనూరి యారాగిరేకులకు లేపముజేసి యుంటగ జేయవలయు. పిదప పొన్నగంటిఆకు పులిచింతాకు తెల్లగలిజేరు వీటిలోదేనినైనను నూరి నాయుంటకుపైన నొకయంగుళప్రమాణముపూసి యెండనెండించి కుండలోనునిచి ఉంటకుపైన మూకుడునుబోర్లించి దానిపై కుండమూతివరకు నిసుకబోసి దానిపై మూకుడునుబోర్లించి బూడిదె ఉప్పు వీటిని నుదకముతోనూరి జక్కగ చీలయిచ్చి క్రమముగ లఘు మధ్య గాఢాగ్నులచే నాలుగుయామములువండి స్వాంగశీతలమున నాఉంటనుగ్రహించి అడవికందరసముతోడను దుంపరసముతోడను నొకదినముమర్దించి ముద్దజేసి దీనికిసగము గంధకమునుగ్రహించి దానిని నేతితోమర్దించి నాయుంటకుపైన లేపముజేసి మంటిమూకుళ్లలోనునిచి జక్కగ చీలమన్నుజేసి అడవియెరుపిడకలతో గజపుటంబిడి స్వాంగశీతలమున గ్రహింపవలయు. ఇటులఁజేయఁబడిన తామ్రభస్మము వాంతులు భేదులు ఆయాసము మూర్ఛ వీటిరహితంబై చాలాగుణమును గలుగంజేయు.

❋ వంగమారణము. ❋

శ్లో॥ మృత్పాత్రేద్రావితేవంగేచించాశ్వత్థత్వచోరజః। క్షిప్త్వావం
గంచతుర్థాంశమయోదర్వ్యాప్రచాలయేత్॥ తతోద్వియామ
మాత్రేణవంగభస్మప్రజాయతే। అథభస్మసమంతాలంక్షి
ప్త్వాఽమ్లేనవిమర్దయేత్॥ తతోగజపుటేపక్త్వాపునరమ్లేనమర్ద
యేత్। తాలేనదశమాంశేనయామమేకంతతఃపుటేత్। ఏవం
దశపుటైఃపక్వోవంగస్తుమ్రియతేధ్రువం॥ ౧౪౨॥

తా॥ శుద్ధిజేసిన తెల్లసీసమును మృత్పాత్రంబున వైచి కరిగించి దానికి చతుర్థాంశముగ చింతపట్టచూర్ణము రావిపట్టచూర్ణము వీటినిగ్రహించి, యందుకొంచముకొంచముగచల్లుచు యినపగరిటెచే రెండుయామములుమర్దింపుచుండిన తెల్లసీసము భస్మంబగు. ఈభస్మమునకు సమముగ శుద్ధిజేసిన తాళకమును ఆతగరభస్మమును జేర్చి నిమ్మపండ్లరసముతోమర్దించి, ప్రమిదెలయందునిచి యెండనెండించి చీలయిచ్చి అడవియెరుపిడకలతో గజపుటంబడి, స్వాంగశీతలమున గ్రహించి, యాభస్మమునకు పదియవభాగము శుద్ధిజేసిన తాళకమునుజేర్చి, మరల నిమ్మపండ్లరసములో నొకయామము ఖల్వమునమర్దించి ప్రమిదెల యందునిచి యెండనెండించి చీలయిచ్చి గజపుటంబిడవలయు. ఇటుల (౧౦) గజపుటములిడిన తెల్లసీసము భస్మంబగు. (వంగమనగా తెల్లసీసము.

❊ జసదమారణము. ❊

శ్లో॥ జసదస్యచతుర్థాంశంపారదంగంధకంప్రియే । మర్దయేత్ ఖల్వ
కేసమ్యక్కన్యానిమ్బురసైఃపృథక్ ॥ లేపయేత్తేనపత్రాణిగజా
హ్వేపాచయేత్పుటే।ఏవమేకపుటేనైవభస్మసాజ్జసదంభవేత్॥

తా॥ ఓ పియురాలా! శుద్ధిజేసిన సత్తును సన్ననిరేకులుగావించి దానికి నాలవభాగము శుద్ధపారదము శుద్ధగంధకము వీటిని ఖల్వమునందునిచి కలబందరసముచే బాగుగమర్దనజేసి దానిని మరల నిమ్మపండ్లరసముచేమర్దించి పైరేకులకు లేపముజేసి ఎండనెండించి శరావసంపుటమునందునిచి చీలయిచ్చి వొక్కగజపుటమిడిన సత్తుభస్మంబగు.

❊ నాగమారణము. ❊

శ్లో॥ తాంబూలరససంపిష్టశిలాలేపాత్పునఃపునః । ద్వాత్రింశద్భిః
పుటైర్నాగోనిరుద్ధంభస్మజాయతే॥ ౧౪౪॥

తా॥ మణిశిలను తమలపాకురసముతోనూరి దానిని నాగమునకు లేపముజేసి మూకిటియందునిచి చీలయిచ్చి (౩౨) పుటములువేసిన నాగము శుద్ధభస్మమగు.

❊ లోహమారణము. ❊

శ్లో॥ క్షిపేద్ద్వాదశంశేనదరదంతీక్ష్ణచూర్ణతః । మర్దయేత్కన్యకా
ద్రావైర్యామయుగ్మంతతఃపుటేత్। ఏవంసప్తపుటైర్మృత్యుం
లోహచూర్ణమవాప్నుయాత్ ॥ రసైఃకఠారఛిన్నాయాఃపా
తాళగరుడీరసైః। స్తన్యేనచారకదుగ్ధేనతీక్ష్ణస్యైవమృతిర్భవేత్॥

తా॥ శుద్ధిజేసిన లోహచూర్ణమునకు పన్నెండవభాగము శుద్ధిజేసిన ఇంగిలీకమునుజేర్చి కలబందరసముతో రెండుయామములుమర్దించి ప్రమదెలయందునిచి యెండనెండించి చీలయిచ్చి అడవిపిడకలతో గజపుటంబిడవలయు. ఇటుల (౭) గజపుటంలిడిన లోహము నిర్జీవితముగ భస్మంబగు. లేక లోహచూర్ణమును అడవితులసిరసముచే (౪) గజపుటంబులును, దూసరితీగెరసముచే (౭) గజపుటంబులును, చనుబాలచే (౭) గజపుటంబులును, జిల్లేడుపాలచే (౭) గజపుటంబులును వేసిన నిర్జీవితముగ భస్మంబగు.

❊ స్వర్ణమాక్షికమారణము. ❊

। కులత్థస్యకషాయేణఘృష్ట్వాతైలేనవాపుటేత్ । తక్రేణవాఽథ
గోమూత్రైర్మ్రియతేస్వర్ణమాక్షికం॥ ౧౪౬॥

తా॥ స్వర్ణమాక్షికమును ఉలవకషాయముతోనైనను లేక నువ్వులనూనెతోనైనను లేక మజ్జిగతోనైనను లేక గోమూత్రముతోనైనను నూరి ఎండనెండించి మూకుళ్లయందునిచి చీలయిచ్చి యేరుపిడకలతో గజపుటంబిడిన స్వర్ణమాక్షికము బాగుగ భస్మంబగు.

❊ రౌప్యమాక్షికమారణము. ❊

వాక్యం॥స్వర్ణమాక్షికమారణప్రకారేణరౌప్యమాక్షికస్యాపిమారణం॥

తా॥ స్వర్ణమాక్షిక మారణప్రకారముగనే రౌప్యమాక్షికమునకును గూడ మారణమును జేయందగు.

❊ తుత్థమారణము. ❊

శ్లో॥ లకుచద్రావగంధాశ్మటంకణేనసమన్వితం । వజ్రమూషాగతం
ద్విత్రీకుక్కుటైర్మృతిమాప్నుయాత్॥ ౧౪౮॥

తా॥ తుత్థమును గంధకము మణిశిల వెలిగారము వీటితోచేర్చి నిమ్మపండ్లరసముతోనూరి వజ్రమూసయందునిచి రెండు లేక మూడు కుక్కుటపుటములిడిన తుత్థము భస్మమగు.

❊ కాంస్యము - ఇత్తడి - వీటిమారణము. ❊

వాక్యం॥కాంస్యరీత్యోర్మారణమనుపానంచాపితామ్రవజ్జ్ఞేయం॥ ౧౪౯॥

తా॥ కంచు ఇత్తడి వీటికి తామ్రమువలెనే మారణము అనుపానము వీటిని కల్పించవలయు.

❊ సిందూరమారణనిషేధము. ❊

శ్లో॥ సిందూరస్యప్రయోగోహినదృష్టఃకుత్రచిత్పృథక్ । తస్మాద్యు
క్తస్తయోజ్యముపదేశోగురోరితి॥ ౧౫౦॥

తా॥ సిందూరమారణ విధి వైద్యశాస్త్రమునందెక్కడయును వేఱుగజెప్పబడలేదు గాన గురూపదేశముచేతనే దానిని జేసికొనందగు.

※ శిలాజతుమారణవిధి. ※

శ్లో॥ శిలాయాంగంధతాలాభ్యాంమాతులుంగరసేనచ । పుటితం
హిశిలాధాతుర్మ్రియతేష్టోపలేనచ॥ ౧౫౧॥

తా॥ గంధకము తాళకము వీటిని మాదీఫలరసములో నూరి శిలాజతుకు కవచమిచ్చి చీలజేసి (౮) పిడకలతో పుటముడిన శిలాజతు భస్మమగు.

※ మండూరవిధి. ※

శ్లో॥ అక్షాంగారైర్ధమేత్కిట్టంలోహజంతద్గవాంజలైః । సేచయే
త్తప్తతప్తంతత్సప్తవారంపునఃపునః ॥ చూర్ణయిత్వాతతః క్వా
థైర్ద్విగుణైస్త్రిఫలాభవైః । ఆలోడ్యభర్జయేద్వహ్నౌమండూరం
జాయతేవరం॥ ౧౫౨॥

తా॥ తాండ్రబొగ్గులలో యినపచిట్టెమునునిచి నెట్టగనగువరకు తిత్తితో నూది గోమూత్రములో చల్లార్చవలయు. ఇటుల ఇనపచిట్టెమును ఏడుమార్లుకాచి చల్లార్చి చూర్ణముచేసి దానికి రెండింతల త్రిఫలములనువైచి కషాయముకాచి యందాచిట్టెచూర్ణమును వైచి గట్టియగునటుల మరలకాచి పిదప నాకుండకు చీలజేసి అడవిపిడకలతో గజపుటంబిడి స్వాంగశీతలమున నందలి మండూరమును గ్రహింపవలయు. ఇటుల జేయబడిన మండూరము శుద్ధమండూరమగుటచే దానిని రోగములయం దుపయోగింపందగు.

※ రసమారణము. ※

శ్లో॥ కాకోదుంబరికాదుగ్ధైరసంకించిద్విమర్దయేత్ । తద్దుగ్ధఘృష్ట
హింగోశ్చమూషాయుగ్మంప్రకల్పయేత్ ॥ క్షిప్త్వాతత్సంపు
టేసూతంతత్రముద్రాంప్రదాపయేత్ । ధృత్వాతంగోలకం
ప్రాజ్ఞోమృన్మూషాసంపుటేధికే ॥ పచేల్లఘుపుటేనైవసూత
కోయాతిభస్మతాం॥ ౧౫౩॥

తా॥ బ్రహ్మమేడిపాలతో పాదరసమును ఖల్వమునజక్కగమర్దించి పిదప యింగువను బ్రహ్మమేడిపాలతోనూరి దానిచే రెండుమూసలుజేసి యందాకమూసలో బ్రహ్మమేడిపాలలో మర్దించిన రసమునునిచి దానిపై మఱియొకమూసమూసి

సందులేకుండునటుల జక్కగచేర్చి బంధించి దీనిని తగుమైన మంటిమూసలోనునిచి దానిపై మఱియొక మూసనుమూసి జక్కగ చీలయిచ్చి యెరుపిడకలతో లఘుపుటం బిడిన పాదరసము బాగుగ భస్మంబగు.

※ అన్యచ్చ. ※

శ్లో॥ నాగవల్లీరసైర్ఘృష్టఃకర్కోటీకందగర్భితః । మృన్మూషాసం
పుటేపక్త్వాసూతోయాత్యేవభస్మతాం॥ ౧౫౪॥

తా॥ పాదరసమును తమలపాకురసములో నూరి కర్కోటీ (అనగా ఏరాపడ) వేళ్లనునూరి వుంటజేసి దానిమధ్యనునిచి ఆవుంటను మట్టిమూసలోపెట్టి చీలయిచ్చి గజపుటంబిడిన రసము భస్మమగు.

※ రససిందూరవిధి. ※

శ్లో॥ సూతంపంచపలంస్వదోషరహితంతత్తుల్యభాగోబలి । ద్వ్యాటం
కౌనవసాగరస్యతువరీకర్షశ్చసంమర్దితః । కుప్యాంకాచభువి
స్థితశ్చసికతాయంత్రేత్రిభిర్వాసరైః । పక్వోవహ్నిభిరుద్భవత్య
రుణభాఃసిందూరనామారసః॥ ౧౫౫॥

తా॥ శుద్ధిజేసినరసము (౫) పలములు, గంధకము (౫) పలములు, వెలిగారము పటికారము యివిప్రత్యేకముగ (౨) పలములు, నవాసాగరము(౨) పలములు కందులుకర్షప్రమాణము వీటిని ఖల్వమునందుమర్దించి కాచకుప్పియందునిచి దానిని వాలుకాయంత్రమునందు మూడుదినములువండిన రసము సిందూరమగు.

※ రసకర్పూరవిధి. ※

శ్లో॥ సంశుద్ధేపాద్రిరసంపూర్వంశోధయేచ్ఛుద్ధమానసే। పశ్చాచ్ఛుద్ధేన
ప్రత్యేకంతుల్యంకృత్వారసేనహి ॥ గైరికంఖటికామిష్టింసౌ
రాష్ట్రీంసైంధవంతథా । టంకణంక్షారలవణంమృత్స్నాఇచూ
ర్ణంసుసూక్ష్మకం ॥ ఏతచ్చూర్ణాన్వితంసూతంయామైకంమర్ద
యేత్తతః । ఊర్ధ్వపాతనకేయంత్రేవహ్నిందద్యాచ్ఛనైశ్శనైః॥
అహోరాత్రైస్త్రిభిశ్చతతోవైస్వాంగశీతలం। ఉద్ఘాట్యోర్ధ్వ
విలగ్నంవైరసంకర్పూరసంజ్ఞకం ॥ గృహీత్వాసర్వరోగఘ్నం
బలబుద్ధివివర్ధనం। వృంతాకశతకైస్స్వద్ధంభక్షితంగుణవత్తరం॥

తా॥ నిర్మలమగు మనస్సుగల ఓ ప్రియురాలా! శుద్ధిజేసిన పాదరసము, ఇందుకు సమము జేగురాయి, ఖటిక, ఇటికెరాయి, సౌరాష్ట్రి, సైంధవలవణము, వెలిగారము, క్షారలవణము, శ్రేష్ఠమగు మట్టి, వీటిచూర్ణములను పాదరసముతో కలిపి వొకరుఘాము మర్దించి ఊర్ధ్వపాతనయంత్రమునందునిచి నాలుగు అహోరాత్రములు మందాగ్నిచే పక్వముజేసి స్వాంగశీతలముగ దించి పైభాగమునందంటి యుండు రసమును యెత్తుకొనిన నది రసకర్పూరమనంబడు. ఇది సమస్తరోగముల నశింపంజేసి బలము బుద్ధి వీటివృద్ధిని గలుగంజేయు. మఱియు నీరసకర్పూరమును (౧౦౦) వంకాయలతో శుద్ధిచేసి భక్షించిన అనేకగుణములను గలుగంజేయు. రసకర్పూరమును వంకాయతో శుద్ధిజేయుటెట్లనిన:—వంకాయమధ్యలో రసకర్పూరమును వునిచి దానిని నిప్పుమీదబెట్టి ఆవంకాయ పాకమైనతోడనే యెత్తి అందులోనుండు రసకర్పూరమును యెత్తుకొని మఱియొక వంకాయలోపలనునిచి పాకము జేయవలయు. ఇటుల నూరువంకాయలతో పక్వము జేసిన ఆరసకర్పూరము మిగుల శ్రేష్ఠమైనదిగనుండు.

❊ హింగుళమారణము. ❊

శ్లో॥ వల్లమాత్రంతాలపిష్టంశరావేస్థాపయేత్తతః। తస్మిన్నర్ధస
మందేయంసకలందరదస్యచ ॥ పూరయేదార్ద్రకరసైర్ద్విగుణం
తత్రబుద్ధిమాన్।పుష్పాణిశాణమాత్రాణిపరితఃస్థాపయేత్తతః।
శరావసంపుటేదత్వాచుల్ల్యాంమధ్యాగ్నినాపచేత్ । ఘటికా
త్రయపర్యంతంతతఉత్తార్యపేషయేత్ । తాంబూలేగుంజమా
త్రంతుదేయంపుష్టికరంపరం। పాండౌక్షయేచశూలేచసర్వ
రోగేషుయోజయేత్॥ ౧౫౭॥

తా॥ వల్లప్రమాణము శుద్ధిజేసిన హరితాళచూర్ణమును మూకిటియందునిచి దానిలో కర్షప్రమాణము ఇంగిలీకమునునిచి, ఇంగిలీకమునకుగునటుల అల్లపురసముచే పూరించి, శాణప్రమాణము జిల్లేడుపూలను దానిపైపరచి మరియొకమూకిటిచే మూతబెట్టి చీలయిచ్చి పొయిమీదపెట్టి మూడుఘడియలు మధ్యాగ్నిచే పాకముజేసిన హింగుళము భస్మమగు. పిదప దించి స్వాంగశీతలమునదీసి నూరి దానిని తమలపాకులో గురిగింజప్రమాణము సేవించిన పాండువు - క్షయ - శూల- సమస్తరోగములు యివి నివరించుటయేగాక శరీరపుష్టి సగాగలుగు.

❊ అభ్రకమారణము. ❊

శ్లో॥ కృత్వాధాన్యాభ్రకంతత్తుశోషయిత్వాథమర్దయేత్ । అర్క
క్షీరైర్దినంఖల్వేచక్రాకారంచకారయేత్॥ వేష్టయేదర్కపత్రై
శ్చసమ్యగ్గజపుటేపచేత్ । పునర్మర్ద్యంపునఃపాచ్యంసప్తవా
రంప్రయత్నతః । తతోవటజటాక్వాథైస్తద్వద్దేయంపుటత్ర
యం। మ్రియతేనాత్రసందేహస్సర్వరోగేషుయోజయేత్ ।
మృతంత్వభ్రంహరేన్మృత్యుంజరాపలితనాశనం ॥ అనుపానై
శ్చసంయుక్తంతత్తద్రోగహరంపరం॥ ౧౫౮॥

తా॥ శుద్ధిజేసిన అభ్రకమును ఎండనెండిచి జిల్లేడుపాలతో నొకదినము మర్దించి బిళ్లచేసి యెండించి దానిపై జిల్లేడాకులుచుట్టి ప్రమిదెలయందునిచి చీలయిచ్చి అడవియేరుపిడకలతో గజపుటంబిడవలయు. ఇటుల జిల్లేడుపాలతో (౭) గజపుటంబులిడవలయు. పిదప దీనిని మఱ్ఱియూడలకషాయముతో నొకదినముమర్దించి మూడు గజపుటంబులిడవలయు. ఇటుల (పదిగజపుటంబులిడిన నిస్సంశయముగ అభ్రకము నిర్జీవితముగ భస్మంబగు.) ఈభస్మమును యుక్తానుపానములచే సేవించిన నది సర్వరోగములను నశింపంజేసి మృత్యువు, ముదిమి, వీటినితొలగించి తెల్లవెండ్రుకలను నల్లనగునటులంజేయు.

❊ గ్రంథాంతరే. ❊

శ్లో॥ వజ్రీక్షీరైరర్కదుగ్ధైర్ధేనుమూత్రైర్బలాజలైః।బ్రాహ్మీరుదంతీ
స్వరసైర్వాసాగ్నిశాల్మలీద్రవైః ॥ కూశ్మాండస్వరసైరేవందా
డిమీసలిలైస్తథా । వరాక్వాథేనగోజిహ్వాసలిలైరమృతాద్ర
వైః ॥ జాతీగోక్షురమేఘనాంకషాయైర్బర్బరీద్రవైః। శంఖ
పుష్పీరసైర్ద్రాక్షారసైర్మూలకజైరసైః ॥ రాతుసీతులసీముండీ
విశాలాసలిలైరపి। విదారీలతికాభృంగిముదాక్వాథైఃపృథక్పృ
థక్ ॥ సేతికాతపనక్వాథైరుగ్రగంధాశృతైరపి । సప్తకృత్వో
విశాలాక్షిపాచయేదభ్రకంతతః ॥ వటారోహకషాయేణకుకు
ద్రుమస్వరసైస్తథా।కపిత్థస్యామ్లికాయాశ్చఫలోద్భవరసేనచ॥
పృథగ్వింశపుటైరేవంపాచయేద్గగనంతతః। నింబూకస్వరసైః

పంచదశకృత్వోవిపాచయేత్ ॥ తత్సంఖ్యాకంపుటైరవంగుడ దుగ్ధవిమిశ్రితమ్। గవాందధియుతంతద్వద్ఘృతఖండవిమిశ్రితమ్॥ పాచయేదభ్రకంశుద్ధంరమ్యంరక్తతరంభవేత్ । చంద్రికారహితంశుద్ధమశుద్ధంస్యాత్తదన్వితమ్ ॥ పుటాన్యేవంసహస్రాణి భిషగ్బుధ్యాప్రదాపయేత్। అథవాకన్యకాద్రావైఃపుటేద్వార సహస్రకమ్॥ ౧౫౯॥

తా॥ జెముడుపాలు - జిల్లేడుపాలు - గోమూత్రము - ముత్తవపులగపుకషాయము - మండూకబ్రహ్మీరసము - రుదంతీరసము - అడ్డసరరసము - చిత్రమూలరసము - బూరుగరసము - గుమ్ముడురసము - దానిమ్మరసము - త్రిఫలాకషాయము - బరివెంకరసము - తిప్పతీగెరసము - జాజికషాయము - పల్లేరుకషాయము - తుంగముస్తలకషాయము - భార్గిరసము - పద్మపుతీగెరసము - ద్రాక్షరసము - ముల్లంగిరసము - బలురక్కసిరసము - తులసిరసము - బోడతరరసము - పాపరరసము - నేలగుమ్ముడుగడ్డకషాయము - గుంటగలగరరసము - మదాకషాయము - జీడిగింజలకషాయము - వెల్లుల్లికషాయము - వీటిలో ఒక్కొకమూలికారసమునందు ప్రత్యేకము ఏడేసిమార్లునూరి ఏడేసిమార్లుపుటము వేయవలయును. పిదప మఱ్ఱిఊడలకషాయములోనూరి (౨౦) పర్యాయములు పుటమువేయవలయు. ఈప్రకారము తెల్లగూడ్దుగురసము - వెలగపండురసము - చింతపండురసము - వీనిలో ప్రత్యేకప్రత్యేకము (౨౦) మార్లు పుటంబులిడవలయును. పిదప నిమ్మపండ్లరసములోనూరి (౧౫) పుటములువేయవలయు. ఈప్రకారముగానే బెల్లము - పాలు వీనిలోను ఆవుపెరుగులోను, నెయ్యి - ఖండశర్కరవీనిలోను (౧౫) పుటంబులిడవలయును ఇటుల(౧౦౦౦) పుటములువేసిన అభ్రకము చంద్రికలేనిదిగశుద్ధముగ మిగులరక్తవర్ణముతోగూడినదిగనుండు భస్మంబగును. చంద్రికతో (అనగా తళుకులతో) గూడియుండిన నదిశుద్ధము కాదు. నీయభ్రకమునుకలబంద రసములోనూరి(౧౦౦౦) పుటంబులిడిన శుద్ధభస్మంబగును.

❋ అన్యచ్చ. ❋

శ్లో॥ పీతామలకసౌభాగ్యపిష్టంచక్రికృతాభ్రకం । పుటితంషష్టివారాణిసింధూరాభంప్రజాయతే। క్షయాద్యఖిలరోగఘ్నంభవేద్రోగాపనుత్తయే॥ ౧౬౦॥

తా॥ పచ్చయిరుగుడురసము ఉసిరికరసము వెలిగారము వీటితో అభ్రకమునునూరి గుండ్రముగ బిళ్లజేసి (౬౦) పుటములువేసిన అభ్రకము సిందూరమగు దీనిని సేవించిన క్షయ మొదలగు సమస్తరోగములు నివర్తించు.

❋ హరితాళమారణము. ❋

శ్లో॥ పలమేకంశుద్ధతాళంకౌమారీరసమర్దితం । శరావసంపుటేక్షిప్త్వాయామాన్ద్వాదశకంపచేత్ । స్వాంగశీతంసమాదాయ తాలకంచమృతంభవేత్ । గలతుష్టంహరేచ్చైవతాలకంచన సంశయః॥ ౧౬౧॥

తా॥ ఒకపలము శుద్ధిజేసిన హరితాళమును కలబందరసముతోనూరి దానిని శరావమునందునిచి (౧౨) యామములువండిన హరితాళము భస్మమగు. పిదప దానిని స్వాంగశీతలముగదించి సేవించిన గళతుష్ఠరోగము నివర్తించు. (గళతుష్ఠరోగమనగా : రసికస్రవించుకుష్ఠరోగము.).

❋ వజ్రమారణము. ❋

శ్లో॥ తప్తంతప్తంతుతద్వజ్రంఖరమూత్రేనిషేచయేత్ । పునఃస్తాప్యంపునస్సేచ్యమేవంకుర్యాత్త్రిసప్తధా । మతుణ్ణైస్తాలకం పిష్ట్వాయావద్భవతిగోలకం । తద్గోలేనిహితంవజ్రంతద్గోళం వహ్నౌనాధమేత్ । సేచయేదశ్వమూత్రేణతద్గోలేచక్షిపేత్పునః । రుధ్వాధ్మాతంపునస్సేచ్యమేవంకుర్యాచ్చసప్తధా, ఏవం చక్రియతేవజ్రంచూర్ణంసర్వత్రయోజయేత్॥ ౧౬౨॥

తా॥ వజ్రమును అగ్నియందుకాచి గాడిదెమూత్రముతో (౨౧) మార్లు చల్లార్చవలయు. ఇటుల చల్లార్చినపిదప నల్లులు, తాళకము వీటిని ఉంటగనగువరకు మర్దించి దానిమధ్యంబున శుద్ధిజేసిన పై వజ్రమునునిచి మూసలోపెట్టి ఆమూసను కొలిమియందునిచి యందలి ముంటు చక్కగకాలినపిదప నందు గుఱ్ఱపుమూత్రమును కొంచముగచల్లి నావజ్రమును వెలికిదీసి మరల పైజెప్పినప్రకారమె నల్లులు, తాళకము వీటినినూరి యుంటజేసి యందు వజ్రమునునిచి పైజెప్పినరీతిగనే కొలిమిని నూది కొంచముగ గుఱ్ఱపుమూత్రమునుచల్లి వెలికిదీయవలయు. ఇటుల నేడుమార్లుజేసిన వజ్రము నిర్జీవమగు పిదప దీనిని ఖల్వమున చూర్ణముజేసి సర్వరోగంబులయందును బ్రయోగించవలయు.

❋ ప్రవాళమారణము. ❋

శ్లో॥ శోధయేద్వజ్రవచ్చైనంమారయేచ్చాపివజ్రవత్। అథవాత్వరు-
జేక్షీరేమారయేత్తే కుక్కుటేపుటే॥ ౧౬౩॥

తా॥ వజ్రమునకు విధించియుండు శుద్ధిప్రకారము పగడమును శోధనజేసి, వజ్రమారణమునకు చెప్పియున్నరీతిగ పగడమును పుటంబిడవలయు. లేక శుద్ధిజేయబడిన పగడమును జిల్లేడుపాలతో కుక్కుటపుటమిడిన నది భస్మంబగు.

❋ సర్వరత్నమారణము. ❋

శ్లో॥ కుమార్యాస్తండులీయేన స్తన్యేనచనిషేచయేత్ । ప్రత్యేకం
సప్తవేళాంచతప్తతప్తానికృచ్ఛ్రశః । మౌక్తికానిప్రవాళాని
తథారత్నాన్యశేషతః । క్షణాద్వివిధవర్ణానిమ్రియంతేనాత్ర
సంశయః।ఉక్తమౌక్తికవన్ముక్తాప్రవాళానిచమారయేత్ ।వజ్ర
వత్సర్వరత్నానిశోధయేన్మారయేత్తథా॥ ౧౬౪॥

తా॥ సూర్యకాంతమణి, ముత్తియము, పగడము, ఇవి మొదలగు రత్నములను అగ్నియందుకాచి కలబందరసము, చిత్రమూలరసము, చనుబాలు, వీటిలో ప్రతిదానిచేతను ఏడేసుమార్లు చల్లార్చిన నవి నిస్సందేహముగ భస్మంబగు. లేక స్వర్ణమాక్షికమును భస్మము జేసినటులనే ముత్తియమును పగడమును భస్మముజేయందగు. లేక వజ్రమును శోధన మారణంబులు జేసినటులనే,యితరరత్నములను సగా శోధనమారణంబులు జేయవలయు.

ఇతి శ్రీమదాంధ్రీ భాషానువాదభూషితే అనుపానరత్నాకరే
ధాతూపధాతురసోప రస,రత్నోపరత్న,విషోపవిషా
ణాం మారణ వివేకకథనన్నామ
పంచమస్తరంగః.

శ్రీరస్తు.

శ్రీమద్ధన్వంతరయేనమః.

ఆంధ్రతాత్పర్యసహిత

అనుపానరత్నాకరము.

షష్ఠస్తరంగము.

❋ పక్వసువర్ణభస్మగుణము. ❋

శ్లో॥ స్వర్ణంశీతంపవిత్రంక్షయవమికసనశ్వాసమేహాస్రపిత్త । త్రై
ణ్యక్ష్వేడక్షతాస్రప్రదరగదహరం స్వాదుతిక్తంకషాయం ।
వృష్యంమేధాగ్నికాంతిప్రద మథమధురంకార్శ్యహంచత్రిదో
షాఘ్నం । మాదాపస్మారశూలజ్వరజిదపివపుర్బృంహణంనేత్ర
పథ్యం॥ ౧౬౫॥

తా॥ స్వర్ణభస్మము చలవగను, పరిశుద్ధముగను,రుచికరముగను, చేదుగను, వగరుగను, వీర్యవృద్ధికరముగను, సూక్ష్మబుద్ధికరముగను, దీపనకారిగను, కాంతికరముగను, తీపుగనునుండు. మఱియుక్షయ - వాంతి - కాస - శ్వాస - మేహము - రక్తపిత్తము - బలహీనత - విషము - గాయము - రక్తదోషము - ప్రదరము - కృశత్వము - త్రిదోషములు - ఉన్మాదము - అపస్మారము- శూల - జ్వరము వీటిని నివర్తింపంజేయుటయేగాక శరీరపుష్టి, నేత్రములకుహితము వీటినిసగా గలుగంజేయు.

శ్లో॥ మృతంహాటకందివ్యకాంతింతనోతిక్షతశ్వాసకాసక్షయంపిత్త
వాతౌ । ప్రమేహగ్రహణ్యాతిసారంచకుష్ఠంజ్వరహంతిచా
ఖండకందర్పదంచ॥ ౧౬౬॥

తా॥ స్వర్ణభస్మము, గాయము, కాస, శ్వాస, క్షయరోగము, వాతము, పిత్తము, ప్రమేహము, గ్రహణి, అతిసారము, కుష్ఠువు, జ్వరములు వీటినినివర్తింపంజేయుటయేగాక శరీరమునకు దివ్యమైనకాంతి, మిగులకామవృద్ధి వీటినిసగా గలుగంజేయు.

శ్లో॥ స్వర్ణంతిక్తంకషాయంమధురమతివయఃస్థాపనంకాంతిదంచ।
వృష్యంహృద్యంచబల్యంరుచికరమఖిలంవాగ్విశుద్ధిప్రదంచ ।
ఆయుర్ధంనైవలీనాంహరణమచిరతోనాశనందుర్విషాణాం ।
రోగేశోన్మాదమాంద్యంజ్వరపరిహరణంసర్వరోగాభినాశం॥

తా॥ స్వర్ణభస్మము చేదుగను, వగరుగను, మధురముగను, ముసలితనమునుబోగొట్టునదిగను, కాంతి, వీర్యవృద్ధి, మనస్సంతోషము, బలము, రుచి, విశేషబుద్ధి, వాక్పటుత్వము, ఆయుర్వృద్ధి వీటిని గలుగంజేయునదిగనునుండు. మఱియు నిది మొదలు, దుష్టవిషము, ఉన్మాదము, జ్వరము యివి మొదలైన సర్వరోగములను బోగొట్టును.

శ్లో॥ స్వర్ణంవిధత్తేకిలరోగనాశంకరోతిసౌఖ్యంప్రబలేంద్రియత్వం। శు
క్రస్యవృద్ధింబలతేజరుద్ధింక్రియాసుయుక్తించయుతంచహేమం॥

తా॥ పక్వస్వర్ణభస్మము సర్వరోగములను బోగొట్టునదిగను, ఇంద్రియములకు పటుత్వమును గలుగజేయునదిను, శరీరమునకు సౌఖ్యమునుగలుగజేయునదిగను, శుక్రము, బలము, తేజస్సు వీటివృద్ధిని గలుగజేయునదిగను, సర్వశోధనాది క్రియలను గలుగజేయునదిగనునుండు.

శ్లో॥ తపనీయంమృతంకాంతింకందర్పంతనుతేతథా । వాతంపిత్తం
ప్రమేహంచకాసంశ్వాసంతుతంక్షయం ॥ గ్రహణీమతిసారం
చజ్వరంకుష్ఠంవిషంహరేత్ । వయసఃస్థాపనంస్వర్యబల్యం
వృష్యంరుచిప్రదం॥ ౧౬౯॥

తా॥ స్వర్ణభస్మము, కాంతి, కామోద్దీపనము, స్థిరయౌవనము, స్వరము, బలము, శుక్రము వీటివృద్ధి యివిగలుగు. మఱియు వాతము, పిత్తము, ప్రమేహము కాసము, శ్వాసము, క్షతము (గాయము) క్షయ, గ్రహణి, అతిసారము, జ్వరము, కుష్ఠువు, విషము వీటిని నశింపంజేయు.

❋ అపక్వసువర్ణభస్మదోషము. ❋

శ్లో॥ బలంచవీర్యంహరతేనరాణాంరోగవ్రజాన్పోషయతీహకాయే। అ
సౌఖ్యకార్యంచసదైవహేమాఽపక్వంసదోషంమరణంకరోతి॥

తా॥ అపక్వ స్వర్ణభస్మము, బలము వీర్యము వీటినాశనము, శరీరమునందు రోగప్రాబల్యము, ఎల్లప్పుడు అసౌఖ్యము, మరణము వీటిని గలుగంజేయు.

❋ అపక్వస్వర్ణదోషశాంతి. ❋

శ్లో॥ అభయాసితయాభుక్తాత్రిదినంనృభిరంగనే। హేమదోషహరీఖ్యా
తాసత్యంసత్యంనసంశయః॥ ౧౭౧॥

తా॥ కరకచూర్ణము, తెల్లచక్కెర వీటిని సమముగచేర్చి మూడుదినములు పుచ్చుకొనిన అపక్వమైన స్వర్ణభస్మసేవనచే గలిగిన దోషములు నిస్సందేహముగ నశించు.

❋ పక్వరౌప్యభస్మగుణము. ❋

శ్లో॥ తారంచతారయతిరోగసముద్రపారం దేహస్యసౌఖ్యదమిదం
పలితంనిహంతి । హంతిహరోగవిషదోషమలంప్రసహ్యావృ
ష్యంపునర్నవకరంకురుతేచిరాయుః॥ ౧౭౨॥

తా॥ రౌప్యభస్మము, రోగమనెడి విషముయొక్క దోషమును బలాత్కారముగహరించి రోగమనెడి సముద్రమును దాటించుటయేగాక దేహసౌఖ్యము- పలితనాశనము - వీర్యవృద్ధి - వార్ధకమునుపోగొట్టి యవ్వనము - దీర్ఘాయువు వీటిని గలుగంజేయు.

శ్లో॥ తారంకరోత్యామయసింధుపారంపిత్తాపహంవాతకఫాసిహ
న్తి। గుల్మంప్రమేహంశ్వసనంచకాసంప్లీహక్షయక్షీణయకృద్వి
షార్తిమ్ ॥ వలీపలితనాశనంక్షుధాకాంతిపుష్టిదం। పాండు
శోఫహందదాతిచాయుషంనృణామిదం॥ ౧౭౩॥

తా॥ రౌప్యభస్మము విశేషముగ సర్వరోగములను హరింపంజేయు. మఱియు పిత్తము - వాతము - కఫము - గుల్మము - ప్రమేహము - శ్వాస - కాస ప్లీహము - క్షయరోగము - క్షీణత్వము - యకృత్తు - విషము - వళులు - పలితము - శోఫ - వీటినినివర్తింపంజేయుటయేగాక శరీరకాంతి శరీరపుష్టి - ఆయుర్వృద్ధి వీటిని సగాగలుగంజేయు.

❋ అపక్వరౌప్యభస్మదోషము. ❋

శ్లో॥ అశుద్ధంరజతంకుర్యాత్పాండుకండుగళగ్రహాన్ । వివిధంవీర్య
నాశంచబలహానింశిరోరుజం॥ ౧౬౪॥

తా॥ అపక్వ రౌప్యభస్మము, పాండువు, దురద, గళగ్రహము, పలువిధములగు వీర్యనాశనము, బలహాని, తలనొప్పి వీటిని గలుగంజేయు.

శ్లో॥ తారంచదేహస్యకరోతితాపంవిడ్గంధతాంయచ్ఛతిశుక్రనాశం
అపాటవంవీర్యబలప్రహానింమహాగదాన్పోషయతీహకాయే॥

తా॥ అపక్వ రౌప్యభస్మము, శరీరమునందు జ్వరతాపము, మలమువల దుర్గంధము, శుక్రక్షయము, దుర్బలము, వీర్యహాని, రోగప్రాబల్యము వీటినిగలుగంజేయు.

❋ అపక్వరౌప్యదోషశాంతి. ❋

శ్లో॥ శర్కరాంమధుసంయుక్తాం సేవయేద్యోదినత్రయం । అపక్వ
రౌప్యదోషేణవిముక్తస్సుఖమశ్నుతే॥ ౧౬౫॥

తా॥ శర్కరయందు తేనెవైచి కలిపి దానిని మూడుదినములు సేవించిన అపక్వ రౌప్యభస్మసేవనచే గలిగిన దోషములన్నియు తొలగు.

❋ పక్వతామ్రభస్మగుణము. ❋

శ్లో॥ కుష్ఠప్లీహజ్వరకఫమరుచ్ఛ్వాసకాసార్తిశోషాస్తంద్రాశూలో
దరకృమివమీపాండుమోహాతిసారాన్ । అర్శోగుల్మక్షయ
భ్రమశిరోవ్యాధిమేహాదిహిక్కాశ్శుద్ధంశుల్బంహరతిసతతం
వహ్నివృద్ధింకరోతి॥ ౧౬౬॥

తా॥ శుద్ధమైన తామ్రభస్మము, కుష్ఠువు, ప్లీహ, జ్వరము, కఫము, వాతము, శ్వాస, కాస, వాపు, తంద్ర, శూల, ఉదరరోగము, కృమిరోగము, వాంతి, పాండువు, మూర్ఛ, అతిసారము, మూలవ్యాధి, గుల్మరోగము, క్షయ, భ్రమ, శిరోరోగము, ప్రమేహము మొదలగు రోగములు, ఎక్కిళ్లు, వీటిని బోగొట్టుటయే గాక అగ్నిదీపనమును సహాగలుగంజేయు.

శ్లో॥ కాసంశ్వాసంకఫంవాతంప్లీహానముదరంకృమీన్ । కుష్ఠంశూ
లంజ్వరంతంద్రావమింశోఫంచపాండుతాం। మోహమర్శాంసి
సారంచక్షయంగుల్మంశిరోవ్యథాం। హిక్కాంమేహంభ్రమం
హంతిరవిర్వహ్నింవిభోధయేత్॥ ౧౬౭॥

తా॥ తామ్రభస్మము, కాస, శ్వాస, కఫము, వాతరోగము, ప్లీహ, ఉదరరోగము, క్రిమిరోగము, కుష్ఠువులు, శూలలు, జ్వరములు, తంద్ర, వాంతి, వాపు, పాండువు, మూర్ఛ, అర్శస్సు, అతిసారము, క్షయ, గుల్మము, తలనొప్పి, ఎక్కిళ్లు, ప్రమేహము, భ్రమము, వీటినిహరింపజేయుటయే గాక అగ్నిదీపనమును సగా గలుగంజేయు.

శ్లో॥ వహ్నింప్రదీపయతినాశయతీహకుష్ఠమర్శాంసిపాండురప్రమేహ
గదంసశోఫం । అన్యాశ్చమస్తరగదానఖిలాస్తనూత్థాంస్తా
మ్రంప్రయుక్తమచిరాశ్చనిహంతిశీఘ్రం॥ ౧౬౮॥

తా॥ శుద్ధమగు తామ్రభస్మము కుష్ఠువు, మూలవ్యాధి, పాండువు, ప్రమేహము, వాపు యివిమొదలైన అసాధ్యరోగంబులన్నియు అతిత్వరలో నివర్తించుటయే గాక దీపనమును సగాగలుగంజేయు.

❋ అపక్వతామ్రభస్మదోషము. ❋

శ్లో॥ ఏకోదోషోవిషేతామ్రేత్వసమ్యఙ్మారితేఽష్టతే। దాహస్వేదోఽ
రుచిర్మూర్ఛాక్లేదోరేకోవమిభ్రమః॥ ౧౬౯॥

తా॥ విషమునకు వొక్కదోషమేనుండును. తామ్రభస్మము అపక్వముగనుండిన దాహము, స్వేదము, అరుచి, మూర్ఛ, శరీరమందలి జిగటు, రేకమనేరోగము, వాంతి, భ్రమము యిటుల యెనిమిదివిధములయిన దోషములుగలిగియుండుగాన నిది విషమునకంటె క్రూరమని యెరుంగవలయు.

శ్లో॥ పాకేనహీనంవమంకరోతివిరేచనంతాపమతోతిమూర్ఛాం।
హన్త్యాయురుస్పైర్శ్చమోహపాకేశుక్రాపహందేహబలా
పహారీ॥ ౧౭౧॥

తా॥ అపక్వమగు తామ్రభస్మము వమనము, విరేచనము, సంతాపము, అతిమూర్ఛ, భ్రమము, మోహము, పాకము, శుక్రక్షయము, దుర్బలము వీటిని గలుగజేయుటయేగాక ఆయువునుసగానశింపంజేయు.

శ్లో॥ తామ్రమపక్వంవమనంవిరేకతాపాదికంభ్రమంమూర్ఛాం।మో
హంబలస్యనాశంకరోతిశుక్రస్యచాయుషశ్చాపి॥ ౧౮౨॥

తా॥ అపక్వమైన తామ్రభస్మసేవనచే వమనము, విరేచనము, తాపము, భ్రమ, మూర్ఛ, ప్రమేహము, బలనాశము, వీర్యనాశము, ఆయుక్షీణత యివిగలుగు.

❊ అపక్వతామ్రదోషశాంతి. ❊

శ్లో॥ మునిబ్రీహిసితాపానంవాధాన్యాకంసితాంచకైః। తామ్రదో
షమశేషంవైపిబన్హన్యాద్దినత్రయాత్॥ ౧౮౩॥

తా॥ తెల్లచక్కెర, అడవిధాన్యపుబియ్యము లేక ధనియాలు, వీటిని సమముగచేర్చి వుదకములోనూరి మూడుదినములు ప్రాతఃకాలములయందు సేవించిన అనగా పానముజేసిన అపక్వతామ్రభస్మసేవనచేగలిగిన దోషములు హరించు.

❊ పక్వవంగభస్మగుణము. ❊

శ్లో॥ బల్యందీపనపాచనంరుచికరంప్రజ్ఞాకరంశీతలం। సౌందర్యం
కవివర్ధనంహృతరుజంచారోగతాకారకం॥ ధాతుస్థైర్యకరం
క్షయక్షయకరంసర్వప్రమేహాపహం। వంగంభక్షయతోనర
స్యనభవేత్స్వప్నేపిశుక్రక్షయః॥ ౧౮౪॥

తా॥ పక్వవంగభస్మము క్షయ, ప్రమేహము వీటిని నివర్తింపంజేయుటయేగాక బలకరముగను, దీపనకారిగను, జీర్ణకారిగను, రుచికరముగను, తీవ్రబుద్ధిని గలుగజేయునదిగను, శీతలముగను, సౌందర్యకరముగను, కవిత్వశక్తికరముగను, రోగహరముగను, ఆరోగ్యకరముగను, వీర్యస్తంభనకారిగనునుండు. మఱియు వంగభస్మము సేవించువానికి స్వప్నమునందు సగావీర్యనాశనము గలుగదు.

❊ వంగేశ్వరగుణము. ❊

శ్లో॥ భ్రమతమకకఫేవాశ్వాసకాసక్షయేవావిషరుధిరకకీలేవాతపిత్త
ప్రమేహేజ్వరగ్రహణి సశూలేకుష్ఠపాండ్వల్పవీర్యే బహుగద
వతిశస్తోగమ్యవంగేశ్వరోసౌ॥ ౧౮౫॥

తా॥ శుద్ధమగు వంగేశ్వరరసము భ్రమ, తమము, కఫము, శ్వాస, కాస, క్షయ, విషవికారము, రక్తవికారమువలన గలిగినపీడ, వాతము, పిత్తము, ప్రమేహము, జ్వరము, గ్రహణి, శూల, కుష్ఠువు, పాండువు, చిక్కిపోవుటయివిమొదలైన అనేకరోగములను హరింపంజేయు.

శ్లో॥ భ్రమతిమిరకఫప్రమేహకాసాన్ శ్వసనపవనపిత్తరక్తదోషాన్।
గ్రహణిగదసశూలకుష్ఠపాండుజ్వరగదమపిహంతివంగరాజః॥

తా॥ వంగేశ్వరరసమును సేవించుటవలన భ్రమ, తిమిరరోగము, కఫము, ప్రమేహము, కాస, శ్వాస, వాతము, పిత్తము, రక్తదోషము, సంగ్రహణి, శూల, కుష్ఠము, పాండువు, జ్వరము యివితొలగు.

శ్లో॥ శ్వసనమేహసమీరణనాశనః ప్రదరశూలయకృత్కఫపాండుహృ
త్। భ్రమవమిక్షయజిద్బలవీర్యకృత్సకలరోగహరశ్శుచివంగకః॥

తా॥ వంగభస్మము, శ్వాస, ప్రమేహము, వాతము, ప్రదరరోగము, శూల, యకృత్తు, కఫము, పాండువు, భ్రమ, వాంతి, క్షయ యివిమొదలైన సర్వరోగములను నశింపంజేయుటయేగాక బలము, వీర్యము వీటినిసగా గలుగంజేయు.

❊ అపక్వవంగభస్మదోషము. ❊

శ్లో॥ పాకేనహీనఃఖలువంగకోసౌకుష్ఠానిగుల్మానిమహాన్తిరోగాన్।
పాండుప్రమేహాపచివాతశోణితంబలాపహారంకురుతేనరాణామ్॥

తా॥ అపక్వమగు వంగభస్మము కుష్ఠువు, గుల్మము, యివిమొదలైన గొప్పరోగంబులు, పాండువు, ప్రమేహము, అపచి, వాతము, రక్తవికారము, కామక్షయము వీటిని గలుగంజేయు.

శ్లో॥ యద్యపక్వంభవేద్వంగంగుల్మకుష్ఠప్రమేహకృత్। వాతశోణిత
మందాగ్నిపాండుదౌర్బల్యరుక్ప్రదమ్॥ ౧౮౯॥

తా॥ అపక్వమైన వంగభస్మము, గుల్మము, కుష్ఠువు, ప్రమేహము, వాతము, రక్తదోషము, అగ్నిమాంద్యము, పాండువు, దుర్బలము వీటిని గలుగంజేయు.

❋ అపక్వవంగదోషశాంతి. ❋

శ్లో॥ మేషశ్రుంగింసితాయుక్తాంయస్సేవతిదినత్రయం । వంగదోష
విముక్తోసౌసుఖంజీవతిమానవః॥ ౧౯౦॥

తా॥ తెల్లశర్కర, వద్దివేరుపట్టచూర్ణము వీటిని సమముగజేర్చి మూడు దినములు సేవించిన అపక్వ వంగభస్మదోషమువలన గలిగిన రోగములన్నియు నివర్తించు.

❋ పక్వజసదభస్మగుణము. ❋

శ్లో॥ జసదంతువరంతిక్తంశీతలంకఫపిత్తహృత్ - చక్షుష్యంపరమం
మేహంపాండుంశ్వాసంచనాశయేత్॥ ౧౯౧॥

తా॥ పక్వమగు సత్తుభస్మము వగరుగను, చేదుగను, శీతలముగను, నేత్రములకు మిగుల హితకారిగనునుండు. మఱియు నిది కఫము,పిత్తము, ప్రమేహము, పాండువు, శ్వాస వీటిని నశింపజేయు.

శ్లో॥త్రిదోషప్రమేహాగ్నిమాన్ద్యాక్షిరోగానతీసారపిత్తజ్వరాజీర్ణకా
సాన్ । విబంధామవాతంహరేద్రీతిహేతుర్వమింశూలశీత
జ్వరాస్రస్రుతీశ్చ॥ ౧౯౨॥

తా॥ జసద (సత్తు) భస్మసేవనచే త్రిదోషము, ప్రమేహము, అగ్నిమాంద్యము, నేత్రరోగము, అతిసారము, పిత్తజ్వరము, అజీర్ణము, కాస, మలబంధము, ఆమవాతము, వాంతి, శూల, శీతజ్వరము, రక్తాతిసారము యివినివర్తించు.

❋ అపక్వజసదభస్మదోషము. ❋

శ్లో॥ అపక్వంజసదంరోగాన్ప్రమేహాజీర్ణమారుతాన్ । వమింభ్రమంకరోత్యేనంశోధయేన్నాగవత్తతః॥ ౧౯౩॥

తా॥ అపక్వమగు సత్తుభస్మము, ప్రమేహము, అజీర్ణము, వాతరోగములు, వాంతి, భ్రమ వీటిని గలుగజేయునుగాన నాగము శుద్ధిజేయురీతిగా దానిని శుద్ధి చేసి పుచ్చుకొనవలయు.

❋ అపక్వజసదదోషశాంతి. ❋

శ్లో॥ బాలాభయాంసితాయుక్తాంసేవయేద్యోదినత్రయం । జసద
స్యవికారోస్యానాశమాయాతినాన్యథా॥ ౧౯౪॥

తా॥ కరకపిందెల చూర్ణమునందు శర్కరవైచి మూడుదినములుసేవించిన అపక్వమగు సత్తుభస్మసేవనచేగలిగిన దోషమునివర్తించు.

❋ పక్వనాగభస్మగుణము. ❋

శ్లో॥ క్షయపవనవికారే గుల్మపాండ్వామయేషుభ్రమ కృమికఫశూ
లే మేహకాసామయేషు । గ్రహణిగుదగదేష్వైనష్టవహ్నౌప్రశస్త
శ్శుభవిధకృతనాగః కామపుష్టిందదాతి॥ ౧౯౫॥

తా॥ నాగభస్మము, క్షయ, వాతవికారము, గుల్మము, పాండువు, భ్రమ క్రిమి, కఫము, శూల, ప్రమేహము, కాస, సంగ్రహణి, భగందరము, అగ్నిమాంద్యము యివిమొదలయిన వ్యాధులను బోగొట్టుటయేగాక వీర్యవృద్ధిని సగాగలుగంజేయు.

శ్లో॥ నాగోవానాగశతతుల్యబలందదాతివ్యాధీంశ్చనాసయతి జీవిత
మాతనోతి । వాయుంకృమీనపినిహంతి సతిక్తమేవంవృష్యంచ
పిత్తకరమాశు మృతంనిహంతి॥ ౧౯౬॥

తా॥ నాగభస్మము నూరుయేనుగులబలమును పుట్టించునదిగను, సమస్తరోగముల నశింపజేయునదిగను, ఆయుస్సును వృద్ధిజేయునదిగను, వాతము, కృమి యివిమొదలయిన రోగములబోగొట్టునదిగను, చేదుగను, శీతకారిగను, వీర్యవృద్ధికరముగను, పిత్తకరముగను, అకాలమృత్యువును నివర్తించునదిగనునుండు.

శ్లో॥ వాతరోగం క్షయంగుల్మంపాండుశూలభ్రమాన్కఫం। వహ్ని
మాంద్యం శుక్రదోషం కాసార్శోగ్రహణీకృమీన్ ॥ అపమృ
త్యుంనిహంత్యాసు శతనాగ సమంబలం। దదాతిచాయుషోవృ
ద్ధించేత్కృతం విధినాప్రియే॥ ౧౯౭॥

తా॥ ఓప్రియురాలా ! శాస్త్రానుసారముగ క్రమముగాచేయబడిన నాగభస్మము, వాతము, క్షయరోగము, గుల్మము, పాండువు, శూల, భ్రమ, కఫము, అగ్నిమాంద్యము, శుక్రదోషము, కాస, అర్శోరోగము, సంగ్రహణి, క్రిమి, అపమృత్యువు వీటిని నశింపజేయుటయేగాక నూరుయేనుగులబలము, ఆయుర్వృద్ధి వీటిని సగాగలుగంజేయు.

* అపక్వనాగభస్మదోషము. *

శ్లో॥ కుష్ఠాని గుల్మారుచిపాండురోగాన్ క్షయం కఫం రక్తవికార
కృచ్ఛ్రం । జ్వరాశ్మరీశూలభగందరాఢ్యంనాగంహ్యపక్వం కు
రుతేనరాణాం॥ ౧౯౮॥

తా॥ అపక్వమగు నాగభస్మము కుష్ఠువు, గుల్మరోగము, అరుచి, పాండువు, క్షయ, కఫము, రక్తవికారము, మూత్రకృచ్ఛ్రము, జ్వరము, అశ్మరిరోగము, శూల, భగందరరోగము వీటినిగలుగంజేయు.

* అపక్వనాగదోషశాంతి. *

శ్లో॥ హేమాహరీతకీంసేవేత్ సితా యుక్తాందినత్రయం । అపక్వ
నాగదోషేణవిముక్త స్సుఖమేధతే॥ ౧౯౯॥

తా॥ వస, కరక్కాయ వీటినిచూర్ణించి అందులో శర్కరకలిపి దానిని మూడుదినములుసేవించిన అపక్వనాగభస్మ సేవనజే గలిగిన వ్యాధులు నివర్తించు.

* పక్వలోహభస్మగుణము. *

శ్లో॥ లోహంమృతంకజ్జలసన్నిభంతుభుంక్తేసదాయోరస రాజయు
క్తం । తస్యైవదేహేన భవంతి రోగామృతోపికామః పునరే
తిధామ ॥ ఆయుఃప్రదాతాబలవీర్య కర్తారోగస్యహర్తామద
నస్యకర్తా । అయస్సమానం నహికించిదన్య ద్రసాయనం శ్రే
ష్ఠతమంవదంతి॥ ౨౦౦॥

తా॥ కజ్జలిలోసదృశమగు లోహభస్మము శుద్ధిజేయబడిన పాదరసము వీటినిజేర్చి సేవించిన శరీరమునందు యెట్టిరోగమును కలుగకుండుటయేగాక కామహీనులకు అధికకామమును సగాగలుగంజేయు. మఱియు నీలోహభస్మము ఆయుర్వృద్ధి, బలము, వీర్యము, కామవృద్ధి వీటిని గలుగజేసి సమస్తరోగములను హరింపంజేయు. గాన యీ భస్మముతో సమానమైనదియొద్దియు లేదనియును, సమస్తరసంబులలో లోహభస్మమే శ్రేష్ఠమైనదియును వైద్యవేత్తలు చెప్పెదరు.

శ్లో॥ లోహోజంతువికార పాండుపవనక్షీణత్వ పిత్తామయస్థౌల్యా
ర్శోగ్రహణీజ్వరార్తికఫజిచ్ఛోఫప్రమేహప్రణుత్ । గుల్మప్లీహ

విషాపహంబలకరం కాంతాజనానందకం ॥ సౌఖ్యాలంబిరసా
యనం మృతిహరందృష్టేశ్చకాంతిప్రదం । ఆమవాతగదేషుశో
ఫనం పాండుమేహాగదనాశనేగజః । దుష్టకుష్ఠపలితాస్రవాత
జిత్సాన్యజ్జరామృతివలీవినాశనః॥ ౨౦౧॥

తా॥ లోహభస్మము జంతువికారము, పాముకాటువిషము, పాండురోగము, వాతక్షీణత్వము, పిత్తరోగము, శరీరస్థూలత్వము, మూలవ్యాధి, సంగ్రహణి, జ్వరము, కఫము, శోఫ, ప్రమేహము, గుల్మము, ప్లీహము, ముసలితనము, నేత్రరోగము, ఆమవాతము, మహాకుష్ఠువులు, శ్వేతకుష్ఠము, రక్తవికారము, మృత్యువు, వళులు, పలితము (వెండ్రుకలు నెఱయుట) యివిమొదలైన వ్యాధులను బోగొట్టుటయేగాక మిక్కిలి బలము, పెక్కు స్త్రీలతోరమించు శక్తి వీటిని సగాగలుగంజేయు.

శ్లో॥ శశోఫపాండుక్షయకామలామయ ప్రమేహ హావీరహలీమకా
ని।తత్కేవలంలోహమిదంనిహంతినిసేవితంహ్యాత్మవతానరేణ॥

తా॥ లోహభస్మ సేవనచే శోఫతోగూడినపాండువు, క్షయ, కామిల, ప్రమేహము, హలీమకము యివిమొదలైన వ్యాధులు నివర్తించు.

శ్లో॥ పాండుంఖండయతిక్షయం క్షపయతి త్రైణ్యం క్షిణోతి క్షణా
త్కాసంనాశయతిభ్రమాంశమయతిశ్లేష్మాణయంఖాదతి।అర్శో
గుల్మసమూలపీనస వమిశ్వాసప్రమేహారుచిం శీఘ్రంనాశయతి
ప్రభూతగుణకృల్లోహంపరంమారితం॥ ౨౦౩॥

తా॥ లోహభస్మము పాండువు, క్షయ, క్షీణత్వము, కాస, భ్రమ, శ్లేష్మరోగము, అర్శస్సు, గుల్మరోగము, పీనస, వాంతి, శ్వాస, ప్రమేహము, అరుచి వీటిని హరింపంజేయు.

శ్లో॥ మృగవిలోచనకుంజరగామిని శ్రుణువదామ్యయి లోహగుణా
నహం । సువిధినామారితమేవహరత్యయః క్రిమిసమీరణపాండు
విషజ్వరాన్ । భ్రమవమిశ్వసనగ్రహణీగదానాఫ జరాకసన
క్షయకామలాః । అరుచిపీనసపిత్తప్రమేహకాన్ గుదజగుల్మరు
జామసమీరణాన్ ॥ ప్లీహస్థౌల్యవినాశనంబలకరం కాంతాజ

నానందదం । క్షీణత్వంవిధునోతి దృష్టిజనకం శోఫాపహంకు
ష్ఠనుత్ ॥ భుక్తంశుద్ధరసేంద్రసంయుతమిదం సర్వామయధ్వం
సనం । కాంతాత్స్రేష్ఠరసాయనం నహిపరంకాంతే ఽ స్తిబిం
బాధరే॥ ౨౦౪॥

తా॥ లేడి నేత్రములతో సమానమగు నేత్రములుకలదియును, మదించిన యేనుగ నడకవంటి నడకగలదియునునగు ఓప్రియరత్నమా! లోహభస్మగుణమును చెప్పెదనువినుము, శాస్త్రోక్తముగ పక్వముచేయబడిన లోహభస్మము, క్రిమి, వాతరోగము, పాండువు, విషము, జ్వరము, భ్రమ, వాంతి, శ్వాస, గ్రహణి, కఫము, మదిమి, కాస, క్షయ, కామిల, అరుచి, పీనస, పిత్తము, ప్రమేహము, అర్శస్సు, గుల్మము, ఆమవాతము, ప్లీహ, స్థౌల్యము కృశత్వము, శోఫ, కుష్ఠువు, వీటిని హరింపంజేయుటయేగాక రతిసలుపునపుడు స్త్రీలకు సంతోషమునుపుట్టించునట్టి సమర్థత, కండ్లకు నైర్మల్యము వీటినిసగా గలుగంజేయు. దొండపండువంటి పెదవిగల ఓ స్త్రీరత్నమా ! లోహభస్మమును శుద్ధిజేసిన పాదరసముతోసేవించిన సమస్తరోగములుతొలగు గాన యీలోహభస్మమునకంటె రసాయనములలో శ్రేష్ఠమైనదియేదియునులేదు.

శ్లో॥ అల్పౌషధస్తోకపుటైర్విహీనగంధకపారదైః । అపక్వలోహజం
చూర్ణమాయుఃక్షయకరంపరం ॥ షణ్ఢత్వకుష్ఠామయమృత్యుదం
భవేత్ హృద్రోగశూలౌ కురుతేశ్మరీంచ । నానారుజానాం
చతథాప్రకోపంకరోతి హృల్లాసమశుద్ధలోహం॥ ౨౦౫॥

తా॥ అయోమారణమునకు చేర్చవలసిన ఔషధములు తక్కువైనను లేక పుటములు తక్కువైనను, గంధకము, పారదము యివి మిళితముకాకపోయినను లోహభస్మము అశుద్ధమగు. ఇట్టిలోహభస్మమును సేవించిన ఆయుస్సు క్షీణించు. మఱియు నిది షండత్వము - కుష్ఠము - మృత్యువు - హృద్రోగము- శూల-అశ్మరి-నానావిధరోగములు - హృల్లాసరోగము వీటినిగలుగంజేయు.

శ్లో॥ విషంక్లేదంకరోత్యేవవీర్యంకాంతింనిహంతిచ । అపక్వంహియ
తోలోహంతతస్సమ్యగ్విపాచయేత్॥ ౨౦౬॥

తా॥ అపక్వమగు లోహభస్మము విషము, క్లేదము వీటినిగలుగంజేయు, మఱియు నిది వీర్యము - కాంతివీటిని నశింపంజేయు. గనుక లోహమును శుద్ధభస్మమగునటుల చక్కగపక్వముజేసి దానిని సేవించవలయు.

శ్లో॥ గరళంక్లమవాంతివీర్యహాఇతిదోషాఃప్రవదంతిలోహకే । అథ
శోధనభావకాన్ పుటాన్ విధినైకేనవదంతిసూరయః॥ ౨౦౭॥

తా॥ లోహమునకు విషము, గ్లాని, వాంతి, వీర్యహాని అనునీదోషంబులున్నవని ఆయుర్వేదవేత్తలుచెప్పెదరు. గనుక వాటినివారణకొరకై శోధనభావనపుటములను తామ్రమునకు జేయురీతిగా జేయవలయు.

❋అపక్వలోహభస్మశాంతి, ❋

శ్లో॥ మునిరసపిష్ట విడంగం మునిరసలీఢం చిరస్థితేషుక్మే ద్రావయతి
లోహదోషాన్ వహ్నిర్నవనీతపిండమివ॥ ౨౦౮॥

తా॥ వాయువిడంగములను అగశిఆకు రసముతోనూరి యెండలో చక్కగ యెండించి దానిని అగశిఆకురసముతోసేవించిన అగ్ని వెన్ననుకరిగించుచందంబున లోహభస్మ జనితదోషములను బోగొట్టు.

❋ అపక్వలోహజన్యకీటశాంతి. ❋

శ్లో॥ ఆరగ్వధస్యమజ్జోత్థరేచనంకీటశాంతయే । భవేదప్యతిసారశ్చ
పీత్వాదుగ్ధంతుతజ్జయేత్॥ ౨౦౯

తా॥ అపక్వలోహభస్మమును సేవించిన కడుపునందు పురుగులుజనించుగాన రేలబంకతో విరేచనమునకు పుచ్చుకొనిన అవినశించు. లేక అతిసారమైనను జనించు. అది నివర్తించుటకై పాలుత్రాగవలయు.

శ్లో॥ సైంధవంత్రివృతాయుక్తంసేవయేత్తప్తవారిణా । అయోవికా
రశాంతిస్స్యాత్పాపంకేశవదర్శనాత్॥ ౨౧౦॥

తా॥ సైంధవలవణము, తెల్లతెగడ వీటినిసమముగచేర్చి చూర్ణించి ఉష్ణోదకములోకలిపి సేవించిన “విష్ణువునుచూచినమాత్రమున పాపములుతొలగుచందంబున” అశుద్ధలోహభస్మసేవనచే గలిగినవికారమునివర్తించు.

శ్లో॥ ఖండమాక్షికసంయుక్తమేలాచూర్ణం దినత్రయం। వికారోలో
హజస్తస్యభుక్త్వానాశంసమాప్నుయాత్ ॥ ౨౧౧॥

తా॥ కలకండచూర్ణము - ఏలకులచూర్ణము వీటినిమాక్షికమను తేనెయందు కలిపి మూడుదినములుసేవించిన అపక్వ లోహభస్మసేవనచే గలిగినదోషములు నివర్తియగు.

శ్లో॥ సింధూత్థంత్రివృతాచూర్ణంసేవితంకోష్ణవారిణా । లోహజా
వికృతిస్తస్యవినశ్యతినసంశయః॥ ౨౧౨॥

తా॥ సైంధవలవణము, తెల్లతెగడచూర్ణము వీటిని కొంచనువేడిగనుండు నీళ్లలోకలిపి పానముజేసిన అపక్వలోహభస్మసేవనచే గలిగినదోషములు నివర్తియగు.

శ్లో॥ సితయామధునావాపి శ్వేతదూర్వారసంపిబేత్। వికారంలోహ
జంత్యక్త్వాసుఖమేవహిజీవతి॥ ౨౧౩॥

తా॥ తేనె - శర్కర వీటియందు దేనితోనైనను తెల్లగరికెరసమును మిళితముజేసిసేవించిన అపక్వలోహభస్మమును సేవించుటవలన గలిగినదోషములన్నియు తొలగి సుఖజీవిగనుండు.

❋ పక్వసువర్ణమాక్షిక భస్మగుణము. ❋

శ్లో॥ స్యాన్మాక్షికస్తిక్తసుదీపనఃకటుర్దుర్నామకుష్టామయభూతనా
శనః । పాండుప్రమేహక్షయనాశనోలఘుస్సత్వంమృతంతస్యసు
వర్ణవద్గుణైః॥ ౨౧౪॥

తా॥ సువర్ణమాక్షికభస్మము చేదుగను, దీపనకారిగను, కారముగను, చులకనగనునుండు. మఱియు దుర్నామము - కుష్ఠము - భూతబాధ - పాండువు - ప్రమేహము - క్షయ వీటిని నశింపజేయు. మఱియు నిది స్వర్ణభస్మముతో సమానముగనుండు.

శ్లో॥ వివిధపాండుగదాన్భ్రమకంక్షయంశ్వసనకంచ జయేన్మృత
మాక్షికం॥ ౨౧౫॥

తా॥ స్వర్ణమాక్షికభస్మమును సేవించిన నానావిధములగు పాండురోగము, భ్రమ, క్షయరోగము, శ్వాస యివి నివర్తించు.

శ్లో॥ వృష్యంస్వర్యహిచక్షుష్యంవ్యావాయ్యపిరసాయనం । హంతి
వస్త్యర్తిశోఫార్శోమేహమకుష్ఠోదరక్షయాన్॥ పాండురోగం

విషంపిత్తంకామలాంచహలీమకం । వాతంవాతాత్మజఃపుత్రం
రావణస్యయథాహనత్॥ ౨౧౬॥

తా॥ స్వర్ణమాక్షికభస్మము వీర్యవృద్ధి, కంఠమునకు సుస్వరము, స్త్రీసంభోగమునందు అధికశక్తి వీటినిగలుగంజేయుటయేగాక నేత్రరోగములను సగానశింపంజేయు. మఱియు నీస్వర్ణమాక్షికభస్మము,పొత్తికడుపునొప్పి, వాపు, అర్శస్సు, ప్రమేహము, కుష్ఠువు, ఉదరరోగము, క్షయ, పాండువు,విషము, పిత్తము, కామిల, హలీమకము, వాతరోగము వీటిని హరింపంజేయు.

❋ అపక్వస్వర్ణమాక్షికభస్మదోషము. ❋

శ్లో॥ అపక్వస్వర్ణమాక్షికేణాశుదేహంసంక్రమతేరుజా॥ ౨౧౭॥

తా॥ అపక్వస్వర్ణమాక్షికభస్మమును సేవించిన శరీరమునం దనేకరోగములు జనించు.

❋ అపక్వస్వర్ణమాక్షిక దోషశాంతి. ❋

శ్లో॥ కులుత్థస్యకషాయేణమాక్షీవికృతిశాంతికృత్ । తథైవదాడిమ
త్వగ్వాదేయాదేహసుఖార్థినే॥ ౨౧౮॥

తా॥ ఉలవలకషాయముగాని, దాడిమతోలుకషాయముగాని సేవించిన అపక్వస్వర్ణమాక్షిక సేవనచే జనించినదోషము నివర్తించు.

❋ పక్వరౌప్యమాక్షికభస్మగుణము. ❋

శ్లో॥ రౌప్యమాక్షికగుణాస్తుహేమవచ్చోదితోఽతిగుణాచస్సుసేవితః ।
మేహకుష్ఠకృమిశోఫపాండుతాపస్మృతీర్హ్యరతిసోస్మరీంజయేత్॥

తా॥ పక్వమగు రౌప్యమాక్షికభస్మము, మేహము - కృమిరోగము-శోఫ- పాండువు - అపస్మారము - అశ్మరి వీటినిహరింపంజేయుటయేగాక శరీరమునకు బంగారువంటి కాంతిని సగాగలుగంజేయు.

❋ అపక్వరౌప్యమాక్షికభస్మఽనేకాదోషము. ❋

శ్లో॥ అపక్వరౌప్యమాక్షికేణామయానేకాశ్చభవంతి॥ ౨౨౦॥

తా॥ పక్వముగాని రౌప్యమాక్షికభస్మమును సేవించిన అనేకరోగములు గలుగు.

* అపక్వరాప్యమాక్షికదోషశాంతి. *

శ్లో॥ వికారోయదిజాయేతంవిమలాయానిషేవణాత్ । శర్కరాస
హితాభక్ష్యామేషశృంగిదినత్రయం॥ ౨౨౧॥

తా॥ ఒద్దిపట్టకషాయములో శర్కరవైచి మూడుదినములు సేవించిన అపక్వ రాప్యమాక్షికభస్మ సేవనచే గలిగిన వికారము నివర్తించు.

* తుత్థభస్మ గుణదోషములు. *

శ్లో॥ తుత్థభస్మకఫంహన్తిపామాంకుష్ఠవిషంకృమీన్ । చక్షుష్యం
లేఖనంభేదిశుద్ధిహీనంహిదోషకృత్॥ ౨౨౨॥

తా॥ శుద్ధిజేయబడిన మైలుతుత్థభస్మము కఫము, దురద, కుష్ఠువు, విషము, క్రిమి వాతాదిదోషములు వీటినిహరింపజేయుటయేగాక నేత్రములకు హితము, మలవిసర్జనము వీటినిసగాగలుగంజేయు. శుద్ధిజేయని తుత్థభస్మము త్రిదోషములకు ప్రకోపమును గలుగఁజేయునదిగనుండు.

* అపక్వతుత్థదోషశాంతి. *

శ్లో॥ జంబీరస్వరసంవాపిలాజావారిసమన్వితాః । లామజ్జకజలంవాపి
పిబేత్తుత్థకశాంతయే॥ ౨౨౩॥

తా॥ నిమ్మపండ్లరసము, పేలాలనునానవేసిన నీళ్లు, వట్టివేరును నానవేసిన నీళ్లు వీటిలోదేనినైనను మూడుదినములు త్రాగిన అపక్వతుత్థభస్మసేవనచేగలిగిన దోషములు నివర్తించు.

* పక్వశిలాజతు భస్మ గుణము. *

శ్లో॥ పాండురంసికతాకారంకర్పూరాభంశిలాజతు । మూత్రకృ
చ్ఛ్రాశ్మరీమేహకామలాపాండునాశకృత్॥ ౨౨౪॥

తా॥ పక్వమగు శిలాజతుభస్మము ఇసుకవలెను, కర్పూరమువలెను తెల్లగనుండు. మఱియు మూత్రకృచ్ఛ్రము - అశ్మరీరోగము - ప్రమేహము- కామిల- పాండువు వీటిని నశింపజేయు.

* అపక్వశిలాజతుభస్మదోషము. *

శ్లో॥ అశుద్ధందాహమూర్ఛాదీన్భ్రమపిత్తాస్రశోణితం । శిలాజతు
ప్రకురుతేమాంద్యమగ్నేశ్చవిట్గ్రహం॥ ౨౨౫॥

తా॥ అశుద్ధశిలాజతుభస్మము దాహము - మూర్ఛాదిరోగములు - భ్రమ- రక్తపిత్తము - రక్తస్రావము -అగ్నిమాంద్యము - మలబద్ధము వీటినిగలుగంజేయు.

* అశుద్ధశిలాజతుదోషశాంతి. *

శ్లో॥ మరిచంఘృతసంయుక్తంసేవయేద్దినసప్తకం । శిలాజతుభవం
దోషంశాంతిమాప్నోతినిశ్చితం॥ ౨౨౬॥

తా॥ మిరియాలచూర్ణమును నేతితో ౭ దినములుసేవించిన అపక్వశిలాజతుభస్మసేవనచే జనించిన వికారము నివర్తించు.

* శుద్ధపారదభస్మపక్వగుణము. *

శ్లో॥ యావన్నహారబీజంతు భక్షయేత్పారదంమృతం । తావత్తస్య
కుతోముక్తిర్భోగార్ద్రోగాద్భవాదపి॥ ౨౨౭॥

తా॥ మనుజుడెంతపర్యంతము పారదభస్మమును సేవించడో అంతపర్యంతము పాపానుభవము - రోగము - సంసారము - యివియెటులనివర్తించు?

* అన్యచ్చ. *

శ్లో॥ మూర్ఛాతోగదహృత్తథైవస్వగతింధత్తేవివృద్ధాఽర్థదం।స్యాద్బ
స్మామయవార్ధకాదిహరణంద్రుక్పుష్టికాంతిప్రదం। వృష్యంమృ
త్యువినాశనంబలకరంకాంతాజనానందదం । శార్దూలాతుల
సత్వకృచ్ఛుభవిజాన్రోగాన్హరేద్ద్వైస్ఫుటం॥ ౨౨౮॥

తా॥ శుద్ధపారదభస్మము ఆకాశగమనము - శరీరపుష్టి - ధనము - నేత్రనైర్మల్యము - కాంతి - వీర్యవృద్ధి - బలము - స్త్రీలకుతృప్తినిగలుగజేయుట-పెద్దపులితోసమానమైనబలము - వీటిని గలుగంజేయు. మఱియురోగము, ముసలితనము మొదలైనవి, మృత్యువు, సమస్తరోగములు వీటిని నివర్తింపంజేయు.

శ్లో॥ రసోరసరసైర్యుక్తఃశోధితోభస్మసాత్కృతః ।త్రిదోషశమనః
కామఃవర్ధనఃసర్వరోగహృత్ ॥ కామినీదర్పదలనఃసుధాస్పర్ధీ
సువర్ణకృత్ । చక్షుష్యస్తృణివైర్చల్యరూపదఃకృమికుష్ఠహా ॥
జరామరణజాడ్యఘ్నోయోగవాహీవరాంగనే । దహత్యగ్ని
స్తృణానీవధాతుస్థానామయాన్రసః॥ ౨౨౯॥

తా॥ పాదరసముషట్ప్రసమలతో చేరియుండును. దానినిశుద్ధిపరచిభస్మము చేసి సేవించిన నది త్రిదోషములు, సర్వరోగములువీటినినివర్తింపజేయు. మఱియు నిద్రక్రిమిరోగము, కుష్ఠువు, మదిమి, అపమృత్యుజాడ్యము ధాతుగతరోగములు వీటిని "అగ్ని తృణములనుదహించుభంగి" నివర్తించుటయేగాక కామవృద్ధికరముగను, సురతకాలమునందు వీర్యవృద్ధికరముగను, అమృతతుల్యముగను, శరీరమునకు మంచి కాంతిని గలుగజేయునదిగను, నేత్రములకుబలకరముగను, స్మృతి-సౌందర్యము వీటిని వృద్ధిపరచునదిగనునుండు.

❋ అశుద్ధాఽపక్వపారదభస్మదోషము. ❋

శ్లో॥ సంస్కారహీనంఖలుసూతరాజం యస్సేవతేతస్యకరోతిబాధాం । దేహస్యనాశంవిదధాతిసూనంకుష్ఠాదిరోగాఞ్జనయేన్నరాణాం॥ ౧౩౦॥

తా॥ అశుద్ధాపక్వపారదభస్మమును సేవించినవానికి శరీరబాధ - దేహనాశనము - కుష్ఠాదిరోగములు వీటినిగలుగజేయు.

❋ అన్యచ్చ. ❋

శ్లో॥ అశుద్ధోజడతాంకుష్ఠందాహంవీర్యప్రణాశనం। మూర్ఛాంస్ఫోటంచమృత్యుంచక్రమాత్కుర్యాన్మలైరసః॥ ౧౩౧॥

తా॥ శుద్ధిచేయనిపాదరసమునాగదోషముచేజడత్వము, వంగదోషముచేకుష్ఠరోగము, అగ్నిచాంచల్యముచే అధికతాపము, అసహ్యాగ్నిచే వీర్యనాశము, విషముచేమూర్ఛయు, మలముచే స్ఫోటకమును, పర్వతముచే మరణము వీటిని యథాక్రమముగ గలుగజేయు.

❋ అశుద్ధాఽపక్వపారదదోషశాంతి. ❋

శ్లో॥ వికారాయదిజాయంతేపారదాన్మలసంయుతాత్ । గంధకంసేవయేద్ధీమాన్పాచితంవిధిపూర్వకం॥ ౧౩౨॥

తా॥ విధిపూర్వకముగ పక్వముచేయబడినగంధకమును సేవించిన అశుద్ధాఽపక్వపారదభస్మసేవనచేగలిగిన దోషమునివర్తించు.

❋ అన్యచ్చ. ❋

శ్లో॥ గవాందుగ్ధయుతంపీత్వాగంధకందినసప్తకం। పారదస్యవికారేణముక్తస్సుఖమవాప్నుయాత్॥ ౧౩౩॥

తా॥ శుద్ధిజేసిన గంధకమును ఆవుపాలులోవైచి దానిని ఏడుదినములుత్రాగిన పాదరససేవనచేగలిగిన దోషములు తొలగిసౌఖ్యముకలుగు.

❋ రససిందూరశుద్ధభస్మగుణము. ❋

శ్లో॥ హరతిచరససిందూరంకాసశ్వాసాగ్నిమాంద్యమేహగణాన్ । రక్తవికారంకృచ్ఛ్రంజ్వరాదిరోగాన్యథానుపానయుతం ॥

తా॥ రససిందూరమును తగుమైన అనుపానముతో సేవించినకాస, శ్వాస, అగ్నిమాంద్యము, నానావిధప్రమేహములు, రక్తవికారము, మూత్రకృచ్ఛ్రము, జ్వరము యివిమొదలగు రోగములునశించు.

❋ రససిందూర అపక్వదోషశాంతి. ❋

శ్లో॥ రససిందూరమశుద్ధాద్రసాద్విజాతంపారదవద్రోగాన్ । కుర్యాచ్చేత్తచ్ఛాంత్యైఘృతమరిచరజఃపిబేత్తుసప్తదినం॥ ౧౩౪॥

తా॥ అశుద్ధపాదరసముచే రససిందూరముచేసినను, లేకవిధిప్రకారముపక్వముకాకపోయినను ఆరససిందూరము పక్వముకానిపాదరసమువలె పెక్కుదారుణమగు వ్యాధులను గలుగజేయు. అందులకై మిరియాలచూర్ణమును, ఆవునేతిలోమిశ్రితముజేసి ఏడుదినములుసేవించిన అపక్వరససిందూరసేవనచే గలిగిన దోషములన్నియు నివర్తించు.

❋ రసకర్పూరపక్వగుణము. ❋

శ్లో॥ దేవకుసుమచందనకస్తూరికుంకుమైర్యుక్తం। ఖాదన్హరతిఫిరంగంవ్యాధింసోపద్రవంఘోరం। విందతివహ్నేర్దీప్తింపుష్టింవీర్యంబలంవిపులం। రమయతిరమణీశతకంరసకర్పూరస్యసేవకస్సతతం॥

తా॥ శుద్ధిజేసిన రసకర్పూరమును, లవంగము - చందనము - కస్తూరి - కుంకుమపువ్వు - వీటినిసూరిదానితోసేవించిన ఫిరంగరోగము - ఉపద్రవముతోగూడిన భయంకరమగు వ్యాధులు యివినివర్తించు. మఱియు, అగ్నిదీపనము - శరీరపుష్టి - వీర్యవృద్ధి - మిగులబలము - నూరుస్త్రీలతోరమించుశక్తివీటిని గలుగజేయు.

❋ రసకర్పూరఅపక్వదోషము. ❋

శ్లో॥ సేవితోవిధినాకుష్ఠంసంధివాతంకఫాధికం। రసకర్పూరకఃకుర్యాత్తస్మాద్యత్నేనసేవయేత్॥ ౧౩౫॥

తా॥ శాస్త్రోక్తప్రకారము శుద్ధిజేయని రసకర్పూరము కుష్ఠువు, సంధివాతము, కఫాదిరోగములు వీటినిగలుగంజేయుగాన దీనినిమిగుల ప్రయత్నముతో శుద్ధిజేసి పుచ్చుకొనవలయు.

※ అశుద్ధరసకర్పూరదోషశాంతి. ※

శ్లో॥ మహిషీశకృతోనీరంధాన్యాకంవాసితాయుతం । పిబేన్నిరేణ
ముక్తస్స్యాద్రసకర్పూరజైర్గదైః॥ ౨౩౮॥

తా॥ ఎనపపేడరసమునుగాని, ధనియాలచూర్ణము-తెల్లచక్కెరవీటిని ఉదకములోవైచివానినిగాని, త్రాగిన అశుద్ధమగురసకర్పూరసేవనచే గలిగినదోషములన్నియు నివర్తించు.

※ శుద్ధగంధకభస్మగుణము. ※

శ్లో॥ శుద్ధోగంధోహరేద్రోగాన్కుష్ఠమృత్యుజ్వరాదికాన్ । అగ్ని
కారీమహానుష్ణోవీర్యవృద్ధింకరోతిహి॥ ౨౩౯॥

తా॥ శుద్ధగంధకభస్మము కుష్ఠము - మృత్యువు - జ్వరము యివి మొదలైన రోగములను హరించుటయేగాక అగ్నిదీపనము - శరీరమునకు వుష్ణము - వీర్యవృద్ధివీటినిసగా గలుగంజేయు.

※ అశుద్ధగంధకభస్మదోషము. ※

శ్లో॥ అశుద్ధగంధఃకురుతేచకుష్ఠంతాపంభ్రమంపిత్తరుజాంతథైవ ।
రూపంసుఖంవీర్యబలంనిహన్తితస్మాద్విశుద్ధోవినియోజనీయః॥

తా॥ అశుద్ధగంధకభస్మము కుష్ఠము - తాపము - భ్రమ - పిత్తము-వీటినిగలుగంజేయుటయేగాక రూపము - సుఖము - వీర్యము - బలము- వీటినిసగానశింపంజేయుగాన శుద్ధగంధకభస్మమునే సేవించవలయు.

※ అశుద్ధగంధకదోషశాంతి. ※

శ్లో॥ గవాంపయోఘృతైర్యుక్తంవలీవిక్రృతిశాంతికృత్ । తథైవదేవ
కుసుమంవచాయుక్తంచశాంతికృత్॥ ౨౪౦॥

తా॥ ఆవుపాలు - నెయ్యివీటిని కలిపిత్రాగిన అశుద్ధగంధక భస్మసేవనచే గలిగిన దోషములుహరించు. మఱియు లవంగములు, వస వీటిని సకముగచూర్ణించి పుచ్చుకొనిన - అశుద్ధగంధకభస్మసేవనచేజనించిన దోషములుతొలగు.

※ శుద్ధహింగుళగుణము. ※

శ్లో॥ తిక్తంకషాయంకటుహింగుళంస్యాన్నేత్రామయఘ్నంకఫపిత్త
హారి । హృల్లాసకుష్ఠజ్వరకామిలాశ్చప్లీహామవాతౌచగదా
న్నిహంతి॥ ౨౪౧॥

తా॥ శుద్ధహింగుళ భస్మముచేదుగను, వగరుగను,కారముగనునుండు. మఱియునిదినేత్రరోగము - కఫము - పిత్తము - హృల్లాసరోగము - కుష్ఠము- జ్వరము- కామిల - ప్లీహము - ఆమవాతము వీటినినివర్తింపంజేయు.

※ అశుద్ధహింగుళదోషము.

శ్లో॥ అశుద్ధోదరదఃకుర్యాత్కుష్ఠంక్లైబ్యంక్లమంభ్రమం। మోహంచ
శోధయేత్తస్మాత్సిద్ధవైద్యస్తుహింగులం॥ ౨౪౩॥

తా॥ అశుద్ధహింగుళభస్మము కుష్ఠము - నపుంసకత్వము - శ్రమము - భ్రమము- మోహము-వీటినిగలుగంజేయుగాన దీనిని శుద్ధిజేయుట యత్యావశ్యక

※ అశుద్ధహింగుళదోషశాంతి. ※

శ్లో॥ ఉత్పద్యతేయదావ్యాధిర్దరదస్యనిషేవణాత్ । తదాసూతక
వత్సర్వాకార్యాశాంతిప్రతిక్రియా॥ ౨౪౪॥

తా॥ అశుద్ధహింగుళభస్మసేవనచే గలిగిన దోషములకు, అశుద్ధరసభస్మ దోషమునకుచెప్పబడిన శాంతినిజేసిననవి నివర్తించు.

※ పక్వఅభ్రకభస్మగుణము. ※

శ్లో॥ మృతాభ్రకంకామబల ప్రదంచవిషంమరుచ్ఛ్వాసభగందరా
ఖ్యం । మేహాభ్రమంపిత్తకఫంచకాసంక్షయంనిహన్త్యేవయ
థానుపానాత్॥ ౨౪౫॥

తా॥ శుద్ధిజేసిన అభ్రకభస్మమును యుక్తానుపానముతో సేవించిన నది, విషము - వాతము - శ్వాసము - భగందరము - మేహము - భ్రమ - పిత్తము - కఫము - కాసము - క్షయము - వీటిని నివర్తింపంజేయుటయేగాక కామము - బలము - వీటిని సగాగలుగంజేయు.

※ గ్రంథాంతరే. ※

శ్లో॥ శుద్ధాభ్రంననువల్లకద్వయమితంకృష్ణామధుభ్యాంయుతం । మేహశ్వాసవిషంచకుష్ఠమతులంవాతాంశ్చపిత్తాన్కఫాన్॥ కాసక్షీణక్షతక్షయగ్రహణికాపాండుభ్రమంకామలం । గుల్మాద్యంచయథానుపానవిధినామృత్యుంచజేజీయతే॥ ౨౪౭॥

తా॥ శుద్ధాభ్రకమును, ఆరుగురిగింజల ప్రమాణముగల తేనెలో పిప్పలిచూర్ణము వైచి దానితో సేవించిన మేహము, శ్వాస, విషవికారము, కుష్ఠురోగము, వాతరోగములు, పిత్తరోగములు, కఫరోగములు, కాస, క్షీణత్వము, గాయము - క్షయరోగము - గ్రహణి - పాండువు, భ్రమ, కామిల, గుల్మము యివి మొదలగు రోగములు - అకాలమృత్యువు వీటిని నశింపంజేయు.

※ మతాంతరే. ※

శ్లో॥ వాతపిత్తకఫాన్మేహకుష్ఠశ్వాసవిషభ్రమాన్ । గుల్మకాసక్షతక్షీణగ్రహణీపాండుకామలాః । భగందరాదికాన్హన్యాదభ్రంకామబలప్రదం॥ ౨౪౮॥

తా॥ అభ్రకభస్మము వాతము, పిత్తము, కఫము, ప్రమేహము, కుష్ఠువు శ్వాస, విషము, భ్రమ, గుల్మము, కాస, క్షతక్షయము, గ్రహణీరోగము, పాండువు, కామిల, భగందరము, యివి మొదలగురోగములనునశింపంజేయుటయేగాక వీర్యవృద్ధి - బలము వీటిని సగాగలుగంజేయు.

※ అపక్వఅభ్రకభస్మదోషము. ※

శ్లో॥ చంద్రికాసహితమభ్రకంయదాజీవితంయుడితినాశయేత్తదా । వ్యాఘ్రరోమయివచోదరస్థితంవాతసావితనుతేగదాన్బహూన్॥

తా॥ తళుకుతోకూడియుండిన అభ్రకభస్మమును సేవించిన ప్రాణహానిగలుగు. లేక, "పెద్దపులివెండ్రుక కడుపులోపోయిన అనేకరోగములను పుట్టించుచందంబున" అనేకరోగములనైనను గలుగంజేయు.

శ్లో॥ స్తోకాయథైవపుంసస్సైకైరపక్వైరభ్రకస్తథా । యథావ్యాఘ్రస్యరోమేవపంచత్వముపజాయతే॥ ౨౪౯॥

తా॥ మాత్రాప్రమాణవిహీనంబును, పుటహీనంబునునగు అభ్రకము, వ్యాఘ్రరోమముతోసమానమై ప్రాణహానినిగలుగంజేయు.

※ అపక్వాభ్రకదోషశాంతి. ※

శ్లో॥ ఉమాఫలంవనేపిష్ట్వాసేవయేద్వ్యాదినత్రయంఅశుద్ధాభ్రకదోషేణవిముక్తస్సుఖమేధతే॥ ౨౫౦॥

తా॥ ఉసిరికవలుపును వుదకముతో నూరి మూడుదినములు సేవించిన అశుద్ధఅభ్రకభస్మసేవనవలన జనించిన వికారములు తొలగి సుఖముగనుండు.

※ పక్వహరితాళభస్మగుణము. ※

శ్లో॥ అశీతివాతాన్కఫపిత్తరోగాన్కుష్ఠంచమేహంచగుదామయాంశ్చ । నిహంతిగుంజార్ధమితంతుతాళంషడ్వల్లఖండేనసమంచయుక్తం॥ ౨౫౧॥

తా॥ అర (½) గురుగింజయెత్తు హరితాళభస్మమును ఆరువల్లముల కలకండచూర్ణమునుచేర్చి సేవించిన అశీతివాతములు, కఫము, పిత్తరోగములు, కుష్ఠువు, మేహము, గుదరోగము, యివినివర్తించు.

శ్లో॥ హంతివాతామయాన్సర్వాన్కఫపిత్తగుదామయాన్ । హరితాళంమృతంకుష్ఠంప్రమేహంవైజ్వరాదికాన్॥ ౨౫౨॥

తా॥ హరితాళభస్మము యెనభై విధములగువాతరోగములు, పిత్తరోగములు, కఫరోగములు, గుదరోగము, కుష్ఠురోగము, ప్రమేహరోగము, జ్వరాదిరోగములు వీటిని హరింపంజేయు.

※ అపక్వహరితాళభస్మదోషము. ※

శ్లో॥ అశుద్ధతాళంఖలుపీతవర్ణంసధూమకంవాతచయంచపిత్తం। పంగుత్వకుష్ఠంతనుతేనరాణాందేహస్యనాశంప్రకరోతిసద్యః॥ ౨౫౩॥

తా॥ అశుద్ధహరితాళకభస్మము, వాతసమూహము, పిత్తము, పరిగుత్వము, కుష్ఠువు వీటిని గలుగంజేయుటయేగాక, శరీరమునకు పీతధూమవర్ణములు - శీఘ్రముగనాశనము వీటిని సగా గలుగంజేయు.

※ అపక్వహరితాళభస్మదోషశాంతి. ※

శ్లో॥ అజాజీశర్కరాయుక్తంసేవయేద్వ్యాదినత్రయం । వికృతీస్తాలజాహన్యాద్యథాదారిద్ర్యముద్యమే॥ ౨౫౪॥

తా॥ తెల్లజీలకర్రను శర్కరతో మూడుదినములు సేవించిన ‘‘ఉద్యోగము దారిద్ర్యమును బోగొట్టుచందంబున’’ అపక్వహరితాళభస్మజనితదోషమును నివర్తింపంజేయు.

శ్లో॥ దాడిమస్యఫలంపక్వంజలంతస్యపిబేన్నరః । పింగవికారశాంతి
స్స్యాత్పాతకంగురువందనే॥ ౫౫॥

తా॥ చక్కనిదానిమ్మపండు విత్తులరసమును త్రాగిన అపక్వహరితాళక భస్మ సేవనచేగలిగినదోషములు ‘‘గురువందనముచేత పాతకములు నశించుభంగి’’ నశించు.

శ్లో॥ జీరకంశర్కరాయుక్తంశేవయేద్దినసప్తకం। తాళవికారశాంతి
స్స్యాద్దారిద్ర్యముద్యమేయథా॥ ౫౬॥

తా॥ జీలకఱ్ఱ, శర్కర, వీటినిసమముగజేర్చి ఏడుదినములు పుచ్చుకొనిన ‘‘ఉద్యోగముచేదారిద్ర్యము తొలగుచందంబున’’ అపక్వహరితాళక భస్మమును సేవించుటవలన గలిగినదోషములునశించు.

శ్లో॥ కూష్మాండస్యరసందేయంనురాలభాంతథైవచా । రాజహం
సీరసంతావత్తాలవికృతిశాంతికృత్॥ ౫౭॥

తా॥ బూడిదగుమ్మడు, దురదగొండివేళ్లు, రాజహంస వీటిరసమును సమముగజేర్చి పానముచేసిన, అపక్వ హరితాళక భస్మసేవనచేజనించిన దోషములు నివర్తించు.

శ్లో॥ సువర్ణపుష్పభూనింబక్వాథంసేవేద్దినత్రయం। తాలవికారశాం
తిస్స్యాత్కామశాంతిర్యథాస్త్రియాః॥ ౫౮॥

తా॥ నల్లవుమ్మెత్తపూలుగాని లేక, వ్రాకుడువేళ్లు - నేలవేము వీటినిసమభాగములుగాజేర్చి దంచి కషాయముబెట్టిత్రాగిన ‘‘సౌందర్యవతియగు స్త్రీసంగముచే కామముతృప్తిజెందుచందంబున’’ అపక్వహరితాళక భస్మసేవనవలన గలిగినదోషములుహరించు.

శ్లో॥ సుధారసవిషంహన్యాద్గోదుగ్ధేనచగంధకం । ససితాసర్పా
క్షీరసస్తథాతాళవిషంపునః॥ ౫౯॥

తా॥ ఆవుపాలలో శుద్ధగంధకచూర్ణమునువైచి దానినిసేవించిన పాదరస దోషంబును, శర్కర - సర్పాక్షిరసము వీటినిసమముగజేర్చి పుచ్చుకొనినఅపక్వ హరితాళక భస్మసేవనచే గలిగిన దోషములు తొలగు.

❋ పక్వమనశ్శిలగుణము. ❋

శ్లో॥ మనశ్శిలాసర్వరసాయనాఖ్యాతిక్తాకటూష్ణాకఫవాతహంత్రీ।
సత్వాత్మికాభూతవిషాగ్నిమాంద్యం కండూంచకాసక్షయ
హారిణీచ॥ ౬౦॥

తా॥ మణిశిల భస్మము సర్వరసాయనములతో సమానముగను, చేదుగను, కారముగను, ఉష్ణముగను, సాత్వికముగనునుండు. మఱియు కఫము - వాతము- భూతబాధ - విషము - అగ్నిమాంద్యము - దురద - కాస - క్షయ - వీటిని నశింపంజేయు.

శ్లో॥ జ్వరంనేత్రామయంశ్వాసంకాసంభూతభయంకఫం । కృచ్ఛ్రం
విషంమనోగుప్తాహంతికుష్ఠాదికామయాన్॥ ౬౧॥

తా॥ శుద్ధమణిశిలభస్మము, జ్వరము, నేత్రరోగము, శ్వాస, కాస, భూతపీడ, కఫరోగము, మూత్రకృచ్ఛ్రము, విషము, కుష్ఠువు యివి మొదలగు రోగములను నశింపంజేయు.

❋ అపక్వమనశ్శిలదోషము. ❋

శ్లో॥ మనశ్శిలామందబలంకరోతిజంతూన్ధ్రువంశోధనమంతరేణ। మ
లస్యబంధంకిలమూత్రరోగంసశర్కరంకృచ్ఛ్రగదంచకుర్యాత్॥

తా॥ పక్వముగాని మనశిలభస్మమును సేవించిన బలహీనత- జంతురోగము- మలబంధము- సున్నపురుద్ధతోగూడియుండు మూత్రకృచ్ఛ్రము వీటినిగలుగంజేయు.

శ్లో॥ అశుద్ధాకునటీకుర్యాద్వాంతిర్భ్రాంత్యాదికాన్గదాన్॥ ౬౩॥

తా॥ శుద్ధిజేయని మనశ్శిలభస్మమును సేవించిన వాంతి- భ్రాంతి యివిమొదలగు అనేక రోగములను గలుగంజేయు.

❋ అశుద్ధమనశ్శిలదోషశాంతి. ❋

శ్లో॥ గోక్షీరంమాక్షికయుతంపిబతేయోదినత్రయం । కునటీతస్యదే
హేచవికారంనకరోతిహి॥ ౬౪॥

తా॥ ఆవుపాలలో తేనెవైచి మూడుదినములు సేవించిన అశుద్ధ మనశ్శిల భస్మ సేవన వలన జనించిన దోషము నివర్తియగు.

❋ శుద్ధసౌవీరభస్మగుణము. ❋

శ్లో॥ సౌవీరం గ్రాహిమధురంచక్షుష్యంకఫవాతజిత్ । సిధ్మక్షయా
స్రసుచ్ఛిఫితంస్రోతోఞ్జనమపీదృశం॥ ౨౬౫॥

తా॥ శుద్ధ సౌవీరభస్మము గ్రాహకముగను (ఖేదికట్టుట) తియ్యగను, నేత్ర హితకారిగను, శీతలముగనుసుండును. మఱియు కఫము - వాతము - సిధ్మరోగము - క్షయ - రక్తదోషము కండ్లనీరుగారుట వీటినినివారింపంజేయు.

❋ అశుద్ధసౌవీరభస్మదోషము. ❋

శ్లో॥ అశుద్ధసౌవీరాద్దేహే నేత్రేచభవంతిరోగాః॥ ౨౬౬॥

తా॥ అశుద్ధ సౌవీరభస్మమును సేవించిన శరీరము నేత్రము వీటియందనేక రోగములను గలుగంజేయు.

❋ అశుద్ధసౌవీరదోషశాంతి. ❋

శ్లో॥ త్రిఫలాసేవనాద్భవతిసౌవీరజనితవికారాణాంశాంతిః॥ ౨౬౭॥

తా॥ త్రిఫలములను సేవించిన అశుద్ధ సౌవీరభస్మ జనితదోషములు నివర్తియగు.

❋ పక్వఖర్పరభస్మగుణము. ❋

శ్లో॥ త్రిదోషజిత్పిత్తకఫాతిసారక్షయజ్వరఘ్నోరసకోతిరూక్షః। నే
త్రామయానాంప్రకరోతినాశంశ్యాద్రంజకఃకామలనాశనశ్చ॥

తా॥ పక్వమైన ఖర్పరభస్మము రూక్షముగను, మనోల్లాసకరముగనునుండు, మఱియు త్రిదోషములు - పిత్తము - కఫము - అతిసారము - క్షయ - జ్వరము - నేత్రరోగములు - కామిల వీటిని నశింపంజేయు.

శ్లో॥ రసకోహరతేరోగాన్ రక్తదోషంగుదామయం। జీర్ణజ్వరమతీ
సారంప్రదరాదిగదానపి॥ ౨౬౮॥

తా॥ శుద్ధిజేసిన ఖర్పరభస్మము, రక్తదోషము, గుదరోగము, జీర్ణజ్వరము, అతిసారము, ప్రదరరోగము యివిమొదలైన యనేకరోగముల నశింపంజేయు.

❋ అపక్వఖర్పరభస్మదోషము. ❋

శ్లో॥ అశుద్ధఃఖర్పరఃకుర్యాద్వాంతింభ్రాంతింవిశేషతః। తస్మాచ్ఛోధ్య
ప్రయత్నేనయథావద్వాంతివివర్జితః॥ ౨౬౯॥

తా॥ అశుద్ధ ఖర్పరభస్మము వాంతి భ్రాంతి వీటినిగలుగంజేయు. గానయి ట్టిగుణములు గలుగకయుండునటుల శుద్ధిజేయందగు.

❋ అశుద్ధఖర్పరభస్మదోషశాంతి. ❋

శ్లో॥ రసకనిషేవణతోయదిరోగాఃప్రాదుర్భవంతిమనుజానాం । తే
నాశమాప్నువంతిపీతంగోమూత్రపానతఃసప్తాహం॥ ౨౭౦॥

తా॥ గోమూత్రమును ఏడుదినములు పానముజేసిన అశుద్ధ ఖర్పరభస్మజనిత రోగములు నివర్తించు.

❋ పక్వవజ్రభస్మగుణము. ❋

శ్లో॥ ఆయుఃప్రదంసద్గుణదంచవృష్యందోషత్రయప్రశమనంసకలామ
యఘ్నంసూతేంద్రబంధవధసద్గుణదంప్రదీప్తంమృత్యుంజయే
త్తదమృతోపమమేవవజ్రం॥ ౨౭౧॥

తా॥ శుద్ధవజ్రభస్మము ఆయుస్సు, సద్గుణము, వీర్యపుష్టి, శరీరకాంతి వీటిని గలుగంజేయుటయేగాక అమృతతుల్యముగనుండు. మఱియు త్రిదోషములు, సమస్త రోగములు, అపమృత్యువు వీటిని బోగొట్టును. ఇది కట్టబడిన రసము, మారితమైన రసము దీనితో సమానమైన గుణమును గలుగంజేయు.

❋ అశుద్ధాఽపక్వవజ్రభస్మదోషము. ❋

శ్లో॥ పీడాంవిధత్తేవివిధాంశరీరాణాం కుష్ఠంక్షయంపాండుగదంచదు
ష్టం।హృత్పార్శ్వపీడాంకురుతేతిదుస్సహామశుద్ధవజ్రంగురుమా
త్మహంత్యజేత్॥ ౨౭౨॥

తా॥ అశుద్ధపక్వవజ్రభస్మము, శరీరమునకు నానావిధములైన బాధలు, కుష్ఠము, క్షయము, దుష్టమగుపాండురోగము, హృద్రోగము, పార్శ్వపీడ, సహించ రాని రొమ్మునొప్పి, పార్శ్వనొప్పి, ఆత్మహత్య వీటినిగలుగంజేయుగాన దీనిని సేవించవలదు.

* అశుద్ధాఽపక్వవజ్రభస్మదోషశాంతి. *

శ్లో॥ సితామధుఘృతైస్సాకంగోదుగ్ధందినసప్తకం। విధనాసేవితం హంతివజ్రదోషంచిరోత్థితం॥ ౨౭౪॥

తా॥ పాలయందు చక్కెర, తేనె, నెయ్యి వీటినివైచి యేడుదినములు విధిపూర్వకముగ సేవించిన బహుకాలమునుండి గలిగియుండిన అశుద్ధాపక్వ వజ్రభస్మసేవనచే గలిగినదోషము నివర్తించు.

* పక్వవైక్రాంతభస్మగుణము. *

శ్లో॥ వైక్రాంతోవజ్రసదృశో దేహంలోహంకరోతిహి। విషఘ్నో రసరాజస్యజ్వరకుష్ఠక్షయప్రణుత్॥ ౨౭౫॥

తా॥ శుద్ధవైక్రాంతభస్మము, వజ్రభస్మముతో సమానమైనగుణము గలిగియుండు. శరీరమును యినుమువలె దృఢముగజేయు. మఱియునిది అశుద్ధరసభస్మదోషము, జ్వరము, కుష్ఠము, క్షయము వీటిని నివర్తింపజేయు.

* అపక్వవైక్రాంతభస్మదోషము. *

వాక్యం॥ అశుద్ధవైక్రాంతోవజ్రవద్దోషకర్తాభవతి॥ ౨౭౬॥

తా॥ అశుద్ధవైక్రాంతభస్మము, అశుద్ధవజ్రభస్మమునకుగల దోషములను గలుగంజేయు.

* అశుద్ధాఽపక్వవైక్రాంతభస్మదోషశాంతి. *

వాక్యం॥ అశుద్ధవైక్రాంతభస్మశాంతిర్వజ్రవజ్ఞేయా॥ ౨౭౭॥

తా॥ అశుద్ధాపక్వ వైక్రాంతభస్మదోషమునకు, అశుద్ధాపక్వవజ్రభస్మదోషమునకు జెప్పియుండు శాంతినిజేయందగు.

* పక్వప్రవాళభస్మగుణము. *

శ్లో॥ ప్రవాళంమధురంసామ్లంకఫపిత్తాదిదోషనుత్। వీర్యకాంతికరం స్త్రీణాంధృతేమంగళదాయకం॥ క్షయపిత్తాస్రకాసఘ్నందీపనంపాచనంలఘు। విషభూతాదిశమనంవిద్రుమంనేత్రరోగహృత్॥ ౨౭౮॥

తా॥ పక్వమగు ప్రవాళభస్మము, తీపుగను, పుల్లగను, చులకనగనునుండు. మఱియు వీర్యవృద్ధి, శరీరకాంతి, దీనినిధరించిన స్త్రీలకు మంగళము, అగ్నిదీపనము, జీర్ణము వీటినిగలుగంజేయు. మఱియు నిది కఫము, పిత్తము, క్షయ, రక్తపిత్తము, కాసము, విషము, భూతాదిదోషము నేత్రరోగము వీటిని నివర్తింపంజేయు.

* అపక్వప్రవాళభస్మదోషము. *

వాక్యం॥ అశుద్ధప్రవాళభక్షణాద్భవంతిరోగాహ్యనేకే॥ ౨౭౯॥

తా॥ అశుద్ధప్రవాళ భస్మమును సేవించిన అనేకరోగములు గలుగు.

* అశుద్ధప్రవాళభస్మదోషశాంతి. *

వాక్యం॥ అశుద్ధప్రవాళమౌక్తికయోరపివికారశాంతిర్వజ్రవజ్ఞేయా॥

తా॥ అశుద్ధ ప్రవాళభస్మసేవనచే జనించిన దోషములకు, వజ్రభస్మదోషమునకు జెప్పంబడినశాంతినిజేయందగు. ఇటులనే అశుద్ధమౌక్తికభస్మ దోషమునకు గూడ శాంతినిజేయవలయు.

* మౌక్తికాదిదోషశాంతి. *

శ్లో॥ ఘృతంమధుసితాయుక్తంగోదుగ్ధేనసమంపిబేత్। తస్యమౌక్తిప్రవాళస్యహీరకస్యవిషంహరేత్॥ ౨౮౧॥

తా॥ నెయ్యి, తేనె, కలకండ, ఆవుపాలు, వీటిని సమభాగములుగ చేర్చి పుచ్చుకొనిన అశుద్ధమగు ముత్యములు - పగడములు - వజ్రములు మొదలగువాని భస్మసేవనచే జనించిన దోషములు మానును.

* వజ్రమండూరయోర్విషశాంతి. *

శ్లో॥ శీతవారిసితాయుక్తంపానంవజ్రేవిషాపహం। వస్త్రవాయుస్తథాకార్యశ్శీతచ్ఛాయాంచసేవయేత్॥ ౨౮౨॥

తా॥ చల్లనియుదకములో కలకండ చూర్ణమునువైచి పుచ్చుకొనినను, వస్త్రముచే వచ్చెడిగాలిని సేవించినను, చల్లనినీడయందుండినను, బొండజెముడుపాలు - తీగజముడుపాలు - జిల్లేడుపాలు - వీటిసేవనవలన జనించినదోషము మానును.

* విషముష్టివిత్తుల దోషశాంతి. *

శ్లో॥ ఘృతంమధుసితాయుక్తంసదాపిబతియోనరః। విషకోచవికారస్యశాంతిస్తస్యప్రజాయతే॥ ౨౮౩॥

తా॥ నెయ్యి, తేనె, ఖండశర్కర వీటిని నేకముగ జేర్చి ప్రాతస్సాయంకాలములయందు సేవించిన విషముష్టివిత్తుల భక్షణచే జనించినదోషము మానును.

✻ అశుద్ధ భల్లాతకదోషశాంతి. ✻

శ్లో॥ సితయాసహయామాచ్చ మేఘనాదరసస్యచ। తస్మాద్భల్లవిషం
హంతియథాలింగప్రసేవనాత్॥ ౨౮౪॥

తా॥ జీడిగింజలసేవనచేజనించిన దోషము, చిర్రికూరరసములో, ఖండశర్కరకలిపి, పుచ్చుకొనిన, లింగారాధనచే పాతకంబులుతొలంగుచందంబున, నొకయామములో నివర్తించు.

✻ అశుద్ధకర్పూరదోషశాంతి. ✻

శ్లో॥ ధాన్యాకంసితయాయుక్తంవారిమర్దితపానతః । కర్పూరస్యని
వృత్తిస్స్యాన్మహిషీశకృతంస్తథా॥ ౨౮౫॥

తా॥ కర్పూరసేవనచేజనించిన దోషము, ధనియాలు,ఉదకముచేనూరి ఖండశర్కరవైచి పానముజేసిన, లేక, గేదెపేడరసము పుచ్చుకొనినను, శాంతియగు.

✻ అశుద్ధగురుగింజలదోషశాంతి. ✻

శ్లో॥ మేఘనాదరసోగ్రాహ్యంశర్కరాయుక్తపానతః । ఉచ్చటా
యావికారస్యశాంతిస్స్యాద్దుగ్ధసేవనాత్॥ ౨౮౬॥

తా॥ గురిగింజసేవనచే జనించినదోషము,చిర్రికూరరసములో ఖండశర్కర కలిపి పుచ్చుకొనినను, లేక, ఆవుపాలు పానముజేసినను శాంతినిజెందు.

✻ అశుద్ధగన్నేరువిషదోషశాంతి. ✻

శ్లో॥ సితాయుక్తంసదాదేయందధివామహిషంపయః । తథాచా
రకాత్వచాపీతంకరవీరవిషాపహం॥ ౨౮౭॥

తా॥ గన్నేరు సేవనచేజనించినదోషము, ఖండశర్కరచూర్ణము పెరుగులో వైచి పానముజేసినను, లేక, గేదెపాలులో జిల్లేడువేరుపట్ట చూర్ణము వైచి పుచ్చుకొనినను నివర్తియగు.

✻ అశుద్ధ నేపాళగింజల దోషశాంతి.

శ్లో॥ ధాన్యాకంసితయాయుక్తందధినాసహయఃపిబేత్ । దంతిబీజ
వికారస్యనివృత్తిస్తస్యజాయతే। ౨౮౮॥

తా॥ నేపాళపుగింజల సేవనచే జనించినదోషము, ధనియాలుకలకండ. వీటిని పొడిచేసి పెరుగులో వైచి త్రాగిన శాంతినిజేయు.

✻ అశుద్ధ నవాసాగరదోషశాంతి. ✻

శ్లో॥ గర్దభస్యవిశంభక్షే త్తథైవనవసాగరం । మృత్తికాగైరికాసీమ
కాంచత్రుట్యంచశాంతికృత్॥ ౨౮౯॥

తా॥ నవాసాగర సేవనచే జనించినదోషము, గాడిదెపెంటికలరసమును త్రాగిన, తాలుగుటయగాక, మట్టి, కావిరాయి, అన్నభేది, వీటినిసేవించిన వానివలన జనించినదోషములు సగామానును.

✻ శీతలాదాహదోషశాంతి. ✻

శ్లో॥ మధూదకయుతంపీతంశీతలందాహనాశనం । నీలికాంచఘృతే
పిష్ట్వాదేహలేపేచశాంతికృత్॥ ౨౯౦॥

తా॥ శీతలాదాహముచే జనించినదోషము, తేనెను ఉదకములో వైచి పానముజేసినను, లేక, నీలియాకులో నెయ్యివైచి నూరి శరీరమునకు లేపనము చేసికొనినను నివర్తించు.

✻ అశుద్ధ వత్సనాభిదోష శాంతి.

శ్లో॥ పటూశనస్యవృక్షస్యరసఃపలప్రమాణతః । శర్కరాయుక్త
పానేనవత్సనాగవిషంహరేత్॥ ౨౯౧॥

తా॥ వత్సనాభి సేవనచేజనించిన దోషము, పలప్రమాణపు పటూశనవృక్షరసములో శర్కరవైచి సేవించిన నివృత్తియగు.

✻ అశుద్ధఖదిరదోషశాంతి. ✻

శ్లో॥ ఖదిరోద్భంగోపయసాసితాయుక్తంతథైవచా। యస్సేవయే
ద్వామమేకంభల్లవికృతిశాంతికృత్॥ ౨౯౨॥

తా॥ చంద్రసేవనచేజనించినదోషము - ఆవుపాలలో ఖండశర్కరచూర్ణముపైచిపానముజేసిన నొకఝాములో నివర్తించుటయగాక జీడిగింజలచేజనించిన దోషముసగానివర్తియగు.

✻ దుష్టవాతజాదిరోగదోషశాంతి. ✻

శ్లో॥ దుష్టవాతోరవేస్తాపైర్లూకరోకప్రజాయతే। చించామ్లకసితా
క్షాద్రాక్దాపయేత్తుపృథగ్జలే॥ ౨౯౩॥

తా॥ వాయువు - సూర్యతాపముచే దుష్టమగుటంజేసి లూకరోగము జనించు. అదిశాంతిజెందుటకై - చింతపండు - నెల్లికాయలరసము - ఖండశర్కర - తేనె వీటిని ప్రత్యేకప్రత్యేకముగా వుదకములోకలిపి పానముచేయవలయు.

❊ భ్రమరమాక్షికవిషదోషశాంతి. ❊

శ్లో॥ మహిషీనవనీతంచటంకణైస్సహమర్దయేత్ । మాక్షికభ్రామర
స్యాంతంనాఘఫేనేనతత్సమం॥ ౨౪॥

తా॥ తుమ్మెదలు - అడవిఈగలు వీటి విషదోషమునకు - దున్నవెన్న - వెలిగారము వీటిని సమభాగముగ గ్రహించి - మర్దించి - శరీరమునకు లేపనము జేసికొనిన - మానుటయేగాక నల్లమందుచే జనించిన వికారమునగామానును.

❊ జంగమవిషదోషశాంతి. ❊

శ్లో॥ వంధ్యాకర్కోటికామూలంఛాగమూత్రేణభావితం । నస్యం
కాంజికసంపిష్టంవిషోపహతచేతసాం॥ ౨౫॥

తా॥ గొడ్డుబీరవేళ్లను మేకమూత్రములో మర్దించి అందులోపుల్లనికలిచేర్చి నస్యముచేసిన జంగమ విషదోషమునివర్తించు.

❊ కోద్రవధాన్యదోష శాంతి. ❊

శ్లో॥ కోద్రవాణాంభవేన్మూర్ఛా ఛేదయంతీరంసుశీతలం। సగుడఃకూ
ష్మాండకరసోహంతిమద్యంసకోద్రవం॥ ౨౬॥

తా॥ ఆరికెఅన్నమును భుజించినందునమూర్ఛగలిగనేని ఆవుపాలలోగాని, బూడిదెగుమ్మడికాయరసములోబెల్లమును కలిపిగాని పుచ్చుకొనిన కోద్రవధాన్య భక్షణచే గలిగిన వికారము మానును.

❊ నాగఫేనవిషదోషశాంతి. ❊

శ్లో॥ బృహత్యుద్రారసందుగ్ధంపలమాత్రంనిషేవణాత్ । నాగఫేనం
విషంయాతిసజీవతిచిరంపుమాన్॥ ౨౭॥

తా॥ నాగఫేన భక్షణచేజనించిన దోషము - ద్రాక్షపురసము - ఆవుపాలలోకలిపియుండాక పలమువంతున సేవించిన నివర్తించుటయగాక చిరకాలము జీవించు.

❊ మూషకాద్యల్పజంతువిషదోషశాంతి. ❊

శ్లో॥ భల్లాతార్కపలంముస్తాకపికచ్ఛుపలంతథా । రాలసిద్ధార్థవతే
షాంచూర్ణధూపప్రభావతః॥ మూషకామశకామక్షీమత్కుణా
విషకీటకాః । పలాయంతేగృహం ముక్త్వా యుథాయుద్ధేతి
కాతరః॥ ౨౮॥

తా॥ ఎలుకలు - దోమలు - ఈగలు - నల్లులు - విషజంతువులు - ఇవినశించుటకై - జీడిగింజలు - జిల్లేడుకాయలు - తుంగముస్తెలు తీటకోవెలకాయలు-యక్షధూపము - తెల్లఆవాలు వీటినిచూర్ణముచేసి గృహములోధూపమిడిన "యుద్ధమున భయమునుజెంది బరుగిడువాని చందంబున" యవి ఫలాయనంబులగు.

❊ దంష్ట్రవిషదోష శాంతి. ❊

శ్లో॥ త్రిఫలాచందనంకుష్ఠమార్ద్రకంఘృతసంయుతం । పానలేపన
మాయోగోదంష్ట్రస్యవిషనాశనః॥ ౨౯॥

తా॥ తేనెటీగల విషముచే జనించిన దోషము, త్రిఫలములు, శ్రీగంధము, కోష్టు, అల్లము, వీటిని చూర్ణముజేసి నేతిలోకలిపి పానలేపనములుజేసిన, హరించు.

❊ ఉన్మత్తవిత్తుల విషదోషశాంతి. ❊

శ్లో॥ వృంతాకఫలబీజస్యరసోద్విపలమాత్రయా। భక్షణాద్భక్తధు
త్తూరవిషంనశ్యతినిశ్చితం॥ ౩౦॥

తా॥ ఉన్మత్తవిత్తులభక్షణచేజనించిన దోషము, వాకుడువిత్తులను ఉదకమువైచినూరి రసముదీసియందునాలుగుపలములుసేవించిన, హరించు.

❊ వృశ్చికవిషదోషశాంతి. ❊

శ్లో॥ హింగుశ్చార్కపయోఘృష్టో దేయోపరిచదాపయేత్ ।వృశ్చికస్య
విషంహంతిరజనీంద్యుపతిర్యథా॥ ౩౧॥

తా॥ వృశ్చికవిషదోషము, ఇంగువ - జిల్లేడుపాలు వీటిని సమముగనూరి వృశ్చికదష్టమైనచోట పదేపదే లేపనముజేయుచుండినదది "సూర్యుడుదయించుటచే అంధకారము తొలగుభంగి" తొలగు.

❊ మృగాంకవిషదోషశాంతి. ❊

శ్లో॥ గవాంఘృతంసితాయుక్తం మృగాంకస్యచశాంతికృత్ । తథైవ
చామ్లకరసస్సద్యోవికృతిశాంతికృత్॥ ౩౨॥

తా॥ కస్తూరిసేవనచే జనించినదోషము, శర్కరలో ఆవునెయ్యికలిపి సేవించినను - లేక ఉశిరికాయలరసము త్రాగినను, నివర్తియగు.

❋ తుమ్మెదలకాటుచేజనించుదోషమునకుశాంతి. ❋

శ్లో॥ గోదధిశుంఠిసంయుక్తం పానంభృంగివికారనుత్ । శిఘస్సదం
శజంతద్వజ్జలేపిష్ట్వాపిబేన్నరః॥ ౩౦౩॥

తా॥ తుమ్మెదలకాటుచే జనించినదోషము, శొంఠిలో ఆవుపెరుగువైచి నూరి ఆపెరుగులోనేక్కకలిపిపానముజేసినను - లేక - సోపు - పసపు - వీటిని - వుదకము వైచినూరి ఆవుదకానుపానముతో సేవించినను, నశించు.

❋ సర్పాదివిషదోషశాంతి. ❋

శ్లో॥ గోజిహ్వాఫలినీశక్రవారుణీవాత్రిపర్ణికా । ఏకైకాపానమాత్రేణసర్పాదిగరళంహరేత్॥ ౩౦౪॥

తా॥ సర్పాదివిషదోషము, ఎద్దునాలుకచెట్టు - తరిగొట్టుచెట్టు - అగసివెకుడుతీగె వీటిలో ఏరసమునైనను పానముజేసిన, తొలుగు.

❋ షోకలుమొదలగువానిదోషశాంతి. ❋

శ్లో॥ పూగీఫలంజడేశీతవస్త్రవాతోహితంభవేత్ । శర్కరాభక్షణాదేయాంమధువాశర్కరాన్వితం॥ ౩౦౫॥

తా॥ వక్కలను భక్షించుటచేకలిగెడుదోషము, (సొక్కు) చల్లనినీటియందు వస్త్రముతడిపి నావస్త్రముయొక్క గాలిసేవించినను, లేక - శర్కర - లేక శర్కరనెయ్యికలిపి సేవించిన, నివర్తించు.

❋ శ్వానవిషదోషశాంతి. ❋

శ్లో॥ శ్వానస్యాపివిషంహంతిలేపంకుకుటవిష్ఠయా। గుడైస్తైలారక-
దుగ్ధైశ్చలేపశ్శ్వానవిషంహరేత్॥ ౩౦౬॥

తా॥ కుక్కకరచినదోషము, కోడిమలమునైనను - లేక - బెల్లము-తిలతైలము-జిల్లేడుపాలు వీటినినేకముగకలిపినైనను లేపనముజేయుచుండిన,నివర్తియగు.

❋ సింహబాలవిషదోషశాంతి. ❋

శ్లో॥ మధోశ్చపలమానంతుదినంవింశతియఃపిబేత్ । తస్యసింహస్య
బాలస్యవిషనస్యాత్కదాచన॥ ౩౦౭॥

తా॥ సింహబాలవిషదోషము, (వ్యాఘ్రరోమజంతువిషము) పూటకుపలము చొప్పున యిరువదిదివసంబులు తేనెను పానముజేసిన, తొలుగు.

❋ శరటవిషదోషశాంతి. ❋

శ్లో॥ అర్కమూలవచాచూర్ణంపీతంశీతేనవారిణా । తస్యశరటవిషం
సద్యశ్శాంతిర్భవతినిశ్చితం॥ ౩౦౮॥

తా॥ తొండకాటుచేజనించిన విషదోషము, జిల్లేడువేరు, వస, వీటిని చూర్ణముజేసి శీతోదకములోవైచి పానముజేసిన,వారించు.

❋ యూకాదిదంశనవిషదోషశాంతి. ❋

శ్లో॥ శ్రీమూలంగోజలేఘృష్ట్వాదేహలేపంచకారయేత్ । యూకాచ
లిక్షకావానాశయంత్యపితత్క్షణాత్॥ ౩౦౯॥

తా॥ గోమూత్రముచేత మారేడువేరును, గంధముతీసి శరీరమునకులేపనము జేసికొనిన, పేనులు, ఈరులు, చీదపేనులు మొదలగునవి తత్క్షణమేనివర్తించు.

❋ దుష్టజంతువిషదోషశాంతి. ❋

శ్లో॥ విశంక్రౌంచంజలేఘృష్ట్వానిత్యంపిబతియోనరః । తస్యోదరేదుష్ట
జంతోర్విషంనస్యాత్తత్క్షణాత్॥ ౩౧౦॥

తా॥ క్రౌంచపక్షిమలమును జలముచేనూరి ప్రతిదినము పానముజేయుచుండిన, నట్టిమనుజుని దుష్టజంతువులు కరచినను అట్టిజంతువుల విషము అతిశీఘ్రముగ నశించు.

❋ గృహగోధికావిషదోషశాంతి. ❋

శ్లో॥ కటుత్రయంసింధుకరంజబీజంద్వయంనిశాయాః కపికచ్ఛుబీజం।
నిహంతిపానేనవిలేపనేనవిషంసమస్తంగృహగోధికాయాః॥

తా॥ బల్లిమొదలగువానివిషదోషములు, శొంఠి,పిప్పలి, మిరియాలు, సైంధవలవణము, కానుగవిత్తులు, పసపు, మానిపసపు, దురదగొండివిత్తులు, వీటిని ఉదకముతోనూరిత్రాగినను, లేక లేపనముజేసికొనినను, నివర్తించు.

❋ చెవులయందుప్రవేశించిన జోరీగవికారశాంతి. ❋

శ్లో॥ కర్ణప్రవేశేఖర్జూరతత్కర్ణేమూత్రకంక్షిపేత్ । తథాచతిలతైలంచక్షంకేవత్సస్యాశ్లత్తకం॥ ౩౧౧॥

తా॥ చెవులయందుప్రవేశించిన జోరీగలవిషదోషము, గోమూత్రము తిలతైలము, వీటినికలిపి, కొంచము వెచ్చజేసియైనను, లేక, ఆవుదూడపేడరసమునైనను, చెవులలో వేయుచుండిన, నివర్తియగు.

❋ శ్వేతమూషకకృతగ్రంధిదోషశాంతి. ❋

శ్లో॥ ఊర్ధ్వాత్తుపలితంమూషం శ్వేతవర్ణంసుదారుణం । పాతస్థానే
భవేద్గ్రంధిస్సాగ్రంధిర్మృతుదాయికా। శస్త్రేణగ్రంధీంవిస్ఫో
ట్యాఖరస్యాశకృతంక్షిపేత్ । తేనదుష్టస్యగ్రధితోవికృతేశ్శాంతి
కృద్భవేత్॥ ౩౧౩॥

తా॥ అతిదుష్టమగు శ్వేతమూషకము ఊర్ధ్వంబుగనుండి శరీరముమీదపడెనేని నచట గ్రంథులుజనించి మరణముగలుగు; గనుక, గ్రంథులుజనించినతోడనే, నచట శస్త్రముచే కొంచముగీచి, గాడిదెపెంటికలను లేపనముజేసిన నాగ్రంథులుశమించు.

❋ భ్రమరకృతజలోదరదోషశాంతి. ❋

శ్లో॥ షట్పాదేచోదరేప్రాప్తేజలోదరఃప్రజాయతే । తస్యశుక్పిప్పలీ
దేయావికృతేశాంతికృత్సదా॥ ౩౧౪॥

తా॥ కడుపులో తుమ్మెదప్రవేశించుటచే జలోదరరోగముజనించు. దానికి, పిప్పళ్లనుసేవింపుచుండిన నాదోషము నివర్తియగు.

❋ సర్వవిషముల్లదోషశాంతి. ❋

శ్లో॥ తైలంచామ్లంతథానిద్రాంవర్జయేద్విషపీడితః । తండులంఘృత
దుగ్ధంచశ్రేష్ఠంపథ్యంవిషాతురే॥ ౩౧౫॥

తా॥ విషపీడితులు, మంచినూనె, పులుసు, నిద్ర, మొదలగువాటిని వర్జించి బియ్యపుఅన్నము, నెయ్యి, పాలు, వీటిని అనుపానములుగ సేవింపుచుండిన, హితముగనుండు.

ఇతి శ్రీమదాంధ్రభాషానువాదభూషితే అనుపాన రత్నాకరే
సువర్ణాదీనాంపక్వా పక్వభస్మనాం గుణదోష
తచ్ఛాంతి వివేక కథనన్నామ
షష్ఠ స్తరంగః.

శ్రీరస్తు.

శ్రీమద్ధన్వంతరయేనమః
ఆంధ్రతాత్పర్యసహిత

అనుపానరత్నాకరము.

సప్తమస్తరంగము.

❋ యోగరాజగుగ్గులు. ❋

శ్లో॥ నాగరంపిప్పలీచవ్యంపిప్పలీమూలచిత్రకైః । భృష్టంహింగ్వాజ
మోదంచసర్షపాజీరకద్వయం ॥ రేణుకేంద్రయవాః పాఠావి
డంగంగజపిప్పలీ । కటుకాతివిషాభార్గీవచామూర్వేతిభాగతః ।
ప్రత్యేకంశాణకానిస్యుర్ద్రవాణీమానివింశతిః । ద్రవ్యేభ్యస్సకలే
భ్యశ్చత్రిఫలాద్విగుణాభవేత్ । ఏభిశ్చూర్ణీకృతైస్సర్వైస్సమో
దేయస్తుగుగ్గులుః । వంగంరౌప్యంచనాగంచలోహసారం తథా
భ్రకం । మండూరంరససిందూరంప్రత్యేకంపలసమ్మితం । గు
డపాకసమంకృత్వాఇమందద్యాద్యథోచితం । ఏకపిండంతతః
కృత్వాధారయేద్ఘృతభాజనే । గుటికాశ్శాణమాత్రాస్తు కృ
త్వాగ్రాహ్యాయథోచితాః । గుగ్గులుర్యోగరాజోయంత్రిదోష
ఘ్నోరసాయనః । మైథునాహారపానానాంత్యాగోనైవాత్ర
విద్యతే । సర్వాన్వాతామయాన్కుష్ఠానర్శాంసిగ్రహణీగదం ।
ప్రమేహంవాతరక్తంచనాభిశూలంభగందరం । ఉదావర్తంక్ష
యంగుల్మమపస్మారమురోగ్రహం । మందాగ్నిశ్వాసకాసాం
శ్చనాశయేదరుచింతథా । రేతోదోషహరఃపుంసాంరజోదో
షహరస్త్రియాం । పుంసామపత్యజనకోవంధ్యానాంగర్భద
స్తథా॥ ౩౧౬॥

తా॥ శొంఠి, పిప్పళ్లు, చవ్యము, మోడి, చిత్రమూలము, వేయించినయింగువ, అజామోదము, తెల్లఆవాలు, జీలకఱ్ఱ, సహజీర, రేణుకలు, కొడిశెవిత్తులు, అగరుశొంఠి, వాయువిడంగములు, గజపిప్పలి, కటుకరోహిణి, అతివస, గంటుభారంగి, వస, చాగమట్ట, ఇవి ప్రత్యేకప్రత్యేకముగ శాణప్రమాణము, త్రిఫలములు (౮౦) శాణములు, ఇటుల వీటినన్నిటిని చూర్ణించి, యిందుకు సమానముగ ❊ శుద్ధిజేయబడిన గుగ్గులమును మెత్తగనూరి బెల్లమువలె పలచనగ పాగుబెట్టి అందు పైచూర్ణమును జేర్చి బాగుగకలియబెట్టి అందు వంగభస్మము, రౌప్యభస్మము, నాగభస్మము, లోహభస్మము, అభ్రకభస్మము, మండూరభస్మము, రససిందూరము వీటినన్నిటిని ప్రత్యేకముగ నాకపలముచొప్పునవైచి బాగుగకలియబెట్టి శాణప్రమాణముగ గుటికలుజేసి వాటిని నెయ్యివాడిన కుండయందునిచి యథాకమాత్రను పుచ్చుకొనిన త్రిదోషములు, సమస్తవాతరోగములు, కుష్ఠువులు, మూలవ్యాధులు, సంగ్రహణులు, ప్రమేహములు, వాతరక్తము, నాభిశూల, భగందరము, ఉదావర్తము, క్షయరోగము, గుల్మములు, అపస్మారము, ఊర్ధ్వగ్రహరోగము, అగ్నిమాంద్యము, శ్వాసకాసలు, అరుచి, శుక్లధాతుగతదోషములు, రజోగతదోషములు, ఇవియన్నియు నశించు. ఇది యోగరాజగుగ్గుల రసాయనమని జెప్పంబడు. దీనిని మైథునాహారపానాదిపథ్యంబులు లేకనే సేవింపవలయు. మఱియు నీయోగరాజగుగ్గులమును సేవించెడి పురుషులకు పుత్రోత్పాదశక్తి, స్త్రీలవంధ్యాకు గర్భధారణశక్తి నివి గలుగు.

❊ నారాయణచూర్ణవిధి. ❊

శ్లో॥ చిత్రకత్రిఫలావ్యోషంజీరకంహపుషావచా । యవానీపిప్పలీ
మూలంశతపుష్పాజగంధికా । అజమోదాశఠీధాన్యంవిడంగం
స్థూలజీరకం । హేమాహ్వాపౌష్కరంమూలంక్షారౌలవణపం
చకం । కుష్ఠంచేతిసమాంశానివిశాలాస్యాద్విభాగికా । త్రివృ
త్త్రిభాగావిజ్ఞేయాదన్త్యాభాగత్రయంభవేత్ । చతుర్భాగాసా
తలాహ్యత్సర్వాణ్యేకత్రచూర్ణయేత్ । పాచనస్నేహనాద్యై
శ్చస్నిగ్ధకోష్ఠస్యరోగిణః । దద్యాచ్చూర్ణంవిరేకాయసర్వశూ
లప్రణాశనం । హృద్రోగేపాండురోగేచకాసేశ్వాసేభగంద
రే । మందాగ్నౌచజ్వరేకుష్ఠేగ్రహణ్యాంచగలగ్రహే॥ ౩౧౬॥

❊ గుగ్గులమును, దశమూలకషాయముతోనైనను లేక త్రిఫలకషాయముతోనైనను శుద్ధిజేయవలయును.

తా॥ చిత్రమూలము, కరక తాండ్ర, యుసిరికలు, శొంఠి, మిరియాలు, పిప్పళ్లు, జీలకఱ్ఱ, బోడతరము, వస, ఓమము, మోడి, పెద్దసోపు, అడవితులసి, అజామోదము, కచ్చోరములు, ధనియాలు, వాయువిడంగములు, పెద్దజీలకఱ్ఱ, ఉమ్మెత్త, పుష్కరమూలము, సద్యక్షారము, యవక్షారము, సైంధవలవణము, సౌవర్చలవణము, బిడాలవణము, సముద్రలవణము, సాంబరలవణము, చంగల్వకోష్టు యివిసుసుకొక్కొక్కభాగము, పెద్దపాపరవేళ్లు రెండుభాగములు, తెగడ మూడుభాగములు, నేపాళపువేళ్లు మూడుభాగములు, సంబరేణు నాలుగుభాగములు, ఇటుల వీటినన్నిటినిదంచి చూర్ణించి దీనిని రోగికిచ్చుటకుముందు పాచనస్నేహరేచనాదులచే వానియుదరము శుద్ధియగునటులంజేసి పిదపనీచూర్ణమును యుక్తానుపానములతో నొసంగిన హృద్రోగము, పాండురోగము, శ్వాసకాసలు, భగందరము, అగ్నిమాంద్యము, జ్వరము, కుష్ఠువు, సంగ్రహణి, గళగ్రహము మొదలగు సర్వరోగంబులు నశించు.

❊ మృత్యుంజయరసనిర్మాణవిధి. ❊

శ్లో॥ విషస్యైకంతథాభాగంమరీచంపిప్పలీంకణాం । గంధకస్యత
థాభాగంభాగంస్యాట్టంకణస్యచ।సర్వత్రసమభాగంస్యాద్విహింగు
ళస్తుద్విభాగకం। చూర్ణయేత్ఖల్వమధ్యేతుముద్గమానాంవటీంచ
రేత్ । జంబీరస్యరసేనాత్రకార్యంహింగుళశోధనం । రస
శ్చేత్సమభాగస్యాద్వింగుళంనేష్యతేతథా । గోమూత్రశోధితం
చాత్రవిషసైరవిశోధితం । మృత్యురూపంజ్వరంహంతిమృత్యుం
జయరసస్మృతః । తీవ్రజ్వరేమహాఘోరేపురుషేయౌవనాన్వి
తే। పూర్ణమాత్రాప్రదాతవ్యవిచారీచభిషగ్వరైః । స్త్రీబాల
వృద్ధక్షీణేషుహ్యర్ధమాత్రాప్రకీర్తితా । అతివృద్ధేచక్షీణేచశిశౌ
చాల్పవయస్యపి। తుర్యమాత్రాప్రదాతవ్యావ్యవస్థాసారనిశ్చి
తా। నవజ్వరేమహాఘోరేయామైకానాశయేద్ధ్రువం।మధ్యజ్వరే
తథాజీర్ణేత్రిరాత్రాన్నాశయేద్ధ్రువం । సప్తాహాత్సన్నిపాతో
త్థంజ్వరంజీర్ణకసంజ్ఞకం॥ ౩౧౭॥

తా॥ గోమూత్రములో శుద్ధిజేసిన వసనాభి (౧) భాగము, మిరియాలు (౧) భాగము, పిప్పలి (౧) భాగము, జీలకర్ర (౧) భాగము, గంధకము (౧) భాగము వెలిగారము (౧) భాగము, నిమ్మరసముతో శుద్ధిజేసిన * ఇంగిలీకము (౨) భాగములునీటినన్నిటిని ఖల్వమునందునిచి నిమ్మపండ్లరసముతోనూరి పెసరగింజంతమాత్రలు జేసి సేవించిన మృత్యురూపమగు జ్వరమును బోగొట్టుగాన మృత్యుంజయ రసమనంబడు. మఱియు యౌవ్వనపురుషులకు ఘోరమైన తీవ్రజ్వరమునందు (౧) మాత్ర యివ్వవలయు. మఱియు స్త్రీలు, బాలురు, వృద్ధులు, క్షీణత్వమునుజెందినవారు వీర్లకు (½) మాత్రయివ్వవలయు. అతివృద్ధులు, అతిక్షీణులు, శిశువులు వీర్లకు వొక మాత్రలో నాలుగోభాగమివ్వవలయు. మహాఘోరమగు నవజ్వరమునందు సేవించిననది వొకయామమునకునివర్తించు. మధ్యజ్వరము, జీర్ణజ్వరము, వీటియందు సేవించిన మూడుదినములలో నశించు. సన్నిపాతమువలన గలిగిన జీర్ణజ్వరమునందు సేవించిన యేడు దినములలో హరించు.

* వసంతకుసుమాకరరసనిర్మాణవిధి. *

శ్లో॥ ప్రవాళరససమౌక్తికాభ్రకమిదం చతుర్భాగభాక్పృథగథస్మృ
తేరజితహేమనీద్వ్యంశకే। అథోభుజగరంగకంత్రిలవకాంవిము
ద్ర్యాఖిలం । శుభేహానిసిభావయేద్భిషగియందియాసప్తశః। ద్ర
వైర్వృషనిశేక్షుజైఃకమలమాలతీపుష్పజైః రసైఃకదలికందజై
ర్మలయచందనాదుద్భవైః । వసంతకుసుమాకరోరసపతిర్ద్వివ
ల్లోశితస్సమస్తగదహృద్భవేత్కలనిజానుపానైరయం॥ ౩౯॥

తా॥ ప్రవాళభస్మము (౪) భాగములు, రసభస్మము (౪) భాగములు, మౌక్తికభస్మము (౪) భాగములు, అభ్రకభస్మము (౪) భాగములు, రౌప్యభస్మము (౨) భాగములు, స్వర్ణభస్మము (౨) భాగములు, లోహభస్మము (౩) భాగములు, నాగభస్మము (౩) భాగములు, వంగభస్మము (౩) భాగములు వీటినన్నిటిని ఖల్వమునందునిచి అడ్డసరము, మానిపసము, చెఱుకు, తామరపూలు, జాజిపూలు, అరటిగడ్డ, కృష్ణాగరు, చందనము, వీటిరసములచేతగాని, లేకకషాయములచేతగాని ప్రత్యేకముగ వొక్కొకదానిచే యేడుభావనలుచేసి, కరాటమునందునిచికొని రెండు వల్లములప్రమాణము అనుపానవిశేషములచే సేవించిన సమస్తరోగములు నివర్తించు.

---

* రసము (౧) భాగము చేర్చునెడ ఇంగిలీకమునుచేర్చవలదు.

* లోకనాథరసనిర్మాణవిధి. *

శ్లో॥ శుద్ధోబుభుక్షితస్సూతోభాగద్వయమితోభవేత్ । తథాగంధ
స్యభాగావ్వౌకుర్యాత్కజ్జలికాంతయోః ॥ సూతాశ్చతుర్గుణే
ష్వేవకపర్దేషువినిక్షిపేత్ । భాగైకంటంకణందత్వాగోక్షీరేణ
విమర్దయేత్ । తథాశంఖస్యఖండానాంభాగానష్టౌప్రకల్పయే
త్।క్షిపేత్సర్వంపుటస్యాంతశ్చూర్ణంలిప్తశరావయోః। గర్తే
హస్తోన్మితేన్యస్త్వాపచేద్గజపుటేనచ । స్వాంగశీతంసముద్ధృ
త్యపిష్ట్వాతత్సర్వమేకతః । షడ్గుంజాసమ్మితంచూర్ణమేకోన
త్రింశమాషజైః । ఘృతేనవాతజేదద్యాన్నవనీతేనపిత్తజే। క్షౌ
ద్రేణశ్లేష్మజేదద్యాదతిసారేక్షయేతథా । అరుచౌగ్రహణీరో
గేకార్శ్యమందానలేతథా । కాసేశ్వాసేషుగుల్మేషులోకనా
థోరసోహితః । తస్యోపరిఘృతాన్నంచభుంజీతకబలత్రయం।
మంచేత్క్షణైకముత్తానంశయీతానుపధానకే । అనమ్లమన్నం
సఘృతంభుంజీతమధురందధి । ప్రాయేణజాంగలంమాంసం
ప్రదేయంఘృతపాచితం । సదుగ్ధభక్తంవద్యాచ్ఛజాతేగ్ని
సాంధ్యభోజనే । సఘృతాన్ముద్గవటకాన్వ్యంజనేష్వేవచారయే
త్।తిలామలకకల్కేనస్నాపయేత్సర్పిషాథవా । అభ్యంజ
యేత్సర్పిషాచస్నానంకోష్ణోదకేనచ। క్వచిత్తైలంనగృహ్ణీయా
న్నబిల్వంకారవేల్లకం । వార్తాకంశపరీంచించాంత్యజేద్వ్య
యామమైథునం । మద్యంసంధానకంహింగుశుంఠీమాషాన్మ
సూరికాన్ । కూశ్మాండంరాజికాంకోపంకాంజికంచైవవర్జయే
త్యజేదయుక్తనిద్రాంచకాంస్యపాత్రేచభోజనం । కకారాది
యుతంసర్వంత్యజేచ్ఛాకఫలాదికం । పథ్యోయంలోకనాథస్తు
శుభనక్షత్రవాసరే । పూర్ణాతిథౌశుక్లపక్షేజాతేచంద్రబలేత
థా। పూజయిత్వాలోకనాథంకుమారీంభోజయేత్తతః। దా
నందద్యాద్ద్విఘటికామధ్యేగ్రాహ్యోరసోత్తమః । రసాత్సం

జాయతే తాపస్తదా శర్కరయాయుతం । సత్వంగుడూచ్యా
గృహ్ణీయాద్వంశరోచనయాయుతం । ఖర్జూరం దాడిమం ద్రా
క్షామిక్షుఖండాని చారయేత్॥ అరుచౌ నిస్తుషం ధాన్యం ఘృతభృ
ష్టం సశర్కరం । దద్యాత్తథాజ్వరే ధాన్యం గుడూచీక్వాథమా
హరేత్ । ఉశీరవాసకక్వాథం దద్యాత్సమధుశర్కరం । రక్త
పిత్తే కఫే శ్వాసే కాసే చ స్వరసంక్షయే । అగ్నిభృష్టంజయాచూ
ర్ణంమధునా నిశిదీయతే । నిద్రానాశే తిసారే చ గ్రహణ్యాం మం
దపావకే । సౌవర్చలాభయాకృష్ణాచూర్ణముష్ణజలైః పిబేత్ ।
శూలే జీర్ణే తథాకృష్ణామధుయుక్తాజ్వరే హితా । ప్లీహోదరే
వాతరక్తే ఛర్ద్యాంచైవగుదాంకురే । నాసికాప్లుతరక్తేషు రసం
దాడిమపుష్పజం । దూర్వాయాస్స్వరసం నస్యే ప్రదద్యాచ్ఛ
ర్కరాయుతం । కోలమజ్జాకణాబర్హిపక్షభస్మ సశర్కరం । మ
ధునా లేహయేచ్ఛర్దిహిక్కాప్రకోపస్యశాంతయే । విధిరేషః ప్ర
యోజ్యస్తు సర్వస్మిన్నోపటలీరసే । మృగాంకే హేమగర్భే చ మా
ర్తికాఖ్యే రసేషు చ । ఇత్యేవంలోకనాథోక్తో రసస్సర్వరుజో
జయేత్॥ ౩౨౦॥

తా॥ శుద్ధ * బుభుక్షితమగు పాదరసము రెండుభాగములు, శుద్ధిజేసిన గంధకము రెండుభాగములు, ఇటులవీటిని నూరి కజ్జలిచేసి పాదరసమునకు నాలుగింతలు పసుపుఛాయగల గవ్వలను దెచ్చి అందు యీకజ్జలినునిచి వెలిగారమును నొకభాగము గ్రహించి ఆవుపాలతో నూరి ఆగవ్వలయందలి కజ్జలిబైటికి రాకుండునటుల దానినోటికి పూసి, పిదప శంఖపుతునకలను (౮) భాగములు గ్రహించి రెండు మంటిశరావములను దెచ్చి యందొకదానికి సున్నము పూసి శంఖపుతునకలలో సగము వైచి దానిపై కజ్జలిజేసిన గవ్వలనునిచి దానిపై మిగిలియుండెడి సగము శంఖపుతునకలను వైచి సున్నముచే లేపనముజేసిన రెండవశరావమును మూసి బాగుగ చీలయి

---

* సువర్ణాదిధాతువులను గ్రసించుటకు యోగ్యమగునటుల గంధకాదులచే జారణముచేయబడిన పాదరసము, బుభుక్షిత మనంబడు.

చ్చి యెండించి నాలుగుమూలలును చదరముగనుండునటుల గజములోతున పల్లము త్రవ్వి దానిలోపల నొకమూర ప్రమాణముగల మరియొక పల్లము త్రవ్వి అందుశరావసంపుటమునునిచి దానిపై మన్నుమూసి అడవియేరుపిడకలతో గజపుటంబిడి స్వాంగశీతలమున దానిని బైటికిదీసి శరావమందలి యౌషధములను ఖల్వమున జక్కగ నూరి చూర్ణముజేయవలయు. ఇదియ లోకనాథరసమనంబడు. ఈలోకనాథరసము ఆరుగురిగింజలయెత్తును (౨౯) మిరియములచూర్ణములో కలిపి, వాతరోగంబులయందు నేతి అనుపానముతోడను, పిత్తరోగంబులయందు వెన్నతోడను, శ్లేష్మరోగంబులయందు తేనెతోడను, యివ్వవలయు. మఱియు నీలోకనాథరసము అతిసారము, క్షయరోగము, అరుచి, సంగ్రహణి, కృశత్వము, అగ్నిమాంద్యము, దగ్గు ఉబ్బసము, గుల్మము, వీటికి ప్రశస్తంబుగనుండు దీనిని సేవించినతోడనే ఘృతాన్నమును మూడుగ్రాసములు భుజించి మంచముమీద పరుపులేకనే క్షణకాలము వెల్లకిలబరుండవలయు. మఱియు పులుసువర్జించి ఘృతాన్నము, తియ్యనిపెరుగు వీటిని పుచ్చుకొనవలయు. విశేషముగ అడవిలోనుండెడు జింక మొదలగువాని మాంసములను నేతితో పక్వముజేసి భక్షింపవలయు. సాయంకాలమున ఆకలిగలిగెనేని పాలు అన్నమును భక్షించి నోటిరుచికై పెసలవడలను నేతితోజేసి పుచ్చుకొనవలయు మఱియు నువ్వులు, ఉసిరికెవాలుపు, వీటిని నూరి కల్కమును జేసియైనను, లేక నెయ్యినైనను శరీరమునకు లేపనముజేసికొని కించిదుష్ణోదకముతో స్నానముజేయవలయు తిలతైలమును బొత్తిగ స్పర్శింపందగదు. మారేడుపండు, కాకరకాయలు, వంకాయలు, చిన్నమత్స్యములు, చింతపండు, మద్యములు, ఇంగువ, శొంఠి, మినుములు మసూరధాన్యములు, కూశ్మాండము, ఆవాలు, కాంజికము, కారవల్లి మొదలగు కకారాదులుగనుండెడి కూరలు, కూరఆకు, ఫలములు, వీటిసేవనయు, శ్రమగలుగ జేసికొనుట, మైథునంబొనర్చుట, ఆగ్రహించుట, పగలునిద్రించుట, కంచుపాత్రయందుభుజించుట, వీటినివర్జించవలయు. ఇదియ దీనికిపథ్యము. మఱియు నీలోకనాథరసమును శుక్లపక్షమునందు శుభనక్షత్రముతో గూడిన పంచమి, దశమి, పౌర్ణమి మొదలగు సంపూర్ణతిథులయందు తనకు చంద్రతారాబలముల చూచుకొని పూజించి కన్యకకు భోజనంబిడి శక్త్యనుసారముగ సువర్ణాదిదానంబుల నొసంగి ఉదయమున రెండుగడియలలోపల సేవింపవలయు. దీనిని సేవించుటచే శరీరమునకు తాపముగలిగెనేని శర్కర తిప్పసత్తు వెదురుప్పు వీటిని నేకముగజేసి పుచ్చుకొన

వలయు. మఱియు ఖర్జూరము, దాడిమపండు, ద్రాక్షపండు, చెఱుకుతుంటలు వీటిని కొంచెకొంచెముగ భుజించుచుండవలయు. ఇటులంజేసిన తాపముశమించు. ధనియాలనుదంచి పొట్టుదీసి దానిని నేతిలోవేయించి అందుశర్కరను,లోకనాథరసమునుకలిపి పుచ్చుకొనిన అరుచినశించు. ధనియాలు, తిప్పతీగె,వీటికషాయమున లోకనాథరసమునుకలిపి పుచ్చుకొనిన జ్వరమునశించు.వట్టివేళ్లు,అడ్డసరపాకు,వీటికషాయమున తేనె, శర్కర, కలిపియందు లోకనాథరసమునుజేర్చి పుచ్చుకొనిన రక్తపిత్తము, కఫము, శ్వాస, కాస, స్వరభంగము, యివినశించు. బంగిఆకును కొంచెముగవాడ్చి చూర్ణముచేసి అందులోకనాథరసమును, కొంచెముగ తేనెయును కలిపి రాత్రులయందు పుచ్చుకొనిన నిద్రపట్టనివానికి నిదురవచ్చుటయగాక, అతిసారము, సంగ్రహణి యివినశించి, అగ్నిదీపనముగలుగు. సౌవర్చలవణము కరకపిందెలు, పిప్పళ్లు, వీటినిచూర్ణించి అందులోకనాథరసమునుకలిపి ఉష్ణోదకముతో పుచ్చుకొనిన శూలలు, అజీర్ణములు, యివినశించు. పిప్పలిచూర్ణమున తేనె, లోకనాథరసము, వీటినికలిపి పుచ్చుకొనిన జ్వరములునశించు. దాడిమపూలరసమున లోకనాథరసమునుకలిపి పుచ్చుకొనిన జ్వరములునశించు. దాడిమపూలరసమున లోకనాథరసమునుకలిపి పుచ్చుకొనిన కడుపులో యెడమపార్శ్వమునజనించెడి ప్లీహోదరము, వాతరక్తము, వాంతులు,మూలవ్యాధి, ముక్కులోరక్తముకారుట యివినశించు. గరికెస్వరసమున శర్కరకలిపి అందు లోకనాథరసమునుజేర్చి నస్యముజేసిన ముక్కులోస్రవించెడి రక్తమునశించు. రేగుపిత్తులోనిపప్పు, పిప్పళ్లు, నెమలిరెక్కలభస్మము, వీటియందు శర్కర, తేనెకలిపి లోకనాథరసమునువైచి పుచ్చుకొనిన వాంతులు, ఎక్కిళ్లు యివినశించు. మఱియు పోటలీ, మృగాంకము హేమగర్భము, మౌక్తికము మొదలగు స్వరసములయందును, లోకనాథరసమునకు జెప్పబడిన పథ్యములు, అనుపానములు వీటిని అనుష్ఠింపవలయు. ఈలోకనాథరసము సర్వరోగములను హరింపంజేయు.

❋ స్వర్ణమాలినీవసంతరసనిర్మాణవిధి. ❋

శ్లో॥ స్వర్ణంముక్తాదరదమరిచంభాగవృద్ధ్యాగృహీతం।ఖర్పరష్టా ప్ర
థమమఖిలంమర్దయేన్మ్రక్షయేణ। యావత్స్నేహోవ్రజతివిల
యంమర్దనేదీయతేఽసౌ । గుంజాద్వంద్వంమధుమగధయా
మాలినీప్రాగ్వసంతః॥ ౩౨౧॥

తా॥ స్వర్ణపత్రము (అపరంజి) (౧) భాగము, మౌక్తికభస్మము (౨) భాగములు, పాగడభస్మము (౩) భాగములు, మిరియాలు (౪) భాగములు, ఖర్పరభస్మము (౮) భాగములు వీటిని ఖల్వమునందునిచి మైనమురీతిగనగువరకు జక్కగమర్దించి మాత్రలుజేసి, తేనె, జీలకర్రచూర్ణము వీటితో రెండుగురిగింజలప్రమాణము సేవించిన సమస్తరోగములునివర్తించు.

❋ బృహన్మాలినీవసంతరసనిర్మాణవిధి. ❋

శ్లో॥ వైక్రాంతమభ్రంరవితాప్య రౌప్యంగంధప్రవాళంరసభస్మలో
హం।సటంకణంశంబుకభస్మసర్వంసమస్తమేతచ్చవరీరజన్యోః।
ద్రవైర్విమర్ద్యంమునిసంఖ్యయాచకస్తూరికాసీతకరేణపశ్చాత్।
తదాబృహత్పూర్వకమాలినీప్రాక్వసంతనామారసదోరసోయం॥

తా॥ వైక్రాంతభస్మము, అభ్రకభస్మము, తామ్రభస్మము, హేమమాక్షికభస్మము, రౌప్యభస్మము, శుద్ధగంధకము, పగడభస్మము, రసభస్మము, లోహభస్మము, వెలిగారము, శంఖభస్మము, వీటినిఖల్వమునందునిచి, పిల్లపీచర, నీలిఆకు, వీటిరసములో మర్దించి భావనజేయవలయు. ఇటులయేడుమార్లుచేసి పిదప కస్తూరిపచ్చకర్పూరము వీటినిచేర్చి మరల వైరసములతో మర్దించి భావనజేసిన నిదిబృహన్మాలినీవసంతరసమనంబడు. ఇది సర్వరోగములను నశింపంజేయు.

❋ పాశుపతరసనిర్మాణవిధి. ❋

శ్లో॥ శుద్ధంసూతంద్విధాగంధంత్రిభాగంతీక్ష్ణభస్మకం । త్రిభిస్సమం
విషందేయం చిత్రకక్వాథభావితం । ధూర్తబీజస్యభస్మాపి
ద్వాత్రింశద్భాగసంయుతం।కటుత్రయంత్రిభాగంస్యాల్లవంగై
లాచతత్సమం।జాతీఫలంతథాకోశమర్ధభాగంసయోజయేత్।త
థార్ధంలవణంపంచస్నుహ్యారైరండతిన్త్రిడీ।అపామార్గాశ్వత్థ
జశ్చక్షారందద్యాద్విచక్షణః। హరీతకీయవక్షారంస్వర్జికాహిం
గుజీరకం। టంకణంచసూతతుల్యమమ్లయోగేనమర్దయేత్।భోజ
నాంతేత్రయోక్తవ్యోగుంజాఫలప్రమాణతః। రసఃపాశుపతో
నామసద్యఃప్రత్యయకారకః । దీపనఃపాచనోహ్యాద్యసద్యోహ
న్తివిషూచికాం॥ ౩౨౩॥

తా॥ శుద్ధరసభస్మము (౧) భాగము, గంధకము (౨) భాగములు, కాంతలోహభస్మము (౩) భాగములు, వసనాభి (౮) భాగములు, ఉమ్మెత్తవిత్తులభస్మము (౩౨) భాగములు, త్రికటుకములు (౩) భాగములు, లవంగములు, ఏలకులు, ఇవి ప్రత్యేకముగ (౩) భాగములు, జాజికాయ (౪) భాగము, జాపత్రి (౪) భాగము, పంచలవణములు (౪) భాగము, బొంతజెముడు, జిల్లేడు, ఆముదపుచెట్టు, చింతచెట్టు, ఉత్తరేణి, రావి, వీటిభస్మము, కరక్కాయ, యవక్షారము, సర్జక్షారము, ఇంగువ, జీలకర్ర, వెలిగారము యివియన్నియు ప్రత్యేకముగ (౧) భాగము, వీటినన్నిటిని చిత్రమూలకషాయముతో నూరి నీడనుఎండించిమరల నిమ్మపండ్లరసముతో నూరి, గురిగింజలంతమాత్రలు జేయవలయు. ఇదే పాశుపతరసమనంబడు. దీనిని భోజనము జేసినతర్వాత వొకమాత్రను సేవించిన విషూచికారోగము నివర్తించుటయే గాక అగ్నిదీపనము, పాచనము, మనోల్లాసము వీటినిసగాగలుగంజేయు.

❋ పర్పటీరసనిర్మాణవిధిః ❋

శ్లో॥ రసంత్రిగుణగంధేనమర్దయిత్వాసభృంగకం । లోహపాత్రేఘృ
తాభ్యక్తేద్రావితంబదరాగ్నినా ॥ ఊర్ధ్వాధోగోమయందత్వా
కదళ్యాఃకోమలేదళే । స్నిగ్ధేప్రతేహ్యాయోదర్వ్యా పర్పటా
కారతాంనయేత్ । పాదేలోహేవినిక్షిప్తేలోహపర్పటికాభ
వేత్ । తామ్రేపాదేవినిక్షిప్తేతామ్రపర్పటికాభవేత్ । విష
పాదంచయుంజీతత్వసాధ్యేష్వామయేషుచ। సురసాయాజయ
న్త్యాశ్చకన్యకాధకరూషయోః । త్రిఫలాయాముసేర్భార్జ్యా
ముండ్యాత్రికటుసంజ్ఞయోః । భృంగరాజస్యవహ్నేశ్చప్రత్యహం
ద్రవభావితం । ఆర్ద్రికస్యద్రవేణాథసప్తధాభావయేత్పునః।
అంగారేస్వేదయేదీషత్పర్పటీరసముత్తమం । గుంజాష్టకందదీ
తాస్యతామ్బూలీపత్రసంయుతం। పిప్పలీరసకైశ్చాపినిర్గుండ్యా
హ్యానుపానయేత్ । త్రికంటకస్యమూలానిశుంఠీచ్ఛిత్వావినిక్షి
పేత్ । అజాక్షీరేసనీరార్ధంయావత్క్షీరంవిపాచయేత్ । తత్క్షీ
రంపాయయేద్రాత్రౌసకణంభోజయేదపి । కూష్మాండంవర్జ
యేచ్చించాన్వంతాకంకరకటీమపి।ఆరనాలంచతైలంచమైథునం
చవివర్జయేత్ ।మాసత్రయంతుసేవేతకాసశ్వాసాపసుత్తయే॥

తా॥ రసము (౧) భాగము, గంధకము (౩) భాగములు వీటినిఖల్వమందునించి గుంటగలగరాకురసముతో నూరి, లోహపాత్రమునకు లోపల నెయ్యి చరిమి అందునించి, రేగుకట్టెలతో మంటవేసి ద్రవించునటుల కాచిపిదప ఆవుపేడను గుండ్రముగతట్టి దానిపై అరటిగురుతును పరచి దానిపై మరల ఆవుపేడను గుండ్రముగ తట్టి అందు ఇనపగరిటలో కరిగినపైరసమునుబోసి అప్పడమువలె గుండ్రముగునటుల ఇనపగరిటతో చేయవలయు. ఇదిపర్పటీరసమనంబడు. పైరసగంధకములు మిళితముగకరుగునపుడు అందురసమునకు నాలవభాగము లోహభస్మమువైచిన లోహపర్పటీయనబడును. రసమునకు నాలవభాగము తామ్రభస్మమువైచిన తామ్రపర్పటీయనబడును. అసాధ్యరోగములయందు రసమునకు నాలవభాగము వసనాభినిజేర్చవలయు. తులసి, ఉసిరికె, కలబంద, కంది, అడ్డసరము, అగసి, చిర్రి, గుంటగలగర, చిత్రమూలము, వీటియొక్కరసములు, త్రిఫలములు, గంటుభారంగి, త్రికటుకములు వీటియొక్కకషాయములు, పైరసకషాయములలో ప్రతిదానితోను వొక్కొకదినము భావనజేసిపిదప అల్లపురసముతో యేడుమార్లు భావనజేసిపిదప బొగ్గులనిప్పుసెగయందు కొంచముగ కాచినసిద్ధమైన పర్పటీరసమగు. దీనిని ౮ గురుగింజలయెత్తు తమలపాకులో పెట్టి సేవించి పిదప పిప్పళ్లకషాయముగాని, లేక వావిలికషాయముగాని పానముజేయవలయు. మేకపాలకు సమముగవుదకముజేర్చి అందుపల్లేరువేరు, శొంఠివీటిని నలగగొట్టివైచి నీరంతయు యిగురునటులకాచి అందు పిప్పలీచూర్ణమునువైచి దానిని రాత్రియందుసేవించి భోజనము జేయవలయు. ఈ ఔషధమును సేవించునపుడు గుమ్మడికాయ, చింతపులుసు, వంకాయ, దోసకాయ, కూటినీళ్లు, నూనె, స్త్రీసంభోగము వీటినివర్జింపవలయు. ఇటులమూడు మాసములు సేవించిన కాసశ్వాసలు నివర్తించు.

❋ జయావతీ నిర్మాణవిధి. ❋

శ్లో॥ విషంత్రికటుకంముస్తంహరిద్రానిమ్బపత్రకం । విడంగమష్టమం
చూర్ణంభాగమాత్రైస్సమంస్సమం। చణకాభావటీకార్యాస్స్యా
జ్జయాయోగవాహికా॥ ౩౨౫॥

తా॥ వసనాభి, త్రికటుకములు, తుంగముస్తెలు, మానిపసపు, వేపాకు, వాయువిడంగములు, వీటినిసమభాగములుగ గ్రహించిచూర్ణించిమేకమూత్రముతో నూరి శెనగగింజలంతమాత్రలు జేయవలయు. ఇదియేజయావటీయనంబడు. దీనినితగుమైనఅనుపానములతో సేవించిన సర్వరోగములునివర్తించు.

❊ జయంతీవటీనిర్మాణవిధి. ❊

శ్లో॥ విషంపాఠాశ్వగంధాచవచాతాలీసపత్రకం । మరీచంపిప్పలీనిం
బమజామూత్రేణతుల్యకం । వటికాపూర్వవత్కార్యా జయ
న్తీయోగవాహికా॥ ౩౨౬॥

తా॥ వసనాభి, పిపబొద్ధి, పెన్నేరుగడ్డ, వస, తాళిసపత్రి, మిరియాలు, పిప్పళ్లు, వేపాకు, వీటినిసమముగ చేర్చి చూర్ణించి మేకమూత్రములోనూరి శెనగగింజలంతమాత్రలు జేయవలయు. ఇదియే జయంతీవటియనంబడు. దీనినియుక్తానుపానములతో సేవించిన సమస్తరోగములు హరించు.

ఇతి శ్రీమదాంధ్రభాషానువాదభూషితే అనుపానరత్నాకరే
యోగరాజగుగ్గులు, నారాయణచూర్ణ,మృత్యుంజయాది
రసానాంనిర్మాణవివేకకథనన్నామ
సప్తమస్తరంగః.

శ్రీరస్తు.

శ్రీమద్ధన్వంతరయేనమః.

ఆంధ్రతాత్పర్యసహిత

అనుపానరత్నాకరము.

అష్టమస్తరంగము.

(ధాతువులు, ఉపధాతువులు, రసములు, ఉపరసములు, విషములు, ఉపవిషములు, రత్నములు, ఉపరత్నములు, వీట్లయొక్క వివరములు.)

ధాతువులవివరము.

శ్లో॥ స్వర్ణంరూప్యంచ తామ్రంచరఙ్గంయశదమేవచ। సీసంలోహం
చసప్తైతేధాతవోగిరిసంభవాః॥ ౩౨౭॥

తా॥ స్వర్ణము, రౌప్యము, తామ్రము, వంగము, జసదము, సీసము, లోహము యీయేడున్ను సప్తధాతువులకు పేళ్లు. ఇవియన్నియు పర్వతమునందుజనించునవి.

❊ ఉపధాతువులు. ❊

శ్లో॥ సప్తోపధాతవస్స్వర్ణమాక్షికం తారమాక్షికం । తుత్థంకాం
స్యంచరీతిశ్చసిందూరశ్చశిలాజతుః॥ ౩౨౮॥

తా॥ స్వర్ణమాక్షికము, రౌప్యమాక్షికము, తుత్థము, కాంస్యము, ఇత్తళి, సిందూరము, శిలాజతు, యీ(౭)న్ను ఉపధాతువులకు పేళ్లు.

❊ రసము. ❊

శ్లో॥ రసాయనార్థిభిర్లోకైః పారదోరస్యతేయతః । తతోరసఇతి
ప్రోక్తస్సచధాతురపిస్మృతః॥ ౩౨౯॥

తా॥ రసాయనమును కోరినజనులచేత కోరబడునుగనుక రసమనంబడు. ఇది ధాతువయనియును జెప్పంబడు.

❊ ఉపరసములు. ❊

శ్లో॥ గంధోహింగుళమభ్రితాళకశిలాస్రోతోఽఞ్జనంటంకణం । రా
జావర్తకచుమ్బకౌస్ఫటికయాశఙ్ఖఃఖటీగైరికం । కాసీసంరసక
ఠాపర్దసికతాబోలంచకంకుష్ఠకం । సౌరాష్ట్రీచమతాఅమీఉప
రసాస్సూతస్యకించిద్గుణైః॥ ౩౩౦॥

తా॥ గంధకము, హింగుళము, అభ్రకము, హరితాళకము, మనుశిల, స్రోతోంజనము, (నల్లసురమ) వెలిగారము, రాజావర్తకము, చుంబకపాషాణము, పటికము, శంఖము, ఖటీ, గైరికము, కాసీసము, రసకము, గవ్వ, యిసుక, బోళము, కంకుష్ఠము, సౌరాష్ట్రిము యివి ఉపరసములనంబడు. ఇది రసమునకంటె కొంచముతక్కువగుణముగలది.

❊ విషములు. ❊

శ్లో॥ విషంతుగరళఃక్ష్వేడస్తస్యభేదానుదాహరే। వత్సనాభస్సహారి
ద్రఃసక్తుకశ్చప్రదీపనః। సౌరాష్ట్రికఃశృంగకశ్చకాలకూటస్తథై
వచ । హాలాహలోబ్రహ్మపుత్రోవిషభేదాఅమీనవ॥ ౩౩౧॥

తా॥ విషము, గరళమనియు, క్ష్వేడమనియు జెప్పంబడు. వత్సనాభి, హారిద్ర, సక్తుక, ప్రదీపన, సౌరాష్ట్రిక, శృంగక, కాలకూట, హాలహల, బ్రహ్మపుత్ర, యిటులవిషము(౯)భేదములుకలదిగనుండు.

❊ఉపవిషములు. ❊

శ్లో॥ అర్కాక్షీరంస్నుహీక్షీరం తథైవకరిహారికా । కర్వీరకోధదుత్తూ
రకఃపఞ్చోపవిషాస్స్మృతాః॥ ౩౩౨॥

తా॥ జిల్లేడుపాలు, బొంతజెముడుపాలు, ముంటువిత్తు, గన్నేరు, ఉమ్మె
త్తయని ఉపవిషములు(౫)విధములుగనుండు.

❊ రత్నములు. ❊

శ్లో॥ వజ్రంగారుత్మకంపుష్పరాగోమాణిక్యమేవచ । ఇంద్రనీలశ్చగో
మేద స్తథావైడూర్యమిత్యపి । మౌక్తికంవిద్రుమశ్చేతిరత్నాన్యు
క్తానివైనవ॥ ౩౩౩॥

తా॥ వజ్రము, మరకతము, పుష్యరాగము, మాణిక్యము, యింద్రనీలము
గోమేధకము, వైడూర్యము, ముత్తియము, పవడము, ఇవి నవరత్నములనంబడు.

❊ ఉపరత్నములు. ❊

శ్లో॥ ఉపరత్నానికాచశ్చకర్పూరాశ్మాతథైవచ । ముక్తాశుక్తిస్త
థా శంఖఇత్యాదీనిబహూన్యపి॥ ౩౩౪॥

తా॥ కాచమణి (గాజురాయి) కర్పూరపురాయి, ముత్తెపుచిప్ప, శంఖము
మొదలైనవి ఉపరత్నములనంబడు.

ఇతి శ్రీమదాంధ్రభాషానువాదభూషితే అనుపానరత్నాకరే
రోగరాజగుగ్గులు, నారాయణచూర్ణ,మృత్యుంజయాది
రసానాంనిర్మాణవివేకకథనంనామ
అష్టమస్తరంగః.

END OF
TITLE